శనివారం
7•12•2019
కరీంనగర్
• వెల. రూ. 6.50
• సంపుటి 9 • సంచిక 162
• పేజీలు : 14 + 16

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక
WWW. NTNEWS.COM
/NTDAILYONLINE




PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD



# జస్టిస్ ఫర్ దిశ!



చటాన్‌పల్లిలో శుక్రవారం ఉదయం 'దిశ' నిందితులు హతమైన ప్రదేశానికి భారీగా తరలివచ్చిన ప్రజలు. పోలీసుకు మిఠాయి తినిపిస్తున్న ఓ వ్యక్తి



'దిశ' కేసు నిందితుల ఎన్‌కౌంటర్‌పై హర్షం వ్యక్తంచేస్తూ శుక్రవారం నిజామాబాద్‌లో సీఎం కేసీఆర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ బ్యానర్‌తో ప్రదర్శన నిర్వహిస్తున్న కేర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు



నక్షత్ర కాలనీలో పోలీసు అధికారులకు రాఖీలు కడుతున్న మహిళలు

## గూగుల్ సెర్చ్ @ 20 లక్షలు

### దిశ నిందితుల ఎన్‌కౌంటర్‌పై నెటిజన్ల ఆసక్తి

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** దేశవ్యాప్తంగా నెటిజన్లు శుక్రవారం దిశ నిందితుల ఎన్‌కౌంటర్‌పైనే ఆరా తీశారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్ తదితర సోషల్‌మీడియా యాప్‌లలో దిశ నిందితుల ఎన్‌కౌంటర్ విషయాలనే ఆసక్తిగా తెలుసుకున్నారు. గూగుల్ ఇండియా ట్రెండ్స్ సెర్చ్‌లో సుమారు 20 లక్షలకుపైగా నెటిజన్లు శోధించడం విశేషం. నవంబర్ 27న దిశ ఘటన జరిగినప్పటినుంచి ఈ విషయమై ప్రతి రోజు ఏం జరుగుతున్నది? పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? అధికారులు ఎలా స్పందిస్తున్నారు? నిందితులకు ఎలాంటి శిక్షలు పడుతున్నాయి? ప్రజలు ఎలా స్పందిస్తున్నారు? తదితర వివరాలను ఇంటర్నెట్ ఆధారంగా తెలుసుకుంటున్నారు. శుక్రవారం దిశ నిందితులను ఎన్‌కౌంటర్ చేశారన్న వార్త ప్రపంచమంతా దావానలంలా వ్యాపించింది. గుగుల్ ట్రెండ్స్‌లో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు ఎన్‌కౌంటర్ విషయాలపై వంద శాతం శోధన జరిగింది. 50 వేల మందికిపైగా నెటిజన్లు తెలంగాణ సీఎం గురించి శోధించారు. సజ్జనార్ పోలీస్ పేరుతో శోధనలు జరిపి ఎన్‌కౌంటర్ వార్త విషయాలు తెలుసుకున్నారు. మొత్తంగా దిశ నిందితుల ఎన్‌కౌంటర్ వార్తతోనే గూగుల్ మార్మోగింది.

## ఎన్‌కౌంటర్‌పై ఎవరేమన్నారంటే?

నిందితులకు శాస్తి జరిగింది. దిశ ఆత్మకు శాంతి చేకూరింది. ఆడవారితో నీచంగా ప్రవర్తించేవారికి ఇదో హెచ్చరిక. తెలంగాణ పోలీసులకు అభినందనలు.
**– టీజీవో అధ్యక్షురాలు వీ మమత, ప్రధాన కార్యదర్శి ఏనుగుల సత్యనారాయణ**

దిశ నిందితులకు తగిన శాస్తి జరిగింది. తెలంగాణ పోలీసులు ప్రాణాలు పణంగా పెట్టి నిందితులకు శిక్ష పడేలా చేసినందుకు మన వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది. ప్రభుత్వానికి, పోలీసులకు అభినందనలు.
**– టీఎన్జీవో అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మామిళ్ల రాజేందర్**

దిశ కేసులో నిందితులు తప్పించుకొనేందుకు యత్నించి వారి నైజాన్ని పోలీసులపై కూడా చూపించారు. దేవుడు వేసిన శిక్ష అనుభవించారు. ఈ ఘటనలో ప్రభుత్వం, పోలీసులు తీసుకున్న నిర్ణయాలు సమర్థనీయం.
**– టీఎన్జీవో అసోసియేట్ అధ్యక్షురాలు రేచల్, ఉపాధ్యక్షురాలు ఉమాదేవి**

నిందితులకు సరైన శిక్ష పడింది. ఆడపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడేవారికి ఇదే గతి పట్టాలి. ప్రభుత్వానికి, పోలీసులకు అభినందనలు.
**– ఎం బిక్షవమ్మ, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు**

దిశ నిందితుల ఎన్‌కౌంటర్ హర్షణీయం. రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసులకు కృతజ్ఞతలు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మానవమృగాలకు ఇదో హెచ్చరిక.
**– చెన్నయ్య, మాలమహానాడు అధ్యక్షుడు**

దిశ కేసులో రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరు సరైనది. మరెవరూ ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా శిక్ష వేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం యావత్ దేశంలో మనోధైర్యాన్ని నింపింది. సీఎం కేసీఆర్, పోలీసులకు కృతజ్ఞతలు.
**– తెలగమల్ల నిఖిత, యువ వైద్యురాలు**

దిశ నిందితుల ఎన్‌కౌంటర్ శుభపరిణామం. తెలంగాణ పోలీసులు తీసుకున్న మంచి నిర్ణయాన్ని మెచ్చుకుంటున్నాం. కిరాతకులతో ఎలా ఉండాలో అలాగే వ్యవహరించారు. ఆడపిల్లల తల్లిదండ్రులు సంతోషపడుతున్నారు.
**– నిశిత, వైద్యురాలు**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో దేశంలోని మహిళలంతా సంతోషిస్తున్నారు. నిందితులను ఎన్‌కౌంటర్ చేయడంతో మహిళా జాతికి సరైన న్యాయం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు విద్యనందిస్తే సరైన మార్గంలో వెళ్లేలా మార్పు వస్తుంది.
**– సోని, సివిల్స్ విద్యార్థిని**

# హ్యాట్సాఫ్ సీఎం.. సెల్యూట్ సజ్జనార్

- ఎన్‌కౌంటర్‌తో దిశకు నిజమైన నివాళి
- నక్షత్రకాలనీలోని దిశ నివాసంలో సంబురాలు

**శంషాబాద్:**

అన్నెంపున్నెం ఎరుగని అమాయకురాలి జీవితాన్ని బుగ్గిపాలు చేసిన నలుగురు నరహంతకుల కథ ఎన్‌కౌంటర్‌తో ముగిసింది. 'తెలంగాణ ప్రభుత్వం అంటే ఇదీ. మాటలు కాదు.. చేతలు. ఏ ఆడబిడ్డకు అన్యాయం జరగటానికి వీల్లేదు. ఏ ఆడబిడ్డ వైపు కన్నెత్తి చూసినా మానవమృగాలకు, కామాంధులకు కచ్చితంగా లాగు తడవాలి. ఇక చెల్లవు వారి దురాగతాలు' అన్నచందాన జరిగిన ఎన్‌కౌంటర్‌తో ప్రజలు ఊరటచెందారు. సీఎం కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వానికి హ్యాట్సాఫ్.. సెల్యూట్ సజ్జనార్ అంటూ భిన్నవర్గాల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. దిశ కేసులో శుక్రవారం నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్‌తో దిశ నివాసం ఉండే రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని నక్షత్రకాలనీతోపాటు శంషాబాద్, శంషాబాద్ మండలంలో సంబురాలు మిన్నంటాయి.



నక్షత్ర కాలనీలో పటాకులు కాలుస్తూ సంబురాలు జరుపుకొంటున్న మహిళలు

పటాకులు కాలుస్తూ.. మిఠాయిలు పంచుకున్నారు. పోలీసులపై పూలు చల్లారు. దేశ్ కీ జిమ్మేదార్ కేసీఆర్ అని బ్యానర్ ప్రదర్శిస్తూ 'సీఎం కేసీఆర్ జిందాబాద్, పోలీసులు జిందాబాద్' అంటూ నినాదాలతో హోరెత్తించారు. నక్షత్రకాలనీలోని దిశ కుటుంబసభ్యులు, బంధువులు.. ఎన్‌కౌంటర్ చర్యను సమర్థించారు. ఎన్‌కౌంటర్‌పై హర్షం వ్యక్తంచేశారు. ఉదయం నుంచి వంటావార్పు లేకుండా అంతా టీవీలకు అతుక్కుపోయారు. దిశ తల్లి విజయమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మాట్లాడే స్థితిలో లేరు. ఎన్‌కౌంటర్‌తో పాపాత్ములు ఖతం అయ్యారని కాలనీవాసులు హర్షం వ్యక్తంచేశారు. శంషాబాద్‌లో టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పోలీసులపై పూల వర్షం కురిపించారు.

## ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడింది: దిశ తండ్రి శ్రీధర్‌రెడ్డి



ఫాస్ట్‌ట్రాక్ కోరుతోపాటు హైకోర్టు, సుప్రీంకోర్టు విచారణలో జాప్యం జరగొచ్చు అనుకున్నాం. ఎన్‌కౌంటర్ గురించి మేం ఊహించలేదు. టీవీలో చూసేవరకు తెలియదు. నిందితుల ఎన్‌కౌంటర్‌తో పోలీసులు, ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడింది. ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రజల్లో చైతన్యం తేవడానికి ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. టెక్నాలజీని ఉపయోగించుకోవడం అందరూ తెలుసుకోవాలి. ఇకపై ఎవరికీ ఇలా జరగకూడదని, నా బిడ్డ ఘటనే చివరిది కావాలన్నది నా కోరిక. మగపిల్లలను క్రమశిక్షణతో పెంచాలి. ఈ ఎన్‌కౌంటర్ మూర్ఖులకు గుణపాఠమనే సందేశం వెళ్లాలి. పోలీసుల జాప్యంతో మా పాప దక్కలేదు. రెండు, మూడునెలల్లో పెండ్లి చేయాలనుకున్నాం. కానీ ఇంతలోనే ఇలా జరిగిపోయింది. ఆమె మొహమాటం వల్ల మోసపోయింది. మా వెన్నంటే ఉండి మద్దతిచ్చినవారికి ధన్యవాదాలు.

## దుర్మార్గులకు ఓ హెచ్చరిక: భవ్య, దిశ సోదరి

మా అక్క తిరిగిరాదు కానీ వెంటనే దుర్మార్గుల ఎన్‌కౌంటర్ మాకు తృప్తినిచ్చింది. పోలీసులు చాలా వేగంగా ఇన్వెస్టిగేషన్ చేశారు. తప్పుచేసిన చోటనే దుర్మార్గులకు శిక్ష పడింది. మా అక్క తిరిగిరాక పోవచ్చు. ఎన్‌కౌంటర్ వల్ల భవష్యత్‌లో ఇలాంటి ఘటనలు మళ్లీ జరగవని భావిస్తున్నాను. ఇది దుర్మార్గులకు ఒక హెచ్చరిక కావాలి. దేశం మొత్తం మాకు అండగా నిలిచింది. మాకు సహకరించిన ప్రజలు, మీడియాకు కృతజ్ఞతలు. ప్రభుత్వానికి, పోలీసులకు మా ప్రత్యేక ధన్యవాదాలు.

## తెలంగాణ పోలీసులపై విశ్వాసం పెరిగింది: ఏపీ మంత్రులు, ఎమ్మెల్యేలు

దిశ నిందితుల ఎన్‌కౌంటర్‌తో తెలంగాణ పోలీసులపై మరింత నమ్మకం పెరిగిందని ఆంధ్రప్రదేశ్ మంత్రులు, ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. ఈ కేసులో చట్టం తనపని తాను చేసుకుపోయిందని, తప్పించుకొనేందుకు ప్రయత్నించిన నిందితులపై పోలీసులు తప్పనిసరి పరిస్థితుల్లో కాల్పులు జరిపారని ఏపీ హోంమంత్రి సుచరిత అన్నారు. ఎన్‌కౌంటర్‌ను ఒక ఆడపిల్ల తండ్రిగా సమర్థిస్తున్నానని ఏపీ మంత్రి అవంతి శ్రీనివాస్ చెప్పారు. ఈ ఎన్‌కౌంటర్‌పై హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ.. తెలంగాణ ప్రభుత్వానికి, పోలీసులకు అభినందనలు తెలిపారు. నిందితులకు భగవంతుడే పోలీసుల రూపంలో సరైన శిక్ష విధించారని అన్నారు. ఎన్‌కౌంటర్ సరైందేనని ఎమ్మెల్యేలు కారుమూరి నాగేశ్వర్‌రావు, తెల్లం బాలరాజు, కంగాటి శ్రీదేవి హర్షం వ్యక్తంచేశారు.

# వరంగల్ మార్క్!

**వరంగల్ ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నమస్తే తెలంగాణ/ హైదరాబాద్ సిటీబ్యూరో:** దిశ నిందితుల ఎన్‌కౌంటర్ నేపథ్యంలో సరిగ్గా పదకొండేండ్లకిత్రం వరంగల్‌లో యాసిడ్ దాడి నిందితులు, ఇద్దరు రౌడీషీటర్ల ఎన్‌కౌంటర్లు, మెదక్‌లో గంజాయి స్మగ్లర్ లఖన్‌సింగ్ ఎన్‌కౌంటర్ ప్రస్తావనకు వస్తున్నాయి. నాలుగు ఘటనల్లోనూ సజ్జనార్ కేంద్ర బిందువుగా ఉండటం విశేషం. అమ్మాయిలకు జరుగుతున్న అన్యాయాల పట్ల పోలీసుల స్పందిస్తున్న తీరుకు జనం సలాం కొడుతున్నారు. వీటితోపాటు గ్యాంగ్‌స్టర్ నయీం, ఉగ్రవాది వికారుద్దీన్‌లు కూడా తెలంగాణ పోలీసుల ఎన్‌కౌంటర్లలో హతమయ్యారు.

- షాద్‌నగర్ ఎన్‌కౌంటర్‌తో వరంగల్ ఘటనలపై చర్చ
- నాడు నేడూ సజ్జనారే
- వరంగల్‌లోనే మరో రెండు ఘటనల్లో ఐదుగురు నిందితులు హతం
- నయీం, వికారుద్దీన్ ఎన్‌కౌంటర్లపైనా ప్రజల్లో హర్షాతిరేకాలు



వరంగల్‌లో యాసిడ్‌దాడి నిందితులు (ఫైల్)

### వరంగల్‌లో యాసిడ్ దాడి నిందితుల ఎన్‌కౌంటర్

2008 డిసెంబర్ పదోతేదీ సాయంత్రం హన్మకొండలోని భీమారం సమీపంలో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థినులపై ముగ్గురు యువకులు ప్రేమోన్మాదంతో యాసిడ్ దాడిచేశారు. ఆ ఘటనలో ఒక విద్యార్థిని దవాఖానలో చేరిన కొద్దిసేపటికే మరణించగా.. మరో విద్యార్థిని కోలుకోవటానికి రెండుమూడేండ్లు పట్టింది. ఆ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు పెల్లుబికాయి. ఆ సమయంలో వరంగల్ ఎస్పీగా ఉన్న సజ్జనార్.. ఘటన జరిగిన రెండురోజుల్లోనే నిందితులు శ్రీనివాసరావు, బజ్జూరి సంజయ్, సంతోష్‌లను అరెస్ట్‌చేశారు. నిందితులు దాడికి ఉపయోగించిన మోటర్ బైక్, యాసిడ్ బాటిళ్లను మామునూర్ ప్రాంతంలో దాచినట్టు తెలియడంతో క్రైమ్‌సీన్ రీకన్‌స్ట్రక్షన్‌లో భాగంగా డిసెంబర్ 13 తెల్లవారుజామున వారిని ఆ ప్రాంతానికి తీసుకెళ్లారు. ఆ సందర్భంలో నిందితులు పోలీసుల నుంచి తుపాకి లాక్కుని కాల్పులు జరుపబోగా.. పోలీసులు ఎదురుకాల్పులకు దిగడంతో ముగ్గురూ హతమయ్యారు.



వరంగల్ ఎన్‌కౌంటర్ తర్వాత ఎస్పీ సజ్జనార్‌ను ఎత్తుకున్న స్థానికులు (ఫైల్)

### 2008 అక్టోబర్ 23.. కరుడుగట్టిన రౌడీల హతం

ఒకదశలో వరంగల్‌లో రౌడీల ఆగడాలు పెచ్చరిల్లి.. పోలీసు వ్యవస్థకే సవాల్ విసిరే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. దీనికి చరమగీతం పాడాలని పోలీసులుచేసిన ప్రయత్నాల్లో గడ్డం జగన్, మరో రౌడీషీటర్ రత్నాకర్ అలియాస్ గన్‌మెన్ అరెస్టయ్యారు. 2008 అక్టోబర్ 23న వరంగల్ ఉర్సుగుట్ట వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరూ చనిపోయారు. ఈ చర్యతో వరంగల్‌లో కొంతకాలం రౌడీలు, సంఘవిద్రోహ శక్తుల ఆటలకు తెరపడింది. ఆ సమయంలో వరంగల్ ఎస్పీగా సజ్జనారే ఉన్నారు.

### 11 ఏండ్ల విద్యార్థిని హత్య కేసులో ముగ్గురు ఎన్‌కౌంటర్

2006 డిసెంబర్ పదిన వరంగల్ నగరం కాశీబుగ్గకు చెందిన పదకొండేండ్ల బాలిక స్కూల్ నుంచి ఇంటికి రాకుండా అపహరణకు గురైంది. పదిరోజుల తర్వాత స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం తాటికాయల గ్రామంలోని ఒక వ్యవసాయ బావిలో బాలిక మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనలో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టుచేశారు. సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం నిందితులను సదరు వ్యవసాయ బావి వద్దకు తీసుకెళ్లిన సమయంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తోకల రాజు, అశోక్, నరేశ్ చనిపోయారు. ఆ సమయంలో వరంగల్ ఎస్పీగా సౌమ్యామిశ్రా ఉన్నారు.

### మెదక్‌లో గంజాయి స్మగ్లర్..

గతంలో మెదక్ ఎస్పీగా సజ్జనార్ పనిచేస్తున్న సమయంలో గంజాయి స్మగ్లర్ లఖన్‌సింగ్‌ను పట్టుకునేందుకు వెళ్లిన పోలీసుబృందంపై నిందితులు కాల్పులు జరుపడంతో ఓ కానిస్టేబుల్ మృతి చెందాడు. ఆ సమయంలో పోలీసులు ఎదురుకాల్పులకు దిగడంతో లఖన్‌సింగ్ మృతిచెందాడు. 2016 ఆగస్టు 8న షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గ్యాంగ్‌స్టర్ నయీం ఎన్‌కౌంటరయ్యాడు. ఈ ఆపరేషన్ సమయంలో సజ్జనార్ కౌంటర్ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఉన్నారు. గ్యాంగ్‌స్టర్ ఎన్‌కౌంటర్‌లో కీలకంగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి.

## మృతదేహాలను భద్రపరచండి

- దిశ నిందితుల ఎన్‌కౌంటర్ వ్యవహారంలో హైకోర్టు ఆదేశాలు
- హక్కుల కార్యకర్తల వినతిపై అత్యవసర విచారణ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** దిశ కేసు ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన నలుగురు నిందితుల మృతదేహాలను ఈ నెల 9వ తేదీ రాత్రి 8 గంటల వరకు భద్రపరచాలని హైకోర్టు ఆదేశించింది. ఇది బూటకపు ఎన్‌కౌంటర్ అని, దీనిని కస్టోడియల్‌డెత్‌గా పరిగణించాలని శుక్రవారం హక్కుల కార్యకర్తలు అందజేసిన వినతిపత్రంపై హైకోర్టు స్పందించింది. ప్రజల భావోద్వేగాలను అసరాగా చేసుకుని నిందితులను హత్య చేశారని, ఇది కోల్డ్‌బ్లడెడ్ మర్డర్ అని వినతిపత్రంలో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం.. క్షేత్రస్థాయి వాస్తవాలను తెలుసుకునేందుకు పరిశీలకులను నియమించాలని విజ్ఞప్తిచేశారు. ఈ వినతిపత్రాన్ని సుమోటోగా స్వీకరించిన జస్టిస్ ఎమ్మెస్ రాంచంద్రరావు, జస్టిస్ కే లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం.. శుక్రవారం రాత్రి తమ ఇంటివద్ద (హౌస్ మోషన్) అత్యవసర విచారణ చేపట్టింది. విచారణకు హాజరైన అడ్వకేట్ జనరల్ బండా శివానందప్రసాద్.. పోస్ట్‌మార్టంను వీడియో తీశామని, గాంధీ వైద్యనిపుణుల బృందం పోస్టుమార్టం నిర్వహించిందని ధర్మాసనానికి వివరించారు. పోస్టుమార్టం వీడియోను సీడీ లేదా పెన్‌డ్రైవ్‌లో మహబూబ్‌నగర్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జికి అందజేయాలని ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసును సోమవారం ఉదయం 10.30 గంటలకు చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ ఎదుట లిస్ట్‌చేయాలని రిజిస్ట్రీకి సూచించింది.

### ముహూర్తం

సూర్యోదయం: 6.36 గంటలకు

సూర్యాస్తమయం: 5.33 గంటలకు

వికారినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, మార్గశిరమాసం, శుక్లపక్షం ఏకాదశి, నక్షత్రం: రేవతి రాత్రి 1.28 వరకు, తదుపరి అశ్విని, అమృతఘడియలు: రాత్రి 10.49 నుంచి రాత్రి 12.35 వరకు, రాహుకాలం: ఉదయం 9.20 నుంచి 10.42 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 6.36 నుంచి 8.04 వరకు, వర్జ్యం: మధ్యాహ్నం 12.13 నుంచి 1.58 వరకు.

## పోలీసులకు ఎన్‌హెచ్చార్సీ నోటీసులు

### దిశ నిందితుల ఎన్‌కౌంటర్‌పై నివేదికకు ఆదేశం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** దిశ హంతకుల ఎన్‌కౌంటర్ నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్చార్సీ) తెలంగాణ పోలీసులకు శుక్రవారం నోటీసులు జారీచేసింది. గత నెల 27న షాద్‌నగర్ సమీపంలోని చటాన్‌పల్లి వద్ద మహ్మద్ ఆరీఫ్, చింతకింది చెన్నకేశవులు, జొల్లు నవీన్, జొల్లు శివ అనే నలుగురు దిశపై లైంగికదాడికి పాల్పడి హత్యచేసి మృతదేహంపై పెట్రోల్ పోసి దహనంచేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు నలుగురు నిందితులను ఘటనా స్థలానికి తీసుకెళ్లి రీకన్‌స్ట్రక్షన్ చేస్తుండగా ఆయుధాలు గుంజుకొని దాడికి దిగారు. పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరుపగా నలుగురూ మృతిచెందారు. ఈ కేసును సుమోటోగా స్వీకరించిన ఎన్‌హెచ్చార్సీ దిశ నిందితుల ఎన్‌కౌంటర్‌పై పూర్తి వివరాలు అందజేయాలని పోలీసులను ఆదేశిస్తూ నోటీసులు జారీచేసింది.

### లోకం పోకడ



# ఆ నాలుగిండ్లలో విషాదం

- హతుల గ్రామాల్లో స్థానికుల మౌనం
- మహబూబ్‌నగర్‌లో పోస్టుమార్టం
- మృతుల శరీరాల్లోకి 11 బుల్లెట్లు

**నారాయణపేట ప్రతినిధి, నమస్తే తెలంగాణ/ మహబూబ్‌నగర్ క్రైం:** దిశ కేసులో నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్‌తో నారాయణపేట జిల్లా మక్తల్ మండలం గుడిగండ్ల, జక్లేర్ గ్రామాల్లోని ఆ నాలుగిండ్లలో విషాదం అలుముకున్నది. బాధిత కుటుంబాలు మినహా మిగతావారు పెద్దగా స్పందించలేదు. హతుల గ్రామాల్లో స్థానికులు మౌనముద్ర వహించారు. గత నెల 27న శంషాబాద్ సమీపంలో లైంగికదాడి, హత్య కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకొని 24 గంటల్లోనే నిందితులను అదుపులోకి తీసుకుని.. వారిని జక్లేర్‌కు చెందిన మహ్మద్ పాషా, గుడిగండ్లకు చెందిన చెన్నకేశవులు, జొల్లు శివ, జొల్లు నవీన్‌గా తేల్చారు. శుక్రవారం షాద్‌నగర్ మండలం చటాన్‌పల్లి వద్ద నిందితుల ఎన్‌కౌంటర్ నేపథ్యంలో జక్లేర్, గుడిగండ్ల గ్రామాల్లో నిశ్శబ్దం రాజ్యమేలింది. కోర్టు పరిధిలో కేసు ఉండగా పోలీసులు కావాలనే తమ బిడ్డలను పొట్టన పెట్టుకున్నారని మృతుల కుటుంబాలు రోదించాయి. 'నాకు పెండ్లై ఏడాదయింది. నేను నిండు గర్భిణిని. నా భర్త లేకుండా నేను ఉండలేను. పోలీసులు నా భర్తను చంపినచోటే నన్నూ కాల్చివేయాలి' అంటూ మృతుడు చెన్నకేశవులు భార్య రేణుక కన్నీరు పెట్టారు. తన భర్తను తీసుకెళ్లేముందు తిరిగి సురక్షితంగా ఇంటికి పంపిస్తామని చెప్పారని, కానీ ప్రాణాలు తీశారని రోదించారు. 'నా కొడుకు నేరంచేసి ఉండొచ్చేమో కానీ, ఇలాంటి మరణం సరికాదు' అని మృతుడు శివ తండ్రి జొల్లు రాజప్ప ఆవేదన వ్యక్తంచేశారు. చాలా మంది లైంగికదాడులు, హత్యలకు పాల్పడ్డారని, వాళ్లకు ఇలాంటి చావు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. జక్లేర్, గుడిగండ్ల గ్రామాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లుచేశారు. మహ్మద్ పాషా తండ్రి హుస్సేన్‌ను, చెన్నకేశవులు తండ్రి కుర్మప్పను, జొల్లు శివ తండ్రి రాజప్ప, జొల్లు నవీన్ తల్లి లక్ష్మిని వనపర్తి ఎస్పీ అపూర్వారావు నేతృత్వంలో చటాన్‌పల్లి వద్ద జరిగిన ఎన్‌కౌంటర్ స్థలికి తరలించారు.

### మృతదేహాల కోసం ఎదురుచూపు

మృతదేహాలను తీసుకొస్తారని తెలియడంతో మీడియా ప్రతినిధులు గుడిగండ్ల, జక్లేర్ గ్రామాలకు చేరుకున్నారు. రాత్రి 8 గంటలవరకు మృతదేహాలు వస్తాయని ఎదురుచూశారు. మహబూబ్‌నగర్ వైద్యశాలలో పోస్టుమార్టం అనంతరం హైకోర్టు ఆదేశాలమేరకు మృతదేహాలను మార్చురీలోనే ఉంచారు. అంతకుముందు ఎన్‌కౌంటర్‌లో హతమైన చెన్నకేశవులు, శివ, నవీన్ అంత్యక్రియల కోసం తవ్వించిన స్థలం వివాదాస్పదమైంది. గ్రామానికి చెందిన వెంకటమ్మ పొలంలో ఖననానికి గుంతతీయడంతో ఆమె అభ్యంతరం వ్యక్తం చేయడంతో మరోచోట ఏర్పాట్లుచేశారు.





శుక్రవారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని జక్లేర్‌లో ఇంటివద్ద రోదిస్తున్న ఆరిఫ్ తల్లిదండ్రులు మౌలాన్‌బీ, హుస్సేన్.. గుడిగండ్లలో రోదిస్తున్న చెన్నకేశవులు తల్లి జయమ్మ

### మృతుల శరీరాల్లోకి 11 బుల్లెట్లు!

మహబూబ్‌నగర్ దవాఖానలో భద్రతమధ్య మృతదేహాలకు రాత్రి 10 గంటల వరకు పోస్టుమార్టం నిర్వహించారు. కాల్పుల్లో 11 బుల్లెట్లు మృతుల శరీరాల్లోకి దూసుకెళ్లినట్టు సమాచారం. శవ పంచనామాలో ప్రధాన నిందితుడి ఆరిఫ్‌పాషాకు నాలుగు బుల్లెట్లు వీపు, ఛాతిలోకి దూసుకెళ్లగా, శివకు మూడు బుల్లెట్లు, నవీన్‌కుమార్‌కు మూడు బుల్లెట్లు తల, వెనుకభాగంలో దిగాయని, చెన్నకేశవులకు తల భాగంలోకి ఒక బుల్లెట్ దూసుకెళ్లినట్టు తెలిసింది. షాద్‌నగర్ జిల్లా జడ్జి లేకుండా పోస్టుమార్టం ఎలా చేస్తారని మహబూబ్‌నగర్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రేమావతి దవాఖాన వద్దకు వచ్చి అభ్యంతరం వ్యక్తంచేశారు.

శనివారం
7•12•2019
కరీంనగర్


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE







జస్టిస్ ఫర్ దిశ!



కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని ఎత్తి పట్టుకుని నినాదాలు చేస్తున్న విద్యార్థినులు



ఎన్‌కౌంటర్ స్థలంలో మీడియాతో మాట్లాడుతున్న సీపీ సజ్జనార్



నిందితులు మహ్మద్ పాషా, చెన్నకేశవులు, జొల్లు శివ, జొల్లు నవీన్



చటాన్‌పల్లి బైపాస్ రోడ్డు ఎన్‌కౌంటర్ స్థలంలో నిందితుల మృతదేహాలు

- తుపాకులు గుంజుకుని పోలీసులపై నిందితుల కాల్పులు.. రాళ్లు, కర్రలతో దాడి
- ఆత్మరక్షణకోసం పోలీసుల ఎదురుకాల్పులు.. నలుగురూ హతం
- ఎన్‌కౌంటర్‌పై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు సత్వర న్యాయం జరిగిందంటూ సంతోషం
- చటాన్‌పల్లి బ్రిడ్జి వద్ద పోలీసులపై పూలవర్షం కురిపించిన స్థానికులు
- జై కేసీఆర్, జై తెలంగాణ పోలీస్ అంటూ నినాదాలు

# నరరాక్షసుల ఎన్‌కౌంటర్

జయహో తెలంగాణ పోలీస్

సీఎం కేసీఆర్ జిందాబాద్

## దిశను హత్యచేసిన చోటే.. తెల్లవారుజామున క్రైమ్‌సీన్ రీకన్‌స్ట్రక్షన్ సందర్భంగా ఘటన

కిరాతకులు హతమయ్యారు! వెటర్నరీ వైద్యురాలిపై పది రోజుల క్రితం నరరూప రాక్షసులు ఎక్కడ అమానుషానికి పాల్పడ్డారో.. అక్కడే పోలీసుల ఎదురుకాల్పుల్లో హతమయ్యారు. ముష్కరుల ఘాతుకానికి బలైపోయిన తమ బిడ్డ ఈ ఘటనతో బతికిరాకున్నా.. పదిరోజుల వేదననుంచి ఓ కుటుంబం కాస్తంత ఊరడిల్లింది! దిశను తమ ఇంటిబిడ్డలా సొంతంచేసుకున్న యావత్‌దేశం పొద్దున్నే విన్న కబురుతో ఆమెకు సత్వరన్యాయం జరిగిందంటూ సంతోషం ప్రకటించింది! ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడేవారికి ఈ ఘటన ఓ హెచ్చరికలాంటిదంటూ హర్షం వ్యక్తంచేసింది! నిందితులను తామే ఉరితీస్తామంటూ కొద్దిరోజులక్రితం ఠాణాను ముట్టడించి.. పోలీసులపై రాళ్లు, చెప్పులు విసిరిన స్థానికులు.. అదే పోలీసులపై పూలవర్షం కురిపించారు! సెభాష్ తెలంగాణ పోలీస్.. అంటూ భుజానికెత్తుకున్నారు! జై కేసీఆర్ అంటూ పెద్దపెట్టున నినదించారు! ఆగ్రహావేశాలతో ఇన్నాళ్లూ రగిలిపోయిన ప్రజలు.. ఆనందంతో పటాకులు కాల్చి సంబురాలు చేసుకొన్నారు! మరి.. దిశ చెల్లెలు ఆశించిన విధంగా.. ఈ ఎన్‌కౌంటర్‌తోనైనా ఆడబిడ్డలపై అమానుషాలు ఆగిపోతాయా? మరో 'నిర్భయ'.. మరో 'దిశ' గురించి జాతి కలతపడే పరిస్థితులు సమసిపోతాయా? మానవత్వం పరిమళించే ఆశావహ భవిష్యత్తుకు ఈ ఘటన దిశానిర్దేశం చేస్తుందా!

**హైదరాబాద్, షాద్‌నగర్, నమస్తే తెలంగాణ/ షాద్‌నగర్ టౌన్ /షాద్‌నగర్ రూరల్:**

పదిరోజులక్రితం వెటర్నరీ వైద్యురాలిపై అత్యంత పాశవికంగా.. లైంగికదాడికి, హత్యకు పాల్పడిన నలుగురు నిందితులు శుక్రవారం తెల్లవారుజామున శంషాబాద్ సమీపంలోని చటాన్‌పల్లి బైపాస్ సమీపంలో చోటుచేసుకున్న ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. కేసు దర్యాప్తులో భాగంగా నిందితులు మహ్మద్ పాషా, చెన్నకేశవులు, జొల్లు శివ, జొల్లు నవీన్‌లను కస్టడీలోకి తీసుకున్న పోలీసులు.. క్రైమ్‌సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం వారిని చటాన్‌పల్లి బ్రిడ్జి వద్దకు తీసుకువెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నది. అదను చూసి పోలీసులపై తిరగబడిన నిందితులు వారినుంచి తుపాకులు లాక్కుని పారిపోయే ప్రయత్నంచేశారని, లొంగిపోవాల్సిందిగా హెచ్చరించినా వినకుండా కాల్పులు జరుపడంతోపాటు.. రాళ్లు, కర్రలతో దాడికి తెగబడటంతో పోలీసులు ఆత్మరక్షణకు జరిపిన కాల్పుల్లో నలుగురూ హతమయ్యారని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ మీడియాకు తెలిపారు. ఈ ఘటనలో నందిగామ ఎస్సై వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ అరవింద్‌కు గాయాలయ్యాయని చెప్పారు. ఈ నెల 27వ తేదీ రాత్రి దిశను చంపి, దహనంచేసిన ప్రాంతానికి 400 మీటర్ల దూరంలోనే నిందితులు ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. విషయం తెలుసుకున్న స్థానికులు పెద్దసంఖ్యలో ఘటనాస్థలానికి చేరుకొన్నారు. దిశ ఆత్మకు శాంతి చేకూరిందంటూ సంతోషం వ్యక్తంచేశారు. యావత్‌దేశం హర్షించేలా తెలంగాణ ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించారం టూ ఆనందం వెలిబుచ్చారు. జై కేసీఆర్, సెభాష్ తెలంగాణ పోలీస్. అంటూ నినాదాలు చేశారు. ఆ దారివెంట వివిధ వాహనాల్లో వెళుతున్న ప్రజలు, స్కూలు విద్యార్థినులు సైతం హర్షధ్వానాలు చేశారు. ఉదయం నుంచి.. మృతదేహాలను మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించేవరకు వేలమంది అక్కడే ఉండి.. ప్రభుత్వానికి, పోలీసులకు జేజేలు పలికారు. పటాకులు కాల్చి.. పోలీసులకు మిఠాయిలు తినిపించారు. వంతెనపైనుంచి పోలీసులపై పూలవర్షం కురిపించారు. పోలీసులను కొందరు యువకులు భుజాలపైకి ఎక్కించుకొన్నారు.

### ఇలా జరిగింది..

దిశ హత్య కేసులో నిందితులను ఈ నెల 4వ తేదీన కస్టడీలోకి తీసుకున్న సైబరాబాద్ పోలీసులు.. బుధ, గురువారాల్లో వారినుంచి కొంత సమాచారం సేకరించారు. నేరం ఎలాచేశారన్న విషయంలో ప్రాథమిక వివరాలు తీసుకున్నారు. గురువారం ఘటనాస్థలంలో క్లూస్‌టీంతో

మిగతా 4వ పేజీలో



### 'పోక్సో' దోషులకు క్షమాభిక్ష వద్దు

- అలాంటివాళ్లు దరఖాస్తు చేసుకునే హక్కును తొలిగించాలి
- మహిళలను గౌరవించేలా యువకులను తయారు చేద్దాం
- రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పిలుపు

5



కనీసం ఒక్క తల్లికైనా సత్వర న్యాయం దక్కింది. నేను న్యాయం కోసం ఏడేండ్లుగా పోరాడుతూనే ఉన్నాను. హైదరాబాద్ పోలీసులు ఎలా ఆదర్శంగా నిలిచారో ఢిల్లీ పోలీసులు, ప్రభుత్వం, కోర్టు గమనించాలి.నిర్భయ హంతకులకు కూడా త్వరగా ఉరిశిక్షను అమలు చేయాలి.

– 'నిర్భయ' తల్లి ఆశాదేవి



నా బిడ్డ దేశానికి స్ఫూర్తి

– దిశ తల్లి విజయమ్మ

మా అమ్మాయి కొవ్వొత్తిలా కరిగిపోయి దేశానికి స్ఫూర్తినిచ్చింది. మా బాధ మాటల్లో చెప్పలేం. నా బిడ్డ చేసిన తప్పేమిటి? ఎంత నరకం అనుభవించిందో. ఇంకెవరికీ ఇలాంటి కష్టం రాకూడదు. ఎన్‌కౌంటర్ మాకు కొంత ఉపశమనం మాత్రమే. మా పాప ఇక రాదు కదా.

ఉత్తరప్రదేశ్, ఢిల్లీ పోలీసులు తెలంగాణ పోలీసులను ఆదర్శంగా తీసుకోవాలి.

– మాయావతి, బీఎస్పీ అధినేత్రి

5

తెల్లవారుజాము 5.00 గంటలు: దిశను దహనంచేసిన చటాన్‌పల్లి బ్రిడ్జి వద్దకు నిందితులను తీసుకొచ్చిన పోలీసులు



చటాన్‌పల్లి నుంచి ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన నిందితుల మృతదేహాలను వ్యాన్‌లో తీసుకెళ్తున్న పోలీసులు

### గంటా పదిహేను నిమిషాల్లో



**5.10 :** దిశ ఫోన్‌ను ఆమెను దహనం చేసిన పక్కనే పాతిపెట్టామన్న నిందితులు.

**5.15 :** కాదు కాదు.. మరోచోట పెట్టామంటూ బుకాయింపు.

**5.20:** ఇక్కడ కాదు.. మరికొంచెం దూరంలో పాతిపెట్టామంటూ మరోవాదన.

**5.25:** ఫోన్ పాతిపెట్టిన ప్రదేశంపై ఆరిఫ్, చెన్నకేశవులు ఒకదిక్కు, నవీన్, శివ మరో దిక్కు చూపిస్తూ వెళ్లారు.

**5.30:** రెండు గ్రూపులుగా విడిపోయిన నిందితులతో కలిసి పోలీసులు సెల్‌ఫోన్ కోసం వెతికారు.

**5.35:** పోలీసులు సెల్‌ఫోన్‌కోసం గాలిస్తున్న సమయంలో ఒకచోటుకు చేరుకొన్న నిందితులు.

**5.40:** అకస్మాత్తుగా పోలీసుల నుంచి రెండు తుపాకులు లాక్కొని పొలాల్లోకి నిందితుల పరార్.

**5.42:** రాళ్లు, కర్రలతో పోలీసులపై దాడికి దిగిన నవీన్, శివ.

**5.45:** లొంగిపోవాలంటూ నిందితులకు పోలీసుల హెచ్చరికలు.

**6.00:** నిందితుల వైపు నుంచి తుపాకీ పేలిన శబ్దంతో ఆత్మరక్షణలో పోలీసులు.

**6.05:** నిందితులపై ఎదురుకాల్పులు ప్రారంభం.. 10 నిమిషాలపాటు కాల్పులు.

**6.15:** నిందితుల నుంచి ఆగిపోయిన కాల్పులు.. వేర్వేరుచోట్ల శవాలై పడిఉన్న నిందితులు.

# ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు భరోసా

- సమ్మె కాలంలో చనిపోయినవారి ఇంట్లో ఒకరికి ఉద్యోగం
- రాష్ట్రవ్యాప్తంగా 33 మందికి నియామక పత్రాలు
- 22 మందికి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేత
- మిగిలిన 16 మందికి నేడు అందనున్న ఎక్స్‌గ్రేషియా
- మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ/నెట్‌వర్క్:**

'సమ్మె కాలంలో అమాయకులైన ఆర్టీసీ ఉద్యోగులు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం. ఆ కుటుంబాలను తప్పకుండా ఆదుకుంటాం' అని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఇటీవల వారికి హామీ ఇచ్చారు. ఎనిమిది రోజుల్లో ఆయా కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని జనహితలో ఆర్టీసీ ఉద్యోగులతో జరిగిన ఆత్మీయ సమావేశంలోనే అధికారులను ఆదేశించారు. దీంతో ఆ దిశగా చర్యలు ప్రారంభించి శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 33 మందికి ఉద్యోగాలు కల్పించినట్టు సంస్థ ఎండీ సునీల్‌శర్మ చెప్పారు. ఈ మేరకు చనిపోయిన 38 మంది ఆర్టీసీ ఉద్యోగుల్లో 33 మంది కుటుంబాల్లో ఒకరికి చొప్పున ఉద్యోగ నియామక పత్రం అందజేశామని, 22 మందికి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా జిల్లా కలెక్టర్లు అందజేశారని తెలిపారు. మిగిలినవారికి శనివారం అందజేస్తామని ఎండీ వివరించారు. వారివారి అర్హతలను బట్టి కండక్టర్‌గా, జూనియర్ అసిస్టెంట్, ఆర్టీసీ కానిస్టేబుల్‌గా విధుల్లోకి తీసుకుంటున్నట్టు వెల్లడించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో 13 మంది మరణించగా, పది మందికి ఉద్యోగాలిచ్చారు. మిగిలిన ముగ్గురిలో ఒకరు ఉద్యోగం వద్దన్నారని, మరో ఇద్దరికి అర్హత లేకపోవడంతో నియామకం చేయలేకపోయినట్టు తెలిపారు. ఉద్యోగం తీసుకోనివారికి ఆర్టీసీ మార్గదర్శకాల ప్రకారం సహాయం అందుతుందని

మిగతా 9వ పేజీలో

# ప్రగతిపథంలో తెలంగాణ

మెరుగైన పాలన, ఆర్థికవృద్ధిలో ఉత్తమస్థానం

ఇండియాటుడే ఎస్‌వోఎస్ సర్వేవెల్లడి

5



### రైతు సమన్వయ సమితి చైర్మన్‌గా పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం
పల్లాను అభినందించిన సీఎం కేసీఆర్

9

| చికెన్ ధరలు (వెన్‌కాబ్) (రూ.) | | | |
|---|---|---|---|
| ఫారం ధర | 83.00 | రిటైల్ లైవ్ | 105.00 |
| డ్రెస్‌డ్ | 152.00 | స్కిన్‌లెస్ | 173.00 |

| గుడ్ల ధరలు (వందకు) (రూ.) | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 430.00 | రంగారెడ్డి | 430.00 |
| మెదక్ | 430.00 | కరీంనగర్ | 433.00 |
| వరంగల్ | 433.00 | డజన్ ధర | 66.00 |



### ఉప్పల్‌లో విరాట్ ఉప్పెన

అజేయ అర్ధసెంచరీతో విజృంభణ

రాణించిన రాహుల్

వెస్టిండీస్‌పై భారత్ ఘన విజయం

సిరీస్‌లో 1-0తో ముందంజ

వివరాలు ఆట పేజీలో






దేశంలో ప్రజల జీవన కాలం తగ్గిపోతున్నదనటానికి రుజువులేవీ లేవు. కాలుష్యం కారణంగా జీవన కాలం తగ్గుతుందనటానికి శాస్త్రీయ అధ్యయనాలేవీ లేవు. అనవసరంగా ప్రజల్లో భయాలు కల్పించవద్దు. ప్రభుత్వం కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నది. మంచి ఫలితాలు వస్తున్నాయి.

**ప్రకాశ్ జవదేకర్, కేంద్ర మంత్రి**

పౌరసత్వ సవరణ బిల్లు, పౌరగణన రిజిస్టర్ (ఎన్ఆర్సీ) అనేవి ఒకే నాణానికి రెండు ముఖాలు. ఒకవేళ మీరు అన్ని ప్రజాసమూహాలందరికీ పౌరసత్వం కల్పించేటట్లయితే మేం దాన్ని అంగీకరిస్తాం. కానీ మీరు మతం ప్రాతిపదికగా వివక్ష పాటించేటట్లయితే దాని మేం తుదకంటా వ్యతిరేస్తూ పోరాడుతాం.

**మమతా బెనర్జీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి**



**చరిత్రలో నేడు**



**1804**

భూగోళం ఉత్తర ధృవం నుంచి భూమధ్యరేఖ దాకా భూమ్యాకర్షణశక్తి తగ్గుతుందని ప్రకటించిన శాస్త్రవేత్త అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్.

**1909**

ప్లాస్టిక్‌ను కనిపెట్టిన శాస్త్రవేత్త లియో బేక్‌లాండ్.





**1941**

పెర్ల్ హార్బర్‌లోని అమెరికా సేనలపై 353 విమానాలతో జపాన్ దాడి. వేలాది మంది మృతి.

దేశవ్యాప్తంగా మహిళలపై లైంగికదాడుల పరంపర సాగుతున్నది. ఉత్తరప్రదేశ్ బాక్సార్‌లో ఓ మహిళపై లైంగికదాడి చేసి కాల్చి బూడిద చేశారు. మరో ఉదంతంలో ఉన్నావ్ లైంగికదాడి బాధితురాలిని కోర్టుకు వెళ్తున్న సమయంలో దారికాచి హత్యా యత్నం చేశారు. ఉన్నావ్ ఘటనలో ప్రధాన ముద్దాయి బీజేపీ నేత కుల్దీప్ సెంగార్, ఆయన బెయిల్‌పై బయట ఉండటం విశేషం. ఉన్నావ్ బాధితురాలు తనకు ప్రాణాపాయం ఉన్నదని చెప్పకున్నా ఆమెకు రక్షణ కల్పించలేకపోవటం గమనార్హం.

**ది టైమ్స్ ఆఫ్ ఇండియా**

ఐఎన్ఎక్స్-మీడియా అవినీతి కుంభకోణం కేసులో వందరోజులుగా జైలు నిర్బంధంలో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం ఎట్టకేలకు బెయిలుపై విడుదలయ్యారు. ఆయనకు బెయిలు ఇవ్వొద్దంటూ దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీ కోరినా, సుప్రీంకోర్టు బెయిలు నిరాకరించటానికి కావలసిన మౌలిక కారణాలేవీ కనిపించటం లేదని చెబుతూ చిదంబరానికి బెయిలు మంజూరు చేసింది. బెయిలు నిరాకరించటం అనేది నిర్దిష్ట పరిస్థితిలేవీ లేకుండా చేయజాలమని సుప్రీం ప్రకటించటం గమనించదగినది.

**ది హిందూ**



# బహుముఖ వ్యూహం

షాద్ నగర్ యువతి లైంగికదాడి–హత్య కేసులోని నలుగురు నిందితులు శుక్రవారం తెల్లవారుజామున ఎన్‌కౌంటర్‌లో మరణించడంతో ఈ ఉదంతం అనూహ్యమైన ముగింపునకు వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం– ఘటనా క్రమాన్ని రూపకల్పన చేసుకోవడానికి, ఆధారాలు సేకరించడానికి పోలీసులు నిందితులను నేరం జరిగిన స్థలానికి తీసుకొని వచ్చినప్పుడు ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ లైంగికదాడి జరిగిన వెంటనే రాష్ట్ర పోలీసులు అతివేగంగా అనుమానితులను అరెస్టు చేయగలిగారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును ఫాస్ట్‌ట్రాక్‌లో విచారించడానికి ఏర్పాట్లు చేసింది. ఏసీపీల నేతృత్వంలో బృందాలను ఏర్పాటు చేసి అన్నికోణాలలో దర్యాప్తును సాగిస్తూ, ఆధారాల సేకరణ సాగించింది. దోషులుగా నిర్ధారణ అయిన తరువాత కూడా ఏండ్ల కొద్ది శిక్షలు అమలుకావడం లేదనే అసంతృప్తి దేశవ్యాప్తంగా పేరుకొనిపోయిన నేపథ్యంలో కేసు దర్యాప్తును వేగంగా సాగించాలనే దృఢమైన సంకల్పాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శించింది. దేశవ్యాప్తంగా తమ పని తీరుపై ప్రశంసలు అందుకుంటున్న నేపథ్యంలో ఈ కేసు అప్రతిష్ఠను తెచ్చిపెట్టిందనే అభిప్రాయం పోలీసులకు ఏర్పడ్డది. దీంతో పోలీసులు కూడా దీనిని పట్టుదలగా స్వీకరించారు. కొందరు ఆగ్రహంతో అనుమానితులపై దాడికి దిగాలనే ప్రయత్నాలు చేశారు. దీంతో ఈ కేసులో అత్యంత జాగ్రత్తను పాటించవలసి వచ్చింది. ఈలోగా దర్యాప్తు క్రమంలో ఎన్‌కౌంటర్‌తో ఈ కేసు మరో మలుపు తిరిగింది. మరోవైపు దేశవ్యాప్తంగా లైంగికదాడుల పట్ల ఇంకా ఆందోళన సాగుతూనే ఉన్నది. పార్లమెంటులో శుక్రవారం సాగిన చర్చ ఈ దారుణాలు దేశాన్ని ఎంతగా కలిచివేస్తున్నాయో వెల్లడిస్తున్నది.

**లైంగికదాడుల వంటి దారుణాలను రాజకీ య, మత కోణంలో చూడకూడదు. ఎన్నికల సందర్భంలో లేదా అధికార పార్టీని ఇరుకున పెట్టే లక్ష్యంతో మీడియా కొన్ని కేసులను సంచలనాత్మకం చేయడం కూడా మంచి పద్ధతి కాదు. పార్లమెంటులో లైంగిక దాడుల విషయమై ఇంకా చర్చ సాగుతూనే ఉన్నది. ఈ చర్చ అంతా రాజకీయ కోణం లోనే సాగుతున్నది. అంతే తప్ప చట్టసభ సభ్యులు ఇంత తీవ్రమైన అంశంపై పరిణత చర్చ సాగించడం లేదు. ఇది రాజకీయ ఇతరత్రా అజెండాలకు అతీతమైన అంశం. లైంగికదాడుల వంటి సామాజిక జాడ్యాలను అరికట్టడానికి తక్షణం, దీర్ఘకాలికంగా చేపట్టవలసిన వ్యూహాలపై దృష్టి సారించడం రాజకీయ నాయకులు, మీడియాతో పాటు అన్నివర్గాల బాధ్యత.**

దేశవ్యాప్తంగా లైంగికదాడులపై ఆందోళనలు సాగుతున్న దశలోనే గురువారం నాడు ఉత్తరప్రదేశ్‌లో ఉన్నావ్ లైంగికదాడి బాధితురాలిపై జరిగిన దాడి దిగ్భ్రాంతిని కలిగిస్తున్నది. ఇప్పటికే లైంగికదాడికి, కుటుంబంపై దాడులకు గురై బిక్కుబిక్కుమంటూ బతుకీడుస్తున్న ఉన్నావ్ బాధితురాలు గురువారం కోర్టుకు హాజరుకావడానికి పోతున్నప్పుడు ఆమెను తీవ్రంగా కట్టెలతో కొట్టడంతోపాటు కత్తితో పొడిచి తగుల బెట్టారు. ఒళ్ళంతా తీవ్రంగా కాలిన ఆమె ఇప్పుడు ఢిల్లీలోని దవాఖానలో చావుబతుకుల మధ్య ఉన్నారు. గతంలో ఆమెపై లైంగికదాడి జరిపినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నవారే, ఆమె న్యాయం కోసం పోరాడుతున్నందుకు కక్షతో పదేపదే దాడులకు పాల్పడుతున్నారు. ఉన్నావ్‌లో 2017 జూన్‌లో పదిహేడేండ్ల బాలికపై సామూహిక లైంగికదాడి జరిగింది. ఇందులో బీజేపీకి చెందిన శాసనసభ్యుడిపై ఆరోపణలు ఉన్నాయి. ఆ తరువాత తీవ్ర ఆరోపణలు రావడంతో ఆయనను పార్టీ నుంచి బహిష్కరించినప్పటికీ, ఆయన దారుణాలు యథావిధిగా సాగుతున్నాయి. బెదిరింపులు, దాడుల మూలంగా బాధితురాలు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి నివాసం ముందు ఆత్మహత్యాయత్నం చేసింది. ఆ తరువాత బాధితురాలి తండ్రి జుడీషియల్ కస్టడీలో మరణించాడు. గత జూలైలో ఆమె ప్రయాణిస్తున్న వాహనాన్ని అనుమానాస్పద రీతిలో ఒక ట్రక్కు గుద్దుకోవడంతో, ఆమె గాయపడగా, ఇరువురు బంధువులు మరణించారు. ఇప్పుడు గురువారం మళ్ళా ఆమెపై దాడి జరిగింది. ఇంచుమించు ఇదే కాలంలో జమ్ములో ఒక ఏడేండ్ల బాలిక అపహరణ, లైంగికదాడి జరిగింది. ఈ ఉదంతంలో బీజేపీ పెద్దలు నిందితులకు మద్దతు ఇవ్వడంపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వచ్చాయి. దేశవ్యాప్తంగా దుమారం చెలరేగినా బాధితురాలికి న్యాయం జరుగుతుందన్న భరోసా ఇప్పటికీ లభించడం లేదు. ఇదీ దేశవ్యాప్తంగా బాధిత మహిళల పరిస్థితి.

షాద్‌నగర్ వంటి లైంగికదాడులతో పోలిస్తే ఉన్నావ్, కథువా వంటి దారుణాలు భిన్నమైనవి. ఏ కేసులోనైనా దర్యాప్తు, విచారణ సుదీర్ఘకంగా సాగినప్పటికీ, నేరస్థులపై నిష్పాక్షిక దర్యాప్తు సాగుతుంది. కానీ ఉన్నావ్ వంటి ఘటనల్లో అధికారంలో ఉన్న పెద్ద మనుషులపైనే ఆరోపణలు ఉన్నాయి. అధికారంలో ఉన్న వారు చట్టాన్ని పక్కదారి పట్టిస్తారు. చట్టబద్ధపాలన సాగుతున్న మన వ్యవస్థలో ఇటువంటి పోకడలను తీవ్రంగా పరిగణించాలె. లైంగికదాడుల వంటి దారుణాలను రాజకీయ, మత కోణంలో చూడకూడదు. ఎన్నికల సందర్భంలో లేదా అధికార పార్టీని ఇరుకున పెట్టే లక్ష్యంతో మీడియా కొన్ని కేసులను సంచలనాత్మకం చేయడం కూడా మంచి పద్ధతి కాదు. పార్లమెంటులో లైంగిక దాడుల విషయమై ఇంకా చర్చ సాగుతూనే ఉన్నది. ఈ చర్చ అంతా రాజకీయ కోణంలోనే సాగుతున్నది. అంతే తప్ప చట్టసభ సభ్యులు ఇంత తీవ్రమైన అంశంపై పరిణత చర్చ సాగించడం లేదు. ఇది రాజకీయ ఇతరత్రా అజెండాలకు అతీతమైన అంశం. లైంగికదాడుల వంటి సామాజిక జాడ్యాలను అరికట్టడానికి తక్షణం, దీర్ఘకాలికంగా చేపట్టవలసిన వ్యూహాలపై దృష్టి సారించడం రాజకీయ నాయకులు, మీడియాతో పాటు అన్నివర్గాల బాధ్యత. మహిళల పట్ల గౌరవంగా ఉండే సంస్కృతిని సమాజంలో పాదుకొల్పడం ఎట్లా అనేదే ప్రధానాంశంగా చర్చ సాగాలె. ఇందుకు చట్టాన్ని కఠినతరం చేయడం ఒక్కటే సరిపోదు. బహుముఖ వ్యూహం అవసరం.

**జనగళం**

## శభాష్ తెలంగాణ పోలీస్

దిశ కేసులో నిందితులు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఇందుకు తెలంగాణ సమాజమే కాకుండా యావత్ భారత సమాజం హర్షం వ్యక్తం చేస్తున్నది. 2008లో వరంగల్ నందు ఒక యువతి మీద యాసిడ్ పోసిన యువకులను ఉమ్మడి రాష్ట్ర పాలకుల సలహా మేరకు వెంటనే ఎన్‌కౌంటర్ చేయడంతో నాటి ముఖ్యమంత్రిని సర్వత్రా అభినందించారు. దిశ మీద జరిగిన దుర్ఘటన గురించి చర్చోపచర్చలు జరుగుతున్నాయి.ఈ తరుణంలో వారు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. దీంతో దిశకు ఆత్మశాంతి, కుటుంబానికి న్యాయం జరిగిందంటున్నారు. 2012లో ఢిల్లీలో నిర్భయ పట్ల జరిగిన దారుణాన్ని ఖండిస్తూ ఆ హంతకులకు శిక్షపడటానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నది. వారికి ఉరిశిక్షను ఖరారు చేశారే తప్ప ఇంత వరకు అమలుచేయలేదని విమర్శిస్తున్నారు. ఆ నిర్భయకు జరిగిన ఘోరం దిశ విషయంలోనూ జరిగింది. హంతకులను నింపాదిగా రిమాండ్‌కు పంపించారు. వాళ్లు సబ్ జైలులో హాయిగా వున్నారు. వీరి మీద విచారణ పూర్తి అయ్యేదెన్నడు? శిక్ష పడేదెన్నడు? అని మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు. మెజార్టీ సమాజం హంతకులను ఎన్‌కౌంటర్ చేయాలి లేదా అతికొద్ది సమయంలోనే విచారణ పూర్తి చేసి ఉరిశిక్ష వేయడానికి ప్రత్యేకకోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిర్భయ తల్లి కూడా ఏడేండ్లు అవుతున్నా ఆ హంతకులను ఇంతవరకు ఉరిశిక్ష పడలేదని ఆగ్రహించింది. ఆ కేసు తరహాలోనే ఈ దిశ కేసు కూడా సంవత్సరాల తరబడి సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాగైతేనేమి.. తెలంగాణ పోలీసులు వారిని ఎన్‌కౌంటర్ చేశారు. తెల్లవారుఝామున ఈ సంఘటన జరగడంతో దినపత్రికలయందు ఈ వార్తకు స్థానం లభించకపోయినా ఉదయం లేచిన వెంటనే మామూలుగా టీవీలు ఆన్‌చేసిన వారికి విషయం తెలిసిపోయింది. సోషల్ మీడియా ద్వారా మొబైల్ ఫోన్లయందు ఏడు గంటలకే సమాచారం చేరిపోవడంతో అన్ని వర్గాల ప్రజలు హంతకులకు సరైన శిక్ష పడిందంటూ హర్షం వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల అయితే స్వీట్లు కూడా పంచుకున్నట్లు తెలుస్తున్నది. దీన్నిబట్టి దోషుల పట్ల ఎంతటి వ్యతిరేకత ఉన్నదో ఊహించ వచ్చు. ఏదేమైనా.. దోషులు శిక్షించబడటం ఆహ్వానించదగిందే. అయితే నేరాలకు కారణమౌతున్న అసలు విషయాలను మర్చిపోతే మొదటికే మోసం వస్తుందన్నది గుర్తించాలి.

**- తిప్పినేని రామదాసప్పనాయుడు**

**ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా: 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్ నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.** editpage@ntnews.com Fax-040-23291118

ముక్తసరి



**దేవులపల్లి ప్రభాకరరావు**

# వాటర్లూలో ఓటమి తప్పదా!

తనకు అడ్డులేదు, ఎదురులేదు అని, తనకు అసాధ్యం అన్నది లేదని నెపోలియన్ భావించడం వల్లనే నెదర్లాండ్స్‌లోని (అప్పుడు నెదర్లాండ్స్ బ్రిటన్ ఆక్రమణలో, పాలనలో ఉన్నది) వాటర్లూలో 1815 జూన్ 18వ తేదీ యుద్ధంలో ఓడిపోయి యుద్ధ ఖైదీగా చిక్కాడు. అది నెపోలియన్ పోరా ట జీవితంలో చివరిరోజు. అంతటితో నెపోలియన్ అధ్యాయం ముగిసింది.

ఎంత విగ్రవీగినా చివరికి 'వాటర్లూ'లో ఓటమి, పరాభవం, పరాజయం తప్పకపోవచ్చు. ప్రపంచాన్ని ఆక్రమించి, సర్వత్రా జయకేతనం ఎగరేయాలనుకున్న సామ్రాజ్య విస్తరణవాది నాటి నెపోలియన్ బోనా పార్టే. తనకు ఏదీ అసాధ్యం కాదన్నది నెపోలియన్ ప్రబల విశ్వాసం. ఓసారి ఆయన అహంకారం కట్టలు తెగి ఏరులైపారుతుండగా అంటాడు.. 'Impossible' is a word to be found only in the dictionary of fools' అని. నెపోలియన్ అహంకారానికి తగినట్లే, అహంకారం ఒక భూషణంగా ఆయన ప్రారంభ జీవితం, తొలిదశ గడచింది. ఎక్కడా, ఏ యుద్ధంలోను ఆయనకు పరాజయం సంభవించలేదు. ఫ్రాన్సులో పుట్టినా నెపోలియన్ మరణం ఆయన ఇష్టాయిష్టాలకు భిన్నంగా బ్రిటన్‌లో సంభవించింది. క్రీస్తు శకం 1769 సంవత్సరం ఆగస్టు 15న జన్మించిన నెపోలియన్ కేవలం 52 సంవత్సరాలు మాత్రమే జీవించి 1821 మే నెల 5వ తేదీన మరణించి పూర్ణాయుష్కుడు కాలేకపోయాడు.

దేవుని దగ్గర ఆయన ఆటలు సాగలేదు. రాజవంశంలో పుట్టకపోయినప్పటికి, ఫ్రెంచి సైన్యంలో సాధారణ సైనికుడుగా జీవితం ప్రారంభించినప్పటికి ప్రతిభతో, ప్రజ్ఞతో, నైపుణ్యంతో రాణించినవాడు నెపోలియన్. 'అసాధ్యం' అన్న పదం తన నిఘంటువులో లేదనడంలో వింతలేదు. 31 ఏండ్ల యువప్రాయంలోనే (1804 మే నెల 18 నుంచి 1814 వరకు) నెపోలియన్ ఫ్రాన్స్ సామ్రాజ్యం అధిపతి. అది అసాధ్యం అనుకుంటే ఆయన అత్యున్నత పదవిలో కూర్చోలేకపోయేవాడు. తర్వాత 1805 నుంచి 1814 వరకు నెపోలియన్ ఇటలీ రాజ్యాధిపతి. 1806 నుంచి 1813 వరకు ఏడేండ్లు నెపోలియన్ రైన్ సమాఖ్య (యూరపు దేశాల సమాఖ్య) అధిపతి. నిస్సందేహంగా అనేక యుద్ధాలలో అడ్డులేకుండా విజృంభించి విజయ దుందుభి మోగించడం వల్లనే నెపోలియన్ ఫ్రెంచి, ఇటాలియన్ సామ్రాజ్యాలకు అధిపతి, చక్రవర్తి కాగలిగాడు. తనకు అడ్డులేదు, ఎదురులేదు అని, తనకు అసాధ్యం అన్నది లేదని నెపోలియన్ భావించడం వల్లనే నెదర్లాండ్స్‌లోని (అప్పుడు నెదర్లాండ్స్ బ్రిటన్ ఆక్రమణలో, పాలనలో ఉన్నది) వాటర్లూలో 1815 జూన్ 18వ తేదీ యుద్ధంలో ఓడిపోయి యుద్ధ ఖైదీగా చిక్కాడు. అది నెపోలియన్ పోరాట జీవితంలో చివరిరోజు. అంతటితో నెపోలియన్ అధ్యాయం ముగిసింది. సాధారణ సైనికులు నెపోలియన్‌ను బంధించారు. తనకు ఏదీ అసాధ్యం కాదు అన్న ఆత్మవిశ్వాసం వల్లనే నెపోలియన్ బహుశా ఫ్రాన్సు, ఇటలీ దేశాల అధిపతి అయి ఉంటాడు. కాని, విజయ పరంపరతో క్రమంగా నియంతృత్వ ధోరణి ప్రబలి, ఆత్మవిశ్వాసం కొండ ముదిరి ఊసరవెల్లి అయి నెపోలియన్ అస్తిత్వానికి ప్రమాదం ఏర్పడింది. బ్రిటన్ నాయకత్వంలో ఏడు యూరపు దేశాలు ఒక కూటమిగా ఏర్పడి నెపోలియన్‌ను ఓడించడం కష్టమని లేక సాధ్యం కాని పని అని కూటమి కట్టిన దేశాలు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు. కూటమి దేశాల ఆత్మవిశ్వాసం, నెపోలియన్ అతివిశ్వాసం వాటర్లూ యుద్ధరంగంలో జయాపజయాలను నిర్ణయించడంలో దోహదపడ్డాయి. నెపోలియన్ తన నిఘంటువులో 'అసాధ్యం' అన్నది లేదని భావించినప్పటికి వ్యక్తిగత జాతకాలను, జ్యోతిష్యాన్ని విశ్వసించేవాడట. వాటర్లూ యుద్ధరంగానికి వెళ్లినప్పుడు నెపోలియన్ తన సేనానుల జాతకాలను, తన గ్రహచారాన్ని పరిశీలించాడో లేదో తెలియదు. నెపోలియన్ కంటే ఎంతో ముందే ప్రపంచాన్ని జయించాలని కలలుగన్న అలెగ్జాండర్ తన గురువు అరిస్టాటిల్ చెప్పిన పాఠాలను ఎన్నడూ మరిచిపోలేదు 'ఎన్ని పోరాటాలలో, యుద్ధాలలో గెలిచినా చివరి శ్వాస క్షణాలలో నిన్నెవరూ రక్షించలేరు' అని అరిస్టాటిల్ చెప్పిన పాఠం అలెగ్జాండర్‌కు ఆఖరి క్షణాలలో బాగా జ్ఞాపకం వచ్చింది. తన చుట్టూ నిలచిన బడాబడా సేనాను లు ఇక తనకు పనికి రాని వారని అలెగ్జాండర్ గ్రహించాడు.

చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకున్న వాళ్లకు ఆ పాఠాలు వ్యక్తిగత జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు బాగా ఉపకరిస్తాయి. జవహర్‌లాల్ నెహ్రూ పదకొండు సంవత్సరాలు నైనీ, అల్మోరా, అహమద్‌నగర్ తదితర కారాగారాలలో బంధితుడయినప్పుడు ప్రపంచ చరిత్ర, భారతదేశ చరిత్ర, స్వాతంత్రోద్యమ చరిత్ర రాయడానికి ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇచ్చాడు. ప్రపంచ చరిత్రను వివరించే అమూల్య లేఖలు రాస్తున్నప్పుడు జవహర్‌లాల్ 'ఇంతకంటే విలువైన కానుకలను నేను నీకు ఇంకేమీ ఇవ్వలేను' అని పుత్రిక ఇందిరా ప్రియదర్శినితో అంటాడు. బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందడం, భారత స్వాతంత్ర్యాన్ని సాధించడం అసాధ్యం కాదన్న ఆత్మవిశ్వాసాన్ని, సామాజిక స్పృహను నాటి భారత సమాజంలో కల్గించి చైతన్యాన్ని రేకెత్తించడం అత్యావశ్యకమని భావించిన నాటి స్వాతంత్ర్య సమర సేనానులలో లోక్‌మాన్య బాలగంగాధర్ తిలక్ ప్రథముడని చెప్పాలె. అందరికంటే ముందు 'స్వరాజ్యం నా జన్మహక్కు' అని గర్జించిన కేసరి, మహనీయుడు లోక్‌మాన్య తిలక్. బొంబాయి (ఇప్పటి ముంబయి) నగరాన్ని తన రణక్షేత్రంగా మార్చి, ఆ నగరాన్నే బ్రిటి ష్ పాలకుల ఓటమికి మరో వాటర్లూగా మార్చిన అపూర్వ ఘనత తిలక్‌దే. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా (బ్రిటిష్ పాలనలోని లోపాలను విశ్లేషించి విమర్శిస్తూ) భారత ప్రజలలో అంతకుముందెన్నడూలేని చైతన్యం కల్గించడానికి తిలక్ ప్రధానంగా అక్షర ఆయుధాల మీద (మరాఠీలో 'కేసరి' పత్రిక, ఇంగ్లీష్‌లో 'మరాఠా' పత్రిక) ఆధారపడ్డారు. ఈ రెండు పత్రికలలో తిలక్ రాసిన కొన్ని సంపాదకీయాలు 'దేశద్రోహాన్ని' రెచ్చగొట్టుతున్నాయని ఆయన మీద ఆంగ్లేయ పాలకులు మూడు 'దేశద్రోహం' కేసులు పెట్టారు. మొదటి కేసు 1897 లో 'కేసరి' పత్రికలో ఒక వ్యాసం రాసినందుకు. ఈ కేసులో తిలక్‌కు పద్దెనిమిది మాసాల కఠిన కారాగారవాస శిక్ష విధించారు. ఆయన లండన్‌లోని ప్రీవీ కౌన్సిల్‌కు అప్పీలు చేసుకోవడానికి అనుమతి ఇవ్వలేదు.

ముజఫర్‌పూర్ (బీహారు)లో బెంగాలీ టెర్రరిస్టులు బాంబులు పేల్చినప్పుడు 'కేసరి' పత్రికలో కొన్ని వ్యాసాలు ప్రచురితమైనందుకు తిలక్ మీద ఆంగ్లేయ పాలకులు తిరిగి 1908లో దేశద్రోహ నేరం కేసు పెట్టారు. భారత ప్రజలకు ఏరూపంలోనైనా తమ నిరసనను తెలియపరిచే హక్కు ఉందని తిలక్ ఈ రెండవ కేసులో తమ అద్భుత వాదనా పటిమను ప్రదర్శించారు. రెండవ కేసులో తిలక్‌కు ఆరేండ్ల జైలు శిక్ష విధించి బర్మాలోని మాండలే జైలులో నిర్బంధించారు. మాండలే జైలులో తిలక్ 'గీతారహస్య', 'వేదసారం' ఉద్గ్రంథాలను రచించి తమ బహుభాషల (సంస్కృతం, ఇంగ్లీష్, మరాఠీ, హిందీ తదితర భాషల) పాండిత్యాన్ని, పరిశోధనాశక్తిని ప్రదర్శించారు. రెండవ కేసు అన్నివిధాల చరిత్రాత్మకమైనది. రెండవ కేసులో విచారణ జరుగుతున్నప్పుడు తిలక్‌ను బొంబాయి హైకోర్టులోనే నిర్బంధించారు. తిలక్ కోర్టులో తన పక్షాన తనే 22 గంటలు (ఆరు రోజులు) వాదించి చరిత్ర సృష్టించారు. 1916లో ఆంగ్లేయ పాలకులు తిలక్‌కు వ్యతిరేకంగా మూడవసారి దేశద్రోహ నేరం కేసు పెట్టారు. బొంబాయి నగరంలో, దేశమంతట భారత ప్రజలలో వాటర్లూ స్ఫూర్తి కల్గించడానికి ఈ మూడు కేసులలో తిలక్ వాదనలు శక్తివంతంగా దోహదపడ్డాయి. బర్మాలో తిలక్‌ను నిర్బంధించడం ప్రపంచమంతట ప్రజాస్వామ్యవాదులకు, స్వాతంత్ర్య సమరయోధులకు దిగ్భ్రాంతి కల్గించింది. లోక్‌మాన్య బాలగంగాధర తిలక్‌కు బర్మాలో విధించిన కారాగార శిక్ష నీచమైనదని సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు అధినేత లెనిన్ ఖండించారు. నిజానికి 1942 ఆగస్టులోనే గాంధీజీ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా బొంబాయి నగరాన్ని మరో వాటర్లూగా మార్చాడు. ఇటీవల మరోసారి బొంబాయి నగరం వాటర్లూగా మారి నియంతృత్వ శక్తుల గుండెలో దడ పుట్టించింది. ఈ మధ్య బీజేపీ కూటమి నుంచి బయటికి వచ్చి తన చొరవతో మరో ప్రభుత్వాన్ని శివసేన ఏర్పాటు చేయడానికి ఎంతో నేపథ్యం ఉంది. 2014 ఎన్నికలలో బీజేపీతో కలిసి, బీజేపీ కూటమిలో ఒక భాగంగా శివసేన వ్యవహరించినప్పటికి శివసేన తన అధికార పత్రిక 'సామ్నా'లో తన అసలు స్వరూపాన్ని వెల్లడించింది. 2014 నుంచి మోదీ మొదటి ప్రభుత్వం తీసుకున్న ప్రతి చర్యను (నోట్ల రద్దు మొదలుకొని మొన్న మొన్నటి బాల్కోట్ దాడుల వరకు) శివసేన గట్టిగా వ్యతిరేకిస్తూ విమర్శలతో వ్యాసాలు రాసింది. కేంద్రం తీసుకున్న పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ, నల్లధనాన్ని వెలికి తీయకపోవటం, బ్యాంకుల నుంచి అప్పులు తీసుకుని ఉద్దేశ పూర్వక ఎగవేతదారుల పేర్లు బయటకు చెప్పకపోవటం లాంటి అన్నిచర్యలను అపహాస్యం పాలు చేసింది. 2014 నుంచి 2019 ఏప్రిల్ ఎన్నికల వరకు శివసేన అధికార దినపత్రిక సామ్నాలో ప్రదర్శించిన వైఖరిని గమనించిన వారెవరికి ఇటీవలి పరిణామాలు ఆశ్చర్యం కలిగించవు.

**నిజానికి 1942 ఆగస్టులోనే గాంధీజీ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా బొంబాయి నగరాన్ని మరో వాటర్లూగా మార్చాడు. ఇటీవల మరోసారి బొంబాయి నగరం వాటర్లూగా మారి నియంతృత్వ శక్తుల గుండెలో దడ పుట్టించింది. ఈ మధ్య బీజేపీ కూటమి నుంచి బయటికి వచ్చి తన చొరవతో మరో ప్రభుత్వాన్ని శివసేన ఏర్పాటు చేయడానికి ఎంతో నేపథ్యం ఉంది. 2014 ఎన్నికలలో బీజేపీతో కలిసి, బీజేపీ కూటమిలో ఒక భాగంగా శివసేన వ్యవహరించినప్పటికి శివసేన తన అధికార పత్రిక 'సామ్నా'లో తన అసలు స్వరూపాన్ని వెల్లడించింది.**

# దిశ ఆత్మ శాంతించింది

విశ్లేషణ



**ఇలపావులూరి మురళీ మోహన రావు**

తీవ్రమైన స్వభావం కలిగిన ఘాతుకమైన నేరాల విషయంలో దశాబ్దాలు గడిచినా బాధితులకు న్యాయం, నిందితులకు శిక్షలు పడటం గగనం అయినపుడు.. బాధితులు, బాధితుల పట్ల సానుభూతి చూపించేవారు సత్వర న్యాయం ఆశిస్తారు. కానీ, దురదృష్టం ఏమిటంటే, మన చట్టాలలోని లొసుగులు, న్యాయస్థానాలలో జరిగే సుదీర్ఘ విచారణలతో నేరగాళ్లకు త్వరగా శిక్షలు పడనీయవు. సుమారు పుష్కరం క్రితం జరిగిన ఆయేషా లైంగికదాడి కేసులో ఈరోజు వరకు అసలు నేరస్తులు ఎవరో తెలియదు. ఒక యువకుడిని నేరస్తుడు అంటూ కోర్టు శిక్షించిన తర్వాత, అతను మళ్ళీ నిర్దోషిగా తేల్చబడ్డాడు! దాంతో ఈనాటికీ ఆ కేసు పరిష్కారం కాలేదు. ఏడేండ్ల క్రితం ఢిల్లీలో జరిగిన నిర్భయ లైంగికదాడి కేసులో నేటికీ నిందితులకు శిక్షలు పడలేదు. మన వ్యవస్థలు ఎంత దుర్బలంగా ఉన్నాయో చెప్పడానికి ఇదే నిదర్శనం.

క్రూరమైన నేరాల విషయంలో కూడా నేరస్తులకు సకాలంలో శిక్షలు పడక పోతుండటంతో నేరపూరిత మనస్తత్వం కలిగినవారికి ధైర్యం వస్తున్నది. విచారణ పేరిట ఏండ్లకేండ్లు గడిచిపోవటంతో వారికి శిక్ష పడే సమయానికి వారిమీద సానుభూతి కలుగుతున్నది. 'అప్పట్లో ఏదో తెలియక చేసి ఉంటాడు.. పాపం వదిలేస్తే ఇకనైనా మంచిగా బతుకుతాడు' అని జాలి చూపుతున్నారు. అలాగే నేరం చేశాడని తెలిసినా, సాక్ష్యాధారాలు అన్నీ కనిపిస్తున్నప్పటికీ, న్యాయస్థానాలలో విచారణ సమయానికి లాయర్ల తెలివితేటల ముందు పోలీసులు సమర్పించే ఛార్జ్‌షీట్లు, సాక్ష్యాలు, ఆధారాలు సరిపోకపోవడం జరుగుతున్నది. దాంతో కేసును వాయిదా వేస్తారు. ఈ రకంగా పదేండ్లు, ఇరువై ఏండ్లు గడిచినా నిందితులకు శిక్ష పడటంలో జాప్యం జరుగుతున్నది. 'వందమంది దోషులు తప్పించుకున్నా పర్వాలేదు కానీ, ఒక్క నిర్దోషికి శిక్ష పడకూడదు'అనేది న్యాయసూత్రం. అందువలన కోర్టులు కూడా శిక్షలు వేసే విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటాయి. ఈ క్రమంలో జరిగే జాప్యం బాధితులలో నిరాశా నిస్పృహలను కలగజేస్తుంది. ఈ దేశంలో నేరస్తులకు శిక్షలు పడవు అనే అభిప్రాయానికి వస్తారు. అందుకే పోలీస్‌స్టేషన్లకు, కోర్టులకు వెళ్లడానికి కూడా సామాన్యులు వెనుకంజ వేస్తారు. ఈ రకమైన మానసిక పరిస్థితే నేరగాళ్లకు అలుసుగా మారిపోయింది. అందుకే ఎంతటి నీచమైన నేరాలకైనా తెగిస్తున్నారు.

దిశ పశువైద్య శాస్త్రం చదువుకున్నది. కానీ మానవుల పశుప్రవృత్తిని మాత్రం అధ్యయనం చెయ్యలేకపోయింది. అందుకే రాత్రి తొమ్మిది గంటల సమయంలో నిర్భయంగా తన ద్విచక్రవాహనాన్ని ముక్కుముఖం తెలియనివాడు ఎవడో వచ్చి పంచర్ వేయించుకొస్తానంటే అమాయకంగా ఇచ్చేసింది. వాడికోసం నిరీక్షించింది. తనను కబళించడానికి మానవ రూపంలో మరో మూడు తోడేళ్ళు అక్కడే పొంచి ఉన్నట్లు పసిగట్టలేకపోయింది. అప్పటికీ ఏదో కీడు శంకించి చెల్లెలికి ఫోన్ చేసింది. ఏమైతేనేం? ఆమె నెత్తిన దురదృష్టదేవత ఎక్కి కూర్చున్నది. నలుగురు క్రూరాత్ముల దుశ్చర్యకు బలైపోయింది. అంతటితో ఆగకుండా తమ నేరం ఎక్కడ బయటపడుతుందో అని ఆ దుర్మార్గులు ఆ యువతిని సజీవదహనం చేశారు!

ఈ దుర్ఘటన మరునాడు ఉదయం బయటపడటంతో దేశం ఒక్కసారిగా అట్టుడికిపోయింది. సామాన్యప్రజలే గాక సెలెబ్రిటీలు, రాజకీయనాయకులు సైతం ఉద్వేగంగా స్పందించారు. ఆ నలుగురు దుర్మార్గులను విచారణ లేకుండా కాల్చిపారేయాలని, నడివీధిలో నరికేయాలని, ఉరి తీయాలని ఆందోళనలు చేశారు. ఒక్క తెలంగాణలోనే కాదు.. దేశంలోని అన్ని పట్టణాలలోనూ, నగరాలలోనూ దిశ హంతకులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రదర్శనలు చేశారు. ఆ నలుగురు హంతకులను సత్వరమే విచారించి శిక్షించడం కోసం తెలంగాణ ప్రభుత్వం 'ఫాస్ట్ ట్రాక్ కోర్టు'ను ఏర్పాటు చేసింది. కానీ, అంతలోనే ఆ నలుగురు నేరస్తులు పోలీసు విచారణలో ఎన్‌కౌంటర్ అయిపోయారు!

తెలంగాణ పోలీసుల చర్యను దేశం మొత్తం ముక్తకంఠంతో ప్రశంసించింది. తెలంగాణ పోలీసులను చూసి యూపీ, ఢిల్లీ పోలీసులు నేర్చుకోవాల్సింది ఎంతో ఉన్నదని యూపీ మాజీ ముఖ్యమంత్రి మాయావతి తెలంగాణ పోలీసులను ప్రశంసలతో ముంచెత్తారు. దిశ ఆత్మ శాంతించిందంటూ ఆమె తల్లితండ్రులు భావోద్వేగానికి లోనయ్యారు. గత పదిరోజులుగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నిందిస్తున్న వారి నోళ్లు ఒక్క దెబ్బతో మూతపడిపోయాయి. ఎన్‌కౌంటర్ నేపథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలే గాక దేశం మొత్తం పోలీసుల సాహసాన్ని కొనియాడుతున్నారు. ఎలాంటి ప్రగల్భాలు, ప్రకటనా పటోటాపాలు లేకుండా పోలీసులు వ్యవహరించిన తీరు ప్రశంసలందుకుంటున్నది. ప్రభుత్వ తీరుపై కూడా సోషల్ మీడియాలో జయజయధ్వానాలు చేస్తున్నారు నెటిజనులు.

అయితే.. ఒక సంఘటనలో నేరగాళ్ళను ఎన్‌కౌంటర్ చేసినంత మాత్రాన నేరాలు తగ్గిపోతాయా అని కొందరు అంటున్నారు. నిజమే.. ఇలాంటివి అప్పుడప్పుడు కాదు, నేరం జరిగిన ప్రతిసారి జరుగాలి. వరుసగా నాలుగైదు ఎన్‌కౌంటర్లు జరిగితే నేరగాళ్ల గుండెల్లో వణుకు పుడుతుంది. పోలీసులు నేరస్తుల పాలిట సింహస్వప్నంగా నిలుస్తారు. నేరాలు చెయ్యాలనే ఉబలాటం తగ్గిపోతుంది. బాధితులకు న్యాయం జరగటం ఆలస్యం అయినప్పుడు ప్రజలు కోరుకునే తరహా న్యాయం ఇలాగే ఉంటుంది. ఆ మధ్య వరంగల్‌లో తొమ్మిది నెలల పసికందును లైంగికదాడి చేసి హత్య చేసిన కీచకుడికి కింది కోర్టు ఉరిశిక్ష విధిస్తే 'అతడు వెనుకబడిన తరగతికి చెందినవాడు' అనే కారణంతో పైకోర్టు అతని ఉరిశిక్షను యావజ్జీవ శిక్షగా మార్చింది. ఇలాంటి తీర్పులను సున్నిత సమయాల్లో ప్రజలను జీర్ణం చేసుకోలేరు. న్యాయ వ్యవస్థపై కూడా నిందలు వేసే పరిస్థితి ఉంటుంది. ఈ నేపథ్యంలోంచే ప్రజలు పోలీసులు చేసే ఎన్‌కౌంటర్లను హర్షిస్తున్నారు. ఇది మంచి పరిణామమా కాదా అనేది కాలమే నిర్ణయిస్తుంది. ప్రస్తుతానికైతే దిశ హంతకులకు సరైన శిక్ష పడిందనేది ప్రజలంతా ఏకకంఠంతో చెబుతున్న మాట. పోలీస్ కమిషనర్ సజ్జనార్, ముఖ్యమంత్రి కేసీఆర్ పట్ల ప్రజల్లో, సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తుతున్న తీరు దిశ కేసులో నిందితులపై చర్యను సమర్థిస్తున్నది.

**తెలంగాణ పోలీసుల చర్యను దేశం మొత్తం ముక్తకంఠంతో ప్రశంసించిం ది. తెలంగాణ పోలీసులను చూసి యూపీ, ఢిల్లీ పోలీసులు నేర్చుకోవాల్సింది ఎంతో ఉన్నదని యూపీ మాజీ ముఖ్యమంత్రి మాయావతి తెలంగాణ పోలీసులను ప్రశంసలతో ముంచెత్తారు. దిశ ఆత్మ శాంతించిందం టూ ఆమె తల్లితండ్రులు భావోద్వేగానికి లోనయ్యారు. గత పదిరోజులుగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నిందిస్తున్న వారి నోళ్లు ఒక్క దెబ్బతో మూతపడిపోయాయి. ఎన్‌కౌంటర్ నేపథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలే గాక దేశం మొత్తం పోలీసుల సాహసాన్ని కొనియాడుతున్నారు.**

**(వ్యాసకర్త: రాజకీయ విశ్లేషకులు)**

Printed and Published by Damodar Rao Divakonda, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481,
Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: Katta Shekar Reddy. Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.

epaper.ntnews.com






## ఎవరేమన్నారు..



### తెలంగాణ పోలీసుల మార్గం ఆదర్శప్రాయం

ఉత్తరప్రదేశ్, ఢిల్లీ పోలీసులు తెలంగాణ పోలీసులను ఆదర్శంగా తీసుకోవాలి. యూపీలో మహిళలపై నేరాలు పెరిగిపోతున్నాయి. అయినా ప్రభుత్వం నిద్రపోతున్నది. నేరస్థులకు అతిథుల మాదిరిగా మర్యాదలు చేస్తున్నది. ప్రస్తుతం యూపీలో ఆటవిక పాలన నడుస్తున్నది.

**– మాయావతి, బీఎస్పీ అధినేత్రి**



### లాల్ ఖిల్లా నుంచి సెల్యూట్ చేస్తున్నా

హైదరాబాద్ పోలీసులు దేశానికి దారిచూపారు. వారిని త్వరలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో సత్కరించాలి. వారికి లాల్ ఖిల్లా నుంచి సెల్యూట్ చేస్తున్నా. నాటి నిర్భయ ఘటనలో ఢిల్లీ పోలీసులు ఇదే చర్య తీసుకొని ఉంటే దిశ దుర్ఘటన జరిగేదా?

**– అల్కా లాంబా, ఢిల్లీ కాంగ్రెస్ ఎమ్మెల్యే**



### దేశ ప్రజలకు చేకూరిన సాంత్వన

దేశ ప్రజలందరికి ఇప్పుడు సాంత్వన చేకూరింది. నిందితులు తాము చేసిన అకృత్యాలకు శిక్ష అనుభవించారు. దయ్యాలు చేసిన పాపాలకు తగిన శిక్ష పడింది. భయం ఉంటేనే నేరాలు తగ్గుతాయి. త్వరితగతిన న్యాయం జరిగినందుకు ఆనందంగా ఉంది.

**– శివరాజ్ సింగ్ చౌహాన్, మధ్యప్రదేశ్ మాజీ సీఎం**



### దిశకు న్యాయం జరిగింది

తెలంగాణ పోలీసులు ధైర్యంగా అడుగేశారు. దిశకు ఇప్పుడు అసలైన న్యాయం జరిగింది. న్యాయపరమైన అంశాలు ఉండటం సాధారణం. కానీ దేశ ప్రజలు మాత్రం సంతృప్తి చెందారు.

**– రామ్ దేవ్ బాబా, ఆధ్యాత్మికవేత్త**



### న్యాయవ్యవస్థ ద్వారా జరుగాలని భావించాం

దిశ కేసులో నిందితులకు మరణ శిక్ష పడాలని మేం కోరుకున్నాం. అయితే అది న్యాయవ్యవస్థ ద్వారానే జరుగాలని భావించాం. ఏ పరిస్థితుల్లో పోలీసులు ఎన్‌కౌంటర్ చేయాల్సి వచ్చిందో దర్యాప్తులో తేలుతుంది. **- జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రేఖాశర్మ**



### అరాచకశక్తులకు కనువిప్పు

దిశ నిందితుల ఎన్‌కౌంటర్ అరాచక శక్తులకు ఒక కనువిప్పు. లైంగిక దాడికి పాల్పడితే ఎన్‌కౌంటర్‌లో చనిపోతామేమోనన్న భయం ఉంటుంది. ఇక నుంచి నేరం చేసేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారు.

**– మహిళా హక్కుల కార్యకర్త తృప్తి దేశాయ్**

ఇది సరైన చర్యే. జరుగాల్సిందే జరిగింది.

**– జయాబచ్చన్, సమాజ్‌వాదీ ఎంపీ**



### నేను వ్యక్తిగతంగా ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకం

నేను వ్యక్తిగతంగా ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకం. హైదరాబాద్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌పై న్యాయవిచారణకు ఆదేశించారు. కాబట్టి నిజాలు త్వరలో తెలుస్తాయి. సత్వర న్యాయం జరగాలని ఎంపీలు డిమాండ్ చేస్తున్నారు. కసబ్ విషయంలో న్యాయపరంగా, నిబంధనల మేరకు ప్రవర్తించినప్పుడు వీరి (దిశ నిందితుల)విషయంలో ఎందుకలా జరుగకూడదు.

**– అసదుద్దీన్ ఒవైసీ, హైదరాబాద్ ఎంపీ**



### చట్టాలను సరిగా వినియోగిస్తున్నామా?

నాగరిక సమాజంలో ప్రతి పౌరుడి గౌరవానికి, జీవితానికి భద్రత కల్పించాలి. నిర్భయ ఘటన తర్వాత కఠిన చట్టాలను తీసుకొచ్చాం. మరి వాటిని సరిగా వినియోగిస్తున్నామా? చట్టాలను ఉల్లంఘించి నిందితులను చంపేయడం మహిళల భద్రతపై నెలకొన్న ప్రశ్నలకు సమాధానం కాబోదు. న్యాయమంటే ప్రతీకారం తీర్చుకోవడం కాదు.

**– సీతారాం ఏచూరి, సీపీఎం ప్రధాన కార్యదర్శి**

# సర్వత్రా హర్షం

- కిరాతకుల ఎన్‌కౌంటర్‌పై సర్వత్రా సంతోషం
- ‘దిశ’కు న్యాయం జరిగింది అంటూ నినాదాలు
- తెలంగాణ పోలీసులపై దేశవ్యాప్తంగా ప్రశంసలు
- స్వీట్లు పంచుకొని, పటాకులు కాల్చుకొని సంబురాలు




‘దిశ’ నిందితుల ఎన్‌కౌంటర్ నేపథ్యంలో గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో పటాకులు కాల్చుతూ, సైబరాబాద్ సీపీ సజ్జనార్ ఫొటోను ప్రదర్శిస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్న స్థానికులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ‘దిశ’పై పది రోజుల కిందట జరిగిన అకృత్యం దేశాన్ని కదిలించింది.. పశువైద్యురాలిపై నలుగురు మానవ మృగాలు సాగించిన రాక్షసత్వం ప్రతి ఒక్కరి గుండెను పిండేసింది. ఆడపిల్లల కుటుంబాల్లో వణుకు తెప్పించింది. అందుకే యావత్ భారతం స్పందించింది. ప్రజలు పెద్ద ఎత్తున రోడ్లమీదికి వచ్చారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు మౌన దీక్షలు, నిరసన ర్యాలీలు నిర్వహించారు. దిశకు న్యాయం జరుగాలంటే కిరాతకులను బహిరంగంగా ఉరి తీయాలని, నడి రోడ్డు మీద కొట్టి చంపేయాలని, కాల్చిపడేయాలని డిమాండ్ చేశారు. వారి ప్రార్థనలు ఫలించి నిందితుల పాపం పండింది. శుక్రవారం నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్‌తో భారతావని పులకించింది. దిశకు సత్వర న్యాయం జరిగిందంటూ యావత్ దేశం అభినందిస్తున్నది. తెలంగాణ పోలీసులపై ప్రశంసలు కురిపిస్తున్నది. ‘దిశ’ నిందితుల ఎన్‌కౌంటర్‌పై సామాన్యులు మొదలు ప్రముఖుల వరకు అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాధిత కుటుంబానికి సత్వర న్యాయం జరిగిందని చెప్తున్నారు.

**నినదించిన సోషల్ మీడియా**

దేశవ్యాప్తంగా ‘దిశ’ ఉద్యమం జరుగడంలో సోషల్‌మీడియా కీలకపాత్ర పోషించింది. శుక్రవారం నిందితుల ఎన్‌కౌంటర్‌తో నెటిజన్లు తెలంగాణ పోలీసులపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ ధైర్యవంతుడని, ఆడబిడ్డల జోలికి వెళ్తే ఇలాంటి దిక్కుమాలిన చావు తప్పదని భరోసా కల్పించారని ప్రశంసల వర్షం కురిపించారు. శుక్రవారం ట్విట్టర్‌లో టాప్ ఫైవ్ ట్రెండింగ్‌లో ‘హైదరాబాద్ పోలీస్’ హ్యాష్ ట్యాగ్ కూడా ఉండటం విశేషం. అంతేగాక టాప్ ఫైవ్ హ్యాష్ ట్యాగ్‌లన్నీ ‘దిశ’కు సంబంధించినవే కావటం గమనార్హం.

## ఒక తల్లికైనా న్యాయం దక్కింది

- ఎన్‌కౌంటర్ వార్త ఉపశమనం కలిగించింది
- నిర్భయ తల్లి ఆశాదేవి హర్షం
- తాము ఏడేండ్లుగా న్యాయపోరాటం చేస్తూనే ఉన్నామని ఆవేదన
- హైదరాబాద్ పోలీసులు ఆదర్శంగా నిలిచారని ప్రశంస



**న్యూఢిల్లీ/ఉన్నావ్, డిసెంబర్ 6:** తన బిడ్డకు జరిగిన అన్యాయాన్ని తలుచుకుంటూ ఏడేండ్లుగా నిత్యనరకం అనుభవిస్తున్న తనకు.. ‘దిశ’ కేసులోని నిందితులను ఎన్‌కౌంటర్ చేశారన్న వార్త కాస్త ఉపశమనం కలిగించిందని ‘నిర్భయ’ తల్లి ఆశాదేవి పేర్కొన్నారు. కనీసం ఒక్క తల్లికైనా సత్వర న్యాయం దక్కిందంటూ హర్షం వ్యక్తం చేశారు. తాము న్యాయం కోసం ఏడేండ్లుగా పోరాడుతూనే ఉన్నామని గుర్తుచేశారు. శుక్రవారం జరిగిన ‘దిశ’ నిందితుల ఎన్‌కౌంటర్‌పై ఆశాదేవి స్పందించారు. ‘ఈ ఘటనతో తమ బిడ్డకు న్యాయం జరిగిందని దిశ తల్లిదండ్రులు భావిస్తుండొచ్చు. అదేసమయంలో ఇలాంటి నేరాలు చేయాలనుకునేవారిలో ఒకరకమైన భయం పుట్టింది’ అని పేర్కొన్నారు. హైదరాబాద్ పోలీసులు ఎలా ఆదర్శంగా నిలిచారో ఢిల్లీ పోలీసులు, ప్రభుత్వం, కోర్టు గమనించాలని సూచించారు. నిర్భయ హంతకులకు కూడా త్వరగా ఉరిశిక్షను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని, న్యాయవ్యవస్థను డిమాండ్ చేశారు. ‘దిశ నిందితుల ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఉన్నతాధికారులను కోరుతున్నా. అప్పుడప్పుడు ఇలా నిబంధనలను ఉల్లంఘించి నేరస్థులను కఠినంగా శిక్షిస్తేనే సమాజంలో మంచి మార్పును చూడగలం’ అని ఆశాదేవి పేర్కొన్నారు. నిర్భయ తండ్రి మాట్లాడుతూ.. ‘దిశ కుటుంబం బాధను మేము అర్థం చేసుకోగలం. కనీసం వారికైనా సత్వర న్యాయం దక్కింది. మాలాగా న్యాయం కోసం ఏడేండ్లపాటు పోరాడాల్సిన అవసరం తప్పింది’ అని వ్యాఖ్యానించారు. నిర్భయ తాత మాట్లాడుతూ మహిళలపై నేరాలకు పాల్పడేవారికి ఇలాంటి ఎన్‌కౌంటర్‌లు గట్టి సందేశం ఇస్తాయన్నారు. హైదరాబాద్ పోలీసులను అభినందించారు. చట్టంలోని లోపాలను ఆసరాగా చేసుకొని రేపిస్టులు తప్పించుకుంటున్నారని, ఇలాంటి ఎన్‌కౌంటర్లు వారికి సమాధానం ఇస్తాయని అభిప్రాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్‌లోనూ పోలీసులు ఇలాగే ధైర్యాన్ని ప్రదర్శించి ఉంటే లైంగికదాడి బాధితురాలికి నిందితులు గురువారం నిప్పుపెట్టేవారు కాదన్నారు.

## 30 శాతం మంది నిందితులకే శిక్షలు

### కోర్టుల వరకు వెళ్లని 70 శాతం లైంగిక దాడి కేసులు

**న్యూఢిల్లీ:** దిశ హంతకుల ఎన్‌కౌంటర్ ఘటన పట్ల దేశవ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ పోలీసులను హీరోలుగా పొగుడుతున్నారు. అయితే దీని వెనుక పలు కారణాలు ఉన్నాయని కొందరు విశ్లేషిస్తున్నారు. జాతీయ నేర రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) తాజా నివేదిక ప్రకారం లైంగిక దాడి కేసుల్లో చాలా తక్కువ మందికే శిక్షలు పడుతున్నాయి. 2017 గణాంకాల ప్రకారం ఈ కేసుల్లో దోషులుగా తేలినవారు కేవలం 32.2 శాతం మాత్రమే. 1,46,201 లైంగిక దాడి కేసులపై కోర్టులు విచారణ జరుపగా 5,822 మందిని మాత్రమే దోషులుగా నిర్ధారించారు. మరోవైపు చార్జిషీటు నమోదు రేటు గణనీయంగా తగ్గుతున్నది. 2013లో 95.4 శాతం ఉండగా 2017లో 86.6 శాతం నమోదైంది. అంటే సుమారు 70 శాతం లైంగిక దాడి కేసులు కోర్టుల వరకు వెల్లడం లేదని దీని ద్వారా తెలుస్తున్నది. మరోవైపు కేసుల దర్యాప్తు, విచారణ ఏండ్లపాటు సాగడంపట్ల బాధితులు విసిగిపోతున్నారు. అందుకే సత్వర న్యాయం కోసం నిందితులను ఎన్‌కౌంటర్ చేయాలని బాధిత కుటుంబాలతోపాటు ప్రజలు డిమాండ్ చేస్తున్నారని విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్, న్యాయ వ్యవస్థల్లో మార్పులు అవసరమని వారు అభిప్రాయపడుతున్నారు.

## ‘పోక్సో’ దోషులకు క్షమాభిక్ష వద్దు

- అలాంటి వాళ్లు దరఖాస్తు చేసుకునే హక్కును తొలిగించాలి
- మహిళలను గౌరవించేలా యువకులను తయారు చేద్దాం
- రాష్ట్రపతి కోవింద్ పిలుపు

**మౌంట్ అబూ (రాజస్థాన్), డిసెంబర్ 6:** దేశంలో మహిళలపై రోజురోజుకు పెరిగిపోతున్న లైంగికదాడులు, హత్యల ఉదంతాలపై రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా నిందితుడు ‘లైంగికదాడుల నుంచి బాలల రక్షణ’ (పోక్సో) చట్టం కింద దోషిగా తేలితే అతడికి క్షమాభిక్ష కోసం రాష్ట్రపతికి దరఖాస్తు చేసుకునే హక్కును తొలిగించాలని సూచించారు. ఈ మేరకు పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని, రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. ఇటీవల హైదరాబాద్‌లో ‘దిశ’పై జరిగిన లైంగికదాడి, హత్య.. ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో లైంగికదాడి బాధితురాలికి నిప్పుపెట్టిన ఘటనలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం రాజస్థాన్‌లోని సిరోహి జిల్లాలో ఉన్న అబూ రోడ్డులో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ‘మన కూతుళ్లు, సోదరీమణులు అయిన మహిళలపై మానవ మృగాలు జరుపుతున్న లైంగికదాడులు దేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయడమే కాకుండా ఆలోచనలో పడేశాయి. మహిళలను గౌరవించేలా యువకులను తయారు చేసే దిశగా తల్లిదండ్రులు, పౌరులు, నేను ఇలా అందరం కృషి చేయాలి’ అని రాష్ట్రపతి సూచించారు. ‘లైంగికదాడుల్లో శిక్ష పడిన దోషులు క్షమాభిక్ష కోరుతూ నాకు దరఖాస్తు చేసుకునే హక్కును రాజ్యాంగం కల్పించింది. అయితే ఈ హక్కును పునఃపరిశీలించాల్సిన అవసరం ఉన్నది. ముఖ్యంగా పోక్సో చట్టం కింద శిక్ష పడిన దోషులు క్షమాభిక్ష ప్రసాదించమని దరఖాస్తు చేసుకునే హక్కును తొలిగించాలి’ అని కోవింద్ పేర్కొన్నారు.

**‘నిర్భయ’ దోషికి క్షమాభిక్ష వద్దు: కేంద్రం**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నిర్భయ లైంగికదాడి, హత్య కేసులో దోషుల్లో ఒకడైన వినయ్ శర్మకు క్షమాభిక్ష ప్రసాదించవద్దని కేంద్రం రాష్ట్రపతి కోవింద్‌ను కోరింది.

### ఉన్నావ్ బాధితురాలి మృతి

**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ దవాఖానలో చికిత్స పొందుతున్న ఉన్నావ్ బాధితురాలు శుక్రవారం కన్నుమూశారు. 90 శాతం కాలిన గాయాలతో దవాఖానలో చేరిన బాధితురాలు.. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి 11:40 గంటలకు మరణించినట్టు డాక్టర్లు తెలిపారు. మరోవైపు ఈ కేసు దర్యాప్తునకు యూపీ ప్రభుత్వం ఉన్నావ్ ఏఎస్పీ వినోద్ పాండే సారథ్యంలో ఐదుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. సిట్ నివేదికను సమర్పించడానికి నిర్దిష్ట గడువు పెట్టారా? లేదా? అన్న సంగతి వెల్లడి కాలేదు.

# ప్రగతిపథంలో తెలంగాణ

- స్పష్టంచేసిన ఇండియాటుడే ఎస్‌వోఎస్ సర్వే
- మెరుగైన పాలన, ఆర్థిక వృద్ధిలో ఉత్తమ స్థానం




**న్యూఢిల్లీ:** తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన పాలన అందిస్తూ, అభివృద్ధి పథంలో సాగుతున్నదని ప్రముఖ మీడియా సంస్థ ఇండియా టుడే సంస్థ నిర్ధారించింది. సంస్థ ఇటీవల ‘స్టేట్ ఆఫ్ ది స్టేట్స్(ఎస్‌వోఎస్)-2019’ పేరుతో నిర్వహించిన సర్వేలో ఆర్థిక, పాలనా విభాగాల్లో తెలంగాణ ఉత్తమ స్థానంలో నిలిచింది. సర్వేలో భాగంగా 35వేల చదరపు కి.మీ కన్నా ఎక్కువ వైశాల్యం, 50 లక్షలకుపైగా జనాభా కలిగిన రాష్ట్రాలను ‘పెద్ద రాష్ట్రాలు’గా, మిగతావాటిని ‘చిన్న రాష్ట్రాలు’గా విభజించింది. ఆయా రాష్ట్రాలు విడుదల చేసిన నివేదికలు, జాతీయ స్థాయిలోని సంస్థల వద్ద ఉన్న పత్రాలు, ఆయా సంస్థలకు రాష్ట్రాలపై ఉన్న అభిప్రాయాలు, ఇచ్చిన ర్యాంకులు తదితర అంశాలను సమగ్రంగా విశ్లేషించి ఈ నివేదిక రూపొందించినట్టు ఇండియా టుడే తెలిపింది. ఆర్థిక, మౌలిక, విద్య, వైద్యం, పాలన వంటి 12 విభాగాల్లో సర్వే చేసి నివేదిక విడుదల చేసింది. ఒక్కో విభాగంలో ఉత్తమ రాష్ట్రం, పనితీరులో అనూహ్య మార్పు (మోస్ట్ ఇంప్రూవ్డ్) కనిపించిన రాష్ట్రం పేరును ప్రకటించింది. ఒక రాష్ట్రం పనితీరు గత ఐదేండ్లలో అనూహ్య రీతిలో మెరుగుపడితే మోస్ట్ ఇంప్రూవ్డ్ స్టేట్‌గా పరిగణించారు. ఆర్థిక విభాగంలో పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో నిలిచి సత్తా చాటింది. గుజరాత్ ఉత్తమ రాష్ట్రంగా నిలిచింది. గత ఏడాది ఇదే విభాగంలో తెలంగాణ ఆరోస్థానంలో ఉండగా.. ఈ సారి ఏకంగా నాలుగు స్థానాలు పైకి ఎగబాకింది. తలసరి ఆదాయం, దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నవారి సంఖ్య, జీఎస్‌డీపీ, వినియోగదారుల ధరల సూచీ, నిరుద్యోగిత శాతం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని ర్యాంకులు ఇచ్చారు. పాలనను మెరుగుపరుచుకునే అంశంలో తెలంగాణ వరుసగా రెండో ఏడాది ‘మోస్ట్ ఇంప్రూవ్డ్ స్టేట్’గా నిలిచింది. పంచాయతీల్లో మహిళల సంఖ్య, ఆర్థిక సంస్కరణల ప్రణాళిక అమలు, డిజిటల్ ఇండియా అమలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు.

# నిత్యానంద ఎక్కడ?

- ఆశ్రయం కల్పించాలన్న విజ్ఞప్తిని తిరస్కరించామన్న ఈక్వెడార్
- నిత్యానంద మారిషస్‌కు చేరినట్టు అనుమానిస్తున్న అధికారులు

**న్యూఢిల్లీ:** లైంగిక దాడుల ఆరోపణలతో దేశం నుంచి పారిపోయిన నిత్యానంద ప్రస్తుతం ఎక్కడ ఉన్నాడన్నది అంతుబట్టడం లేదు. ఈక్వెడార్ సమీపంలోని ఓ దీవిని కొనుగోలు చేశానని, కైలాస పేరుతో హిందూ దేశాన్ని ఏర్పాటు చేయబోతున్నానని ఆ వెబ్‌సైట్‌లో రాసినవన్నీ ఇవన్నీ తప్పుడు కథనాలేనని తెలుస్తున్నది. నిత్యానంద రాజకీయ ఆశ్రయం కోరగా తిరస్కరించామని ఈక్వెడార్ వెల్లడించింది. దీవి కొనుగోలుకు తాము సహకరించ లేదని, కైలాస దేశం ఏర్పాటు అవాస్తమని ఢిల్లీలోని ఈక్వెడార్ రాయబార కార్యాలయం వెల్లడించింది. నిత్యానంద ప్రస్తుతం తమ దేశంలో లేడని, హైతీ వైపు ప్రయాణిస్తున్నట్లు భావిస్తున్నామని ఈక్వెడార్ తెలిపింది.

**మారిషస్‌లో నిత్యానంద?**

నిత్యానంద మారిషస్‌కు చేరి ఉంటాడని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భారత్‌కు సమీప ద్వీప దేశమైన మారిషస్ హై కమిషనర్ జగదీశ్వర్, నిత్యానంద మధ్య అనుబంధం ఉన్నట్లు తెలుస్తున్నది. మారిషస్‌లో నిత్యానంద గురుకుల్, నిత్యానంద యూనివర్సిటీ ఏర్పాటుకు 2017లో నిత్యానందకు, ఆ దేశం మధ్య ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా జగదీశ్వర్.. నిత్యానంద కాళ్లమొక్కారు. ఈ ఆశ్రయం కోసం నిత్యానంద మారిషస్‌కు చేరి ఉంటాడని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

**‘కైలాస’ సులువు కాదు: విదేశాంగ శాఖ**

కొత్త దేశం ఏర్పాటుచేయడం కైలాస వెబ్‌సైట్ రూపొందించినంత సులువు కాదని విదేశాంగ శాఖ అధికారప్రతినిధి రవీశ్‌కుమార్ అన్నారు. నిత్యానందపై కేసులున్న నేపథ్యంలో ఆయన పాసుపోర్టును రెన్యువల్ కాకుండా.. రద్దు చేసినట్టు చెప్పారు. ఆయన ఎక్కడ ఉన్నాడో తెలిస్తే భారత్‌కు రప్పించేందుకు ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు.

## మెడికల్ సీట్ల స్కాంలో హైకోర్టు జడ్జిపై సీబీఐ కేసు

**న్యూఢిల్లీ:** ఓ ప్రైవేట్ మెడికల్ కళాశాలకు అనుకూలంగా వ్యవహరించారని పేర్కొంటూ అలహాబాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ ఎస్‌ఎన్ శుక్లాపై సీబీఐ కేసు నమోదుచేసింది. లక్నోలోని ఆయన నివాసంలో సోదాలు జరిపామని ఆ సంస్థ అధికారులు తెలిపారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీ అడ్మిషన్లలో అవకతవకలు జరిగాయని సీబీఐ ఆరోపిస్తున్నది.

## అమెరికాలో మళ్లీ కాల్పులు

**పెన్‌సాకొలా:** అమెరికా మరోసారి ఉలిక్కి పడింది. ఫ్లోరిడాలోని నౌకాదళ స్థావరానికి చెందిన పెన్‌సాకొలా పాఠశాల తరగతి గదిలోకి శుక్రవారం ఓ సాయుధుడు ప్రవేశించి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో సదరు సాయుధుడితోపాటు నలుగురు మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి.


**తెలంగాణ రాష్ట్రంలో రబీ 2019-20 ఋతువులో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పి.ఎమ్.ఎఫ్.బి.వై.) మరియు పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్.డబ్ల్యు.బి.సి.ఐ.ఎస్.) అమలు**

IFFCO-TOKIO GENERAL INSURANCE Muskurate Raho

**తెలంగాణ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల సహకారంతో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పి.ఎమ్.ఎఫ్.బి.వై.) - రబీ 2019-20**
**UIN: IRDAN106RP0001V01201617**
**మరియు పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్.డబ్ల్యు.బి.సి.ఐ.ఎస్.)- రబీ 2019-20**
**UIN: IRDAN106RP0009V01201718**

**బీమా చేయుటకు అర్హులైన రైతులు:** అన్ని రకాల రైతులు ( భూమి హక్కుదారు / భాగస్వామ్య / కౌలు )

**అర్హత: తప్పనిసరి:** బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల నుంచి వారు మంజూరు చేసిన ఋణ పరిమితికి అనుగుణంగా రబీ 2019వ సంవత్సరంలో ఆయా గ్రామము/ మండలంలో గల ఎంపిక చేసిన పంటలకు ఋణాలు తీసుకొను రైతులు.

**ఐచ్ఛికంగా:** ఋణాలు పొందని రైతులు కూడా స్వచ్ఛందంగా ప్రతిపాదన పత్రాన్ని మరియు అవసరమైన ఇతర పత్రాలను జత చేస్తూ ప్రీమియం మొత్తాన్ని దగ్గరలో గల వాణిజ్య బ్యాంకులలో / జిల్లా కేంద్ర సహకార బ్యాంకులలో/ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలో/ కామన్ సర్వీస్ సెంటర్ **(CSC)** / ఇఫ్కో టోకియో లేదా ఆన్‌లైన్ ద్వారా **www.pmfby.gov.in** చెల్లిస్తూ ఈ పథకంలో చేరవచ్చును.

**బీమా చేయబడు మొత్తము మరియు ప్రీమియం వివరాలు హెక్టారుకు**

| ఎంపికైన పంట | ఎంపిక చేసిన జిల్లాలు |
|---|---|
| వరి | కొమరంభీమ్ (ఆసిఫాబాద్), మంచిర్యాల్, జగిత్యాల్, పెద్దపల్లి, జయశంకర భూపాలపల్లి, ములుగు, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట్, జనగాం |
| మొక్కజొన్న | ఆదిలాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర భూపాలపల్లి, ములుగు, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట్,జనగాం |
| వేరుశనగ | జగిత్యాల్, ములుగు, కరీంనగర్, సిద్ధిపేట్, జనగాం |
| జొన్న | ఆదిలాబాద్, కొమరంభీమ్ (ఆసిఫాబాద్) |
| శనగలు | ఆదిలాబాద్, సిద్ధిపేట్, కొమరంభీమ్ (ఆసిఫాబాద్) |
| పెసర | జగిత్యాల్, ములుగు, |
| మినుము | జగిత్యాల్ |
| సన్‌ఫ్లవర్ | సిద్ధిపేట్ |
| నువ్వులు | జగిత్యాల్ |
| పండు మిర్చి | ములుగు |

**బీమా చేయబడు మొత్తము మరియు ప్రీమియం వివరాలు హెక్టారుకు**

| ఎంపికైన పంట | ఎంపిక చేసిన జిల్లాలు |
|---|---|
| మామిడి | ఆదిలాబాద్, కొమరంభీమ్ (ఆసిఫాబాద్), మంచిర్యాల్, జగిత్యాల్, పెద్దపల్లి,, జయశంకర భూపాలపల్లి, ములుగు, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట, జనగాం, |
| మామిడి (వడగళ్ళ వాన) | ఆదిలాబాద్, కొమరంభీమ్ (ఆసిఫాబాద్), మంచిర్యాల్, జగిత్యాల్, పెద్దపల్లి, జయశంకర భూపాలపల్లి, ములుగు, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట, జనగాం, |
| టమాటో | ఆదిలాబాద్ |

**ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పి.ఎమ్.ఎఫ్.బి.వై.) ముఖ్యోద్దేశాలు:** ఈ పథకం క్రింద బీమా చేసిన వారికి ఆయా ఎంపిక చేసిన బీమా యూనిట్ (గ్రామము/మండలం) లో ప్రకృతి వైపరీత్యాల వలన మరియు ఇతర పేర్కొనబడిన ప్రమాదాల వలన పంట నష్టం సంభవించిన యెడల పాలసీలో పొందుపరిచిన నిబంధనలు మరియు పరిస్థితులకు అనుగుణంగా పరిహారం చెల్లించబడుతుంది.

**పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్.డబ్ల్యు.బి.సి.ఐ.ఎస్.) ముఖ్యోద్దేశాలు:** ఈ పథకం క్రింద బీమా చేసిన వారికి పంట నష్టం జరిగినపుడు (మండల వారీగా) రైతులకు పరిహారం చెల్లించుటలో వాతావరణ పరామితులను పంట దిగుబడులను ప్రత్యామ్నాయంగా (ప్రోక్సీ ఇండికేటర్స్) భావించబడుతున్న పంట నష్టాలకు ఉపయోగిస్తుంది. ఈ పథకం క్రింద చెల్లింపు విధి విధానాల నియమావళి అనగా - టర్మ్-షీట్స్, భావించబడిన పంట నష్టాల మేరకు నిర్దిష్ట కాలానికి, వాస్తవ వాతావరణ సమాచారాన్ని పంటకు అనువైన వాతావరణ ట్రిగ్గర్స్‌తో పోల్చి తయారు చేస్తారు.

**బీమా చేయించుకోవటం ఎక్కడ మరియు ఎలా:** దగ్గరలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోగానీ, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు / ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు / వాణిజ్య బ్యాంకు / కామన్ సర్వీస్ సెంటర్ **(CSC)** / ఇఫ్కో టోకియో లేదా ఆన్‌లైన్ ద్వారా **www.pmfby.gov.in**

**రైతుల నుండి ప్రీమియం సేకరణకు ఆఖరు తేదీ:**

| పంటల పేర్లు | ఆఖరి తేది |
|---|---|
| శనగలు, టమాటో | 30.11.2019 |
| మొక్కజొన్న | 15.12.2019 |
| వరి,సన్‌ఫ్లవర్, జొన్న, వేరుశనగ, పండుమిర్చి, నువ్వులు, మినుము, పెసర,మామిడి,మామిడి (వడగళ్ళ వాన) | 31.12.2019 |

★ పంటల బీమా గురించి అధిక సమాచారం కొరకు దయచేసి కేంద్ర ప్రభుత్వము యొక్క వెబ్ పోర్టల్ **www.pmfby.gov.in** ను సంప్రదించగలరు.
★ బీమా అనేది అభ్యర్థనకు సంబంధించిన విషయం.
★ నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి.
★ ప్రమాద కారకాలు, నిబంధనలు మరియు షరతులు గురించి, అధిక వివరాల కొరకు అమ్మకం ముక్తాయింపు ముందు దయచేసి అమ్మకాలు కరపత్రాన్ని జాగ్రత్తగా చదవగలరు.
★ ఏదైనా వివాదం వున్న యెడల అంతిమంగా ఆంగ్ల అనువాదం వర్తిస్తుంది.

అధిక సమాచారం కొరకు కార్యాలయ చిరునామా:
కార్పొరేట్ కార్యాలయం : ఇఫ్కో టవర్ 2, ప్లాట్ నెం. 3,సెక్టారు-29, గుర్‌గావ్ (హర్యానా)-122001.
కాల్ సెంటర్ : 1800-103-5490 (టోల్‌ఫ్రీ నెం) లేదా 0124-4285499. వెబ్‌సైట్: www.iffcotokio.co.in
IRDAI Regd.No.106 CIN:U74899DL2000PLC107621 UAN:ITGI/19-20/InsAdvt/Rural-38








చటాన్‌పల్లి వంతెనపై నుంచి వెళ్తున్న బస్సులో నుంచి పోలీసులను అభినందిస్తున్న విద్యార్థినులు. (ఇన్‌సెట్) నిజామాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించి స్వీట్లు తినిపించుకుంటున్న కేర్ డిగ్రీ కళాశాల విద్యార్థినులు





శుక్రవారం దిశ నిందితుల ఎన్‌కౌంటర్ ప్రాంతమైన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ సమీపంలోని చటాన్‌పల్లి వంతెన వద్ద పోలీసులపై పూల వర్షం కురిపిస్తున్న స్థానికులు



రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ సమీపంలోని చటాన్‌పల్లి వంతెన కింద నిందితులు దిశను దహనం చేసిన చోట గులాబీ పూలు వేసి నివాళులర్పిస్తున్న స్థానికులు

## ఎన్‌కౌంటర్‌పై ఎవరేమన్నారు..



**దిశ** ఘటనపై సీఎం కేసీఆర్ మౌనంగా ఉన్నారంటే ఉగ్రరూపం చూపబోతున్నారని అర్థం. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి నిర్ణయం తీసుకున్నారు. పరామర్శించారా లేదా అన్నవారే ఇప్పుడు సీఎం కేసీఆర్‌కు జేజేలు కొడుతున్నారు. సంక్షేమ పథకాలే కాదు, మహిళా రక్షణలో తెలంగాణ ప్రభుత్వం ప్రథమస్థానంలో నిలిచింది. **– మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**



**దిశ** ఆత్మకు శాంతి చేకూరింది. మొదటిసారి నేను ఎందుకు పోలీస్ కాలేకపోయానా అని బాధపడుతున్నా. ఈ ఎన్‌కౌంటర్ ఘటన ద్వారా దేశానికే రాష్ట్రం ఓ రోల్‌మోడల్‌గా నిలుస్తున్నది. ఆడపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే, కండ్లు పీకి చూపిస్తాం అని సీఎం కేసీఆర్ ఒకప్పుడు చెప్పిన మాటలు తూటాల్లాగా ఇప్పుడు నెరవేరుతున్నాయని అర్థమవుతుంది. **– మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



**దిశ** నిందితుల ఎన్‌కౌంటర్‌తో యావత్తు దేశం హర్షిస్తున్నది. ఆత్మరక్షణ కోసం పోలీసులు తీసుకున్న చర్య హర్షణీయం. దిశ విషయంపై పార్లమెంటులో ప్రసంగించే సమయంలో తెలంగాణ పోలీసుల కృషిని గుర్తుచేశా. దేశంలో తెలంగాణ పోలీసులు నంబర్‌వన్ అని మరోసారి రుజువుచేశారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ తీరును ప్రతి ఒక్కరు ప్రశంసిస్తుండటం సంతోషం. **– ఎంపీ నామా నాగేశ్వరరావు**



**దిశ** నిందితులను ఎన్‌కౌంటర్ చేయడం సమర్థనీయమే. ఈ ఎన్‌కౌంటర్‌ను సీపీఐ సమర్థిస్తున్నది. దిశపై జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఇలాంటి శిక్షలు వేయాల్సిందే. నిందితులపై కనికరం చూపాల్సిన అవసరం లేదు. **–సీపీఐ నేత నారాయణ**



శంషాబాద్‌లోని నక్షత్ర కాలనీలో దిశ ఇంటి వద్ద కాలనీవాసుల క్యాండిల్ ర్యాలీలో 'దేశ్ కా జిమ్మేదార్ .. తెలంగాణ జనహృదయ నేత కేసీఆర్' అంటూ ప్లకార్డు ప్రదర్శిస్తున్న దృశ్యం.



**దిశ** నిందితుల ఎన్‌కౌంటర్‌ను సమర్థిస్తున్నాను. సత్వర చర్యలు తీసుకున్న పోలీసులకు కృతజ్ఞతలు చెప్తున్న. సెల్యూట్ టు సజ్జనార్. ఎన్‌కౌంటర్ వివరాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలని కోరుతున్న. ఇవి చూశాక.. మహిళలపై దాడులకు పాల్పడాలని ఆలోచన వచ్చేవారి గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి. **– ఎమ్మెల్యే సీతక్క**



**దేశవ్యాప్తంగా** సంచలనం సృష్టించిన దిశ కేసులో నిందితులను ఎన్‌కౌంటర్ చేయడం శుభపరిణామం. మహిళలపై ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడినవారికి ఈ విధంగానే శిక్ష వేయాలి. దిశ నిందితులను ఎన్‌కౌంటర్ చేసినందుకు పోలీసులకు హ్యాట్సాఫ్ చెప్తున్నా. తెలంగాణ పోలీసులను చూసి ప్రతిఒక్కరూ నేర్చుకోవాలి. **–బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్**



**దిశ** ఘటన దేశవ్యాప్తంగా ప్రజలను ఆగ్రహావేశాలకు గురిచేసింది. దోషులకు శిక్ష పడాల్సిందే. ఇలాంటి ఘటనల్లో నిందితులపై కనికరం చూపాల్సిన అవసరంలేదు. వరంగల్ జిల్లాలో యువతి మీద దాడి ఘటనపై కూడా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలి. **– సీపీఐ కార్యదర్శి చాడ**



**మహిళల** భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నది. సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హింసను అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నది. పిల్లలకు తల్లిదండ్రులు చదువుతోపాటు సంస్కారం నేర్పించాలి. **– తుల ఉమ, టీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి**



షాద్‌నగర్ సమీపంలోని చటాన్‌పల్లి వంతెన వద్ద ఎన్‌కౌంటర్ ప్రాంతంలో పోలీసులు జిందాబాద్, కేసీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తున్న స్థానికులు

# నరరాక్షసుల ఎన్‌కౌంటర్



చటాన్‌పల్లి ఎన్‌కౌంటర్‌లో మరణించిన నిందితుల మృతదేహాలను తరలిస్తున్న పోలీసులు

మొదటిపేజీ తరువాయి...

మరికొన్ని కీలక ఆధారాలు సేకరించారు. వాటిని పరీక్షల నిమిత్తం ఫోరెన్సిక్ లాబొరేటరీకి పంపారు. దర్యాప్తులో బాధితురాలి సెల్‌ఫోన్, ఇతర వస్తువులపై ఆరాతీయగా, దిశను దహనంచేసిన ప్రదేశంలోనే పాతిపెట్టినట్టు పోలీసులకు నిందితులు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు క్రైమ్‌సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం నలుగురు నిందితులనూ తీసుకొని శుక్రవారం తెల్లవారుజామున పదిమంది పోలీసులు చటాన్‌పల్లి బ్రిడ్జి వద్దకు వెళ్లారు. అక్కడికి వెళ్లిన తర్వాత బాధితురాలి సెల్‌ఫోన్ ఎక్కడ దాచారో చూపే నెపంతో పోలీసులను అటు ఇటు తిప్పారు. ఒక సమయంలో పోలీసుల నుంచి తుపాకులు లాక్కొని కాల్పులు జరిపారు. దీంతో పోలీసులు జరిపిన ఎదురుకాల్పుల్లో హతమయ్యారు. దాదాపు అరగంటపాటు కాల్పులు కొనసాగాయి. చటాన్‌పల్లి బైపాస్‌రోడ్డు సమీపంలో సామల సత్యం అనే వ్యక్తి వ్యవసాయ పొలంలో ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకున్నది. దిశను దహనంచేసిన స్థలంనుంచి సుమారు 500 మీటర్ల దూరంలో సామల సత్యం పొలం ఉన్నది. గత నెల 28న దిశ మంటల్లో దహనం అవుతున్న విషయాన్ని మొదటిసారి చూసి పోలీసులకు సమాచారం ఇచ్చింది కూడా సామల సత్యమే కావడం విశేషం. ఘటనా స్థలంలో పంచనామా అనంతరం నాలుగు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్‌నగర్‌లోని సర్కారు దవాఖానకు తరలించారు.

**తెలంగాణ పోలీస్‌పై సర్వత్రా ప్రశంసలు**

దిశ ఘటన జరిగిన సరిగ్గా పదిరోజుల్లోనే నిందితులు పోలీస్ ఎదురుకాల్పుల్లో మృతిచెందడంపై అన్నివర్గాలనుంచి హర్షం వ్యక్తమవుతున్నది. ఈ నెల 27 రాత్రి కేసు నమోదైన నాటి నుంచి దర్యాప్తును సవాలుగా తీసుకున్న తెలంగాణ పోలీసులు.. 24 గంటల్లోనే నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. అదేవేగంతో దర్యాప్తు కొనసాగించారు. ఈ క్రమంలోనే క్రైమ్ సీన్ రీకన్‌స్ట్రక్షన్ సందర్భంగా జరిగిన ఎదురుకాల్పుల్లో నిందితులను మట్టుబెట్టారు. ఈ ఎన్‌కౌంటర్‌పై రాజకీయ, సినీ, ఇతర అన్నివర్గాలవారు హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తున్నారు.

**దిశ దహనస్థలం వద్ద నివాళులు**

చటాన్‌పల్లి బైపాస్ రోడ్డు వంతెన కింద దిశను దహనంచేసిన స్థలం వద్ద పలువురు శుక్రవారం పూలువేసి నివాళులు అర్పించారు. స్థానిక ఎమ్మెల్యే వై అంజయ్యయాదవ్‌తోపాటు మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్, టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి అందె బాబయ్య, నాయకులు వంకాయల నారాయణరెడ్డి, యువసత్తా అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్, పలువురు న్యాయవాదులు, హైదరాబాద్‌కు చెందిన పలువురు మహిళలు, యువకులు పుష్పాంజలి ఘటించారు.

**దిశ ఘటన చాలా బాధాకరం**

దిశ హత్య ఘటన చాలా బాధాకరమని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, షాద్‌నగర్ ఎమ్మెల్యే వై అంజయ్యయాదవ్ అన్నారు. దిశ నిందితుల ఎన్‌కౌంటర్ విషయం తెలుసుకుని వారిద్దరూ ఘటనాస్థలానికి వచ్చారు. దిశ కేసు ఛేదించడంలో పోలీసులు ఉత్తమ ప్రతిభ చూపారని కొనియాడారు. దిశ తరహా ఘటనలు పునరావృతంకాకుండా న్యాయవ్యవస్థ మరిన్ని బలమైన చట్టాలను తేవాల్సిన అవసరం ఉన్నదన్నారు. మహిళలకు, యువతులకు ఎలాంటి ఆపద వచ్చినా 100కు సమాచారం ఇచ్చి, పోలీసుల సహాయం కోరాలని సూచించారు. మహిళలకు పోలీసులు రక్షణగా ఉంటారని చెప్పారు.

### రీ కన్‌స్ట్రక్షన్ అంటే..?

**దిశ** హంతకుల ఎన్‌కౌంటర్ నేపథ్యంలో 'రీ కన్‌స్ట్రక్షన్' అనే పదం అందరి నోళ్లలో నానుతున్నది. రీ కన్‌స్ట్రక్షన్ అంటే ఏమిటి? ఈ తతంగంలో పోలీసులు ఏం చేస్తారు? అనేది ఆసక్తికరంగా మారింది. దీనిపై మాజీ పోలీస్ అధికారులను సంప్రదించినప్పుడు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఒక నేరానికి సంబంధించి ప్రారంభంనుంచి తుదివరకు జరిగిన ఘటనల సమాహారాన్ని అదేప్రాంతంలో ప్రత్యక్షంగా మరోసారి ఆవిష్కరించడాన్నే రీకన్‌స్ట్రక్షన్. రీకన్‌స్ట్రక్షన్‌లో ఆధునిక సాంకేతికత సాయంతో మరిన్ని ఆధారాలు, సాక్ష్యాలు సేకరిస్తారు. దిశ విషయానికి వస్తే.. ఆమె టోల్‌ప్లాజా వద్ద బైక్‌ను నిలుపుతుండగా నిందితుల్లో మొదట చూసిందెవరు? అఘాయిత్యానికి పాల్పడాలనే దురాలోచన చేసిందెవరు? అప్పుడు వారి మానసికస్థితి ఎలా ఉన్నది? నలుగురిలో ఎవరైనా వ్యతిరేకించారా.. లేదా? దిశ ఆ స్థలానికి తిరిగొచ్చిన తర్వాత ముందుగా ఆమెతో ఎవరు మాట్లాడారు? ఏ భాషలో మాట్లాడారు? బైక్ పంక్చర్ చేయాలనే ఆలోచన ఎవరిది? పంక్చర్ చేసింది ఎవరు? పంక్చర్ చేయిస్తానని నమ్మబలికి బైక్‌ను తీసుకెళ్లిందెవరు? బైక్‌లో గాలి మాత్రమే నింపి పంక్చర్ చేయించినట్టు నాటకమాడింది ఎవరు? మొదట ఆమెను ఎవరు రోడ్డు పక్కకు లాక్కెళ్లారు? చేతులు, కాళ్లు ఎవరు పట్టుకున్నారు? ఆమె నోట్లో మద్యం పోసిందెవరు? మొదట లైంగికదాడికి ఒడిగట్టింది ఎవరు? చంపిందెవరు? మృతదేహాన్ని లారీలో ఎక్కించి, దాదాపు 25 కిలోమీటర్ల మేర ప్రయాణించాలనే ఆలోచన చేసిందెవరు? ఆ ప్రయాణం ఎలా సాగింది? వారి మధ్య ఎలాంటి సంభాషణ జరిగింది? పెట్రోల్‌బంక్‌లో పెట్రోల్ కొనుగోలుచేసి, మృతదేహాన్ని దహనం చేయాలనే ఆలోచన ఎవరికి వచ్చింది? అనే విషయాలపై పోలీసులు నిందితులను వెంటబెట్టుకుని ఆయా ప్రదేశాల్లో సంచరిస్తూ సీన్‌ను కన్‌స్ట్రక్ట్ చేస్తారు. సంఘటనా స్థలంలో సైంటిఫిక్ ఆధారాలు లభించే అవకాశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. సంఘటనా స్థలానికి నిందితులను తీసుకెళ్లి విచారిస్తున్న క్రమంలో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలుంటాయి. మొత్తం నేర సంఘటనను మరోసారి నిందితులు చెప్తుండగా.. అనుమానాలు నివృత్తి చేసుకుంటూ.. మరిన్ని ఆధారాలు, సాక్ష్యాలు సేకరించడమే లక్ష్యంగా రీకన్‌స్ట్రక్షన్ కొనసాగుతుంది. ఇలా సేకరించిన ఆధారాలతో నేరాన్ని నిరూపించే అవకాశాలు మెరుగుపడతాయి. అదేరీతిలో శుక్రవారం తెల్లవారుజామున నిందితులను దిశ శరీరాన్ని కాల్చేసిన చోటుకు తీసుకెళ్లి, ఆమె చేతివాచీ, సెల్‌ఫోన్ ఎక్కడ దాచారనే సమాచారాన్ని సేకరిస్తుండగా.. వారు తిరగబడి దాడి చేయడం.. ఆత్మసంరక్షణ కోసం పోలీసులు కూడా కాల్పులు జరుపడంతో.. నలుగురు నిందితులూ హతమయ్యారు.

### దిశ కేసు టైమ్‌లైన్

**పదిరోజుల్లో నిందితుల ఎన్‌కౌంటర్**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిశ హత్యాచార ఘటనలో నలుగురు నిందితులు పదిరోజుల్లో పోలీసుల కాల్పుల్లో చనిపోయారు. ఘటన జరిగిన నాటి నుంచి ఎన్‌కౌంటర్ వరకు ఘటన క్రమం పరిశీలిస్తే..



**నవంబర్ 27 రాత్రి:** శంషాబాద్ సమీపంలోని తొండుపల్లి ప్లాజా వద్ద దిశపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన నిందితులు.

**నవంబర్ 28 ఉదయం 7.30:** షాద్‌నగర్ సమీపంలోని చటాన్‌పల్లి వంతెన వద్ద మృతదేహం దహనమవుతున్నట్టు పోలీసులకు సమాచారం. తమ కూతురిదేనని గుర్తించిన దిశ తల్లిదండ్రులు.



**నవంబర్ 29:** నిందితులు మహ్మద్ ఆరిఫ్, జొల్లు శివ, జొల్లు నవీన్, చింతకుంట చెన్నకేశవులును అదుపులోకి తీసుకున్న పోలీసులు.



**నవంబర్ 30:** దిశ ఘటనపై సైబరాబాద్ సీపీ సజ్జనార్, డీసీపీ ప్రకాశ్‌రెడ్డి ప్రెస్‌మీట్.



**డిసెంబర్ 1:** జరిగిన ఘోరంపై రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా నిరసనల వెల్లువ.



**డిసెంబర్ 2:** నిందితులను కస్టడీకి ఇవ్వాలని షాద్‌నగర్ కోర్టులో పోలీసుల పిటిషన్. నిందితులను తీసుకువచ్చిన షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ వద్ద భారీసంఖ్యలో ప్రజల నిరసనలు.



**డిసెంబర్ 3:** నలుగురు నిందితులను పదిరోజుల పాటు పోలీస్ కస్టడీకి ఇచ్చిన కోర్టు.



**డిసెంబర్ 4:** దిశ కేసు విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు. కోర్టు ఆదేశాల మేరకు నిందితులను కస్టడీకి తీసుకున్న పోలీసులు.



**డిసెంబర్ 5:** నలుగురు నిందితులను చర్లపల్లి జైలు నుంచి కస్టడీకి తీసుకున్న పోలీసులు. ఘటన స్థలంలో ఆధారాలు సేకరించిన క్లూస్ టీం.



**డిసెంబర్ 6:** క్రైమ్‌సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం శుక్రవారం తెల్లవారుజామున నలుగురు నిందితులను చటాన్‌పల్లి బ్రిడ్జి దగ్గరకు తీసుకెళ్లిన పోలీసులు. పోలీసులపై దాడికి దిగిన నిందితులు.. ఎదురు కాల్పుల్లో నలుగురూ హతం.

# చట్టం తనపని తానుచేసింది

- ఆధారాల సేకరణలో ఎదురు తిరిగిన నిందితులు
- పోలీసులపై కాల్పులు జరుపడంతో ఎన్‌కౌంటర్
- తెల్లవారుజామున అరగంటపాటు ఎదురుకాల్పులు
- నలుగురు నిందితులూ హతం
- నిందితులదాడిలో ఇద్దరు పోలీసులకు గాయాలు
- మీడియాకు వెల్లడించిన సీపీ సజ్జనార్



చటాన్‌పల్లి వద్ద మీడియాతో మాట్లాడుతున్న సీపీ సజ్జనార్

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** దిశ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోయిందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విశ్వనాథ చెన్నప్ప సజ్జనార్ అన్నారు. దిశ కేసులో నలుగురు నిందితులు శుక్రవారం తెల్లవారుజామున ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన ఘటన వివరాలను ఘటనాస్థలం వద్దే ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. చటాన్‌పల్లి బైపాస్ వద్ద దిశను దహనం చేసిన ప్రాంతంలో క్రైమ్‌సీన్ రీకన్‌స్ట్రక్షన్ సమయంలో నిందితులు పోలీసులపై దాడికి దిగారని, తుపాకులను గుంజుకొని కాల్పులు జరిపారని తెలిపారు. ఆత్మరక్షణకోసం పోలీసులు జరిపిన ఎదురుకాల్పుల్లో నలుగురు నిందితులు హతమయ్యారని చెప్పారు. శుక్రవారం తెల్లవారుజాము 5.45 నుంచి 6.15 గంటల మధ్య ఎన్‌కౌంటర్ జరిగినట్టు తెలిపారు. ఆ సమయంలో నిందితుల చేతులకు బేడీలు లేవని, పోలీసుల వద్ద ఉన్న తుపాకులు కూడా అన్‌లాక్ చేసి ఉన్నాయని చెప్పారు. కోర్టు అనుమతితో నిందితులను కస్టడీలో విచారించిన క్రమంలో బాధితురాలి సెల్‌ఫోన్, పవర్ బ్యాంక్, వాచ్, ఇతర వస్తువులను దాచిన స్థలంతోపాటు మరిన్ని ఆధారాలు చూపుతామని నిందితులు చెప్పారన్నారు. దీంతో వారిని తెల్లవారుజామున పదిమంది సాయుధ స్పెషల్ పార్టీ సిబ్బంది.. చటాన్‌పల్లిలో దిశను నిందితులు దహనంచేసిన స్థలానికి తీసుకెళ్లారని వివరించారు.

**నలుగురు ఒక్కటయ్యారు.. తిరగబడ్డారు**

ఘటనాస్థలికి తీసుకెళ్లిన తర్వాత.. సెల్‌ఫోన్‌ను ఫలానచోట దాచిపెట్టామంటూ పోలీసులను తికమకపెట్టేందుకు ప్రయత్నించారని సజ్జనార్ తెలిపారు. ఒక సమయంలో ఆరిఫ్, చెన్నకేశవులు సెల్‌ఫోన్ దాచిన ప్రదేశం గురించి ఒకవైపు.. నవీన్, శివ మరోవైపు చూపించారన్నారు. పోలీసులు గాలిస్తున్న సమయంలో ఆ నలుగురు ఒక దగ్గరకు చేరారని, మహ్మద్ పాషా, చెన్నకేశవులు పోలీసుల వద్ద ఉన్న తుపాకులను లాక్కొని పారిపోగా, మిగిలిన ఇద్దరూ వారివెంట పరారయ్యారని చెప్పారు. పారిపోతున్న నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తుండగా నవీన్, శివ రాళ్లు, కర్రలతో దాడికి దిగారని వివరించారు. దీంతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, తుపాకులు అక్కడే వదిలేసి లొంగిపోవాలని పోలీసులు వారిని పదేపదే హెచ్చరించారని చెప్పారు. సుమారు 300 మీటర్ల దూరం పారిపోయారని, ఈ సమయంలో వారిని వెంబడించిన పోలీసులపైకి కాల్పులు జరిపేందుకు ప్రయత్నించారని తెలిపారు. ఈ దశలో పోలీసులు ఆత్మరక్షణలో భాగంగా ఎదురుకాల్పులు జరిపారని వివరించారు. అరగంటపాటు సాగిన కాల్పుల్లో నలుగురు నిందితులు మృతి చెందారని చెప్పారు. రాళ్లు, కర్రలతో నిందితులు జరిపిన దాడిలో నందిగామ ఎస్సై వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ అరవింద గౌడ్ తలకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. వీరు హైదరాబాద్‌లోని కేర్ దవాఖానలో చికిత్స పొందుతున్నారన్నారు. నిందితులు నలుగురూ కరడుగట్టిన నేరస్థులని, తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లో వీరిపై ఏమైనా దిశ తరహా కేసులు నమోదయ్యాయా? అనే విషయంలో ఆరా తీస్తున్నామని తెలిపారు.

**శాస్త్రీయంగా అనేక ఆధారాలు సేకరించాం**

దిశ ఘటనలో నలుగురు నిందితులను గుర్తించేందుకు అనేక శాస్త్రీయ ఆధారాలను సేకరించామని సీపీ సజ్జనార్ చెప్పారు. నిందితుల డీఎన్‌ఏ నమూనాలు కూడా తీసుకున్నామని తెలిపారు. ఎన్‌కౌంటర్‌పై వస్తున్న విమర్శలు, ఎన్‌హెచ్చార్సీ నోటీసు తదితర అంశాలను మీడియా ప్రస్తావించగా.. చట్టం తన పని తాను చేసిందని మాత్రమే తాను చెప్పగలనని అన్నారు. ఎన్‌కౌంటర్ విషయంలో ప్రభుత్వానికి, ఎన్‌హెచ్చార్సీకి నివేదికలు పంపుతామని, వారి ప్రశ్నలన్నింటికీ సమాధానాలు చెప్తామని తెలిపారు. నిందితులను తెల్లవారుజామున ఘటనాస్థలానికి ఎందుకు తీసుకువెళ్లారన్న ప్రశ్నకు.. షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ వద్ద ఇటీవల నెలకొన్న ఉద్రిక్త పరిస్థితిని ప్రస్తావిస్తూ.. నిందితులు తీవ్ర ముప్పు ఎదుర్కొంటున్నారని, అందుకే తెల్లవారుజామున తీసుకెళ్లాల్సి వచ్చిందన్నారు. తొలుత దిశ ఘటన పూర్వాపరాలు వెల్లడిస్తూ.. గతనెల 27న సాయంత్రం దిశ.. గచ్చిబౌలి వెళ్లే క్రమంలో తన బైక్‌ను తొండుపల్లి టోల్‌ప్లాజా వద్ద పార్క్‌చేశారని, తిరిగి రాత్రి 9.30 గంటల ప్రాంతంలో వచ్చారని తెలిపారు. ఆ సమయంలో అక్కడే మాటువేసిన దుండగులు మహ్మద్ పాషా, చెన్నకేశవులు, నవీన్, శివ.. పథకం ప్రకారం ఆమె బైక్ టైర్‌లో నుంచి గాలి తీసేశారని, బండికి పంక్చర్‌వేయించుకొని వస్తామని మాయమాటలు చెప్పి.. ఆమెను కిడ్నాప్‌చేసి లైంగికదాడికి పాల్పడ్డారని, అనంతరం హతమార్చి.. మృతదేహాన్ని లారీలో 28 కిలోమీటర్ల దూరం వరకు తీసుకెళ్లి.. చటాన్‌పల్లి అండర్‌పాస్ వద్ద దహనం చేశారని వివరించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసుకున్న షాద్‌నగర్, శంషాబాద్ ఆర్జీఐ పోలీసులు.. 24 గంటల్లోనే నిందితులను అరెస్ట్‌చేసి 30వ తేదీన కోర్టులో హాజరుపరిచారని వెల్లడించారు. కోర్టు అనుమతితో నిందితులను 3వ తేదీన చర్లపల్లి జైలు నుంచి తమ కస్టడీలోకి తీసుకొని విచారించారని తెలిపారు. ఈ విచారణలో దిశ ఫోన్, వాచ్, పవర్‌బ్యాంక్ దాచిపెట్టిన స్థలంలోపాటు మరిన్ని ఆధారాలను చూపిస్తామంటూ చెప్పడంతో నిందితులను పదిమంది సాయుధ స్పెషల్ పార్టీ సిబ్బంది దిశను దహనంచేసిన ప్రాంతానికి తీసుకెళ్లారన్నారు. ఈ సమావేశంలో శంషాబాద్, మాదాపూర్, బాలానగర్ డీసీపీలు ప్రకాశ్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, పద్మజ, క్రైమ్స్ డీసీపీ రోహిణి ప్రియదర్శిని, షీ టీమ్స్ డీసీపీ అనసూయ, ఎస్వోటీ అదనపు డీసీపీ సందీప్ పాల్గొన్నారు.

**24రౌండ్ల కాల్పులు**

నిందితులు షార్ట్‌గన్స్ లాక్కుని కాల్పులకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో మొత్తం 24 రౌండ్ల కాల్పులు జరిగినట్టు వెల్లడించారు. ఘటనాస్థలంలో ఎనిమిది బుల్లెట్ సెల్స్ స్వాధీనంచేసుకున్నారు. మిగతా బుల్లెట్లు నిందితుల శరీరంలోకి, మరికొన్ని పొలాల్లోకి దూసుకెళ్లి ఉంటాయని భావిస్తున్నారు. కాల్పుల ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపడుతున్నట్టు సీపీ సజ్జనార్ వివరించారు.

**మహిళలు ఆత్మరక్షణ చిట్కాలు నేర్చుకోవాలి: సత్యం, పాల వ్యాపారి**

నిందితులను ఎన్‌కౌంటర్ చేయడంలో ఎలాంటి తప్పులేదని దిశ దహనం కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న పాల వ్యాపారి సామల సత్యం అన్నారు. మహిళలు ఎవరిపైనా ఆధారపడకుండా, ఆత్మరక్షణ చిట్కాలు నేర్చుకోవాలని సూచించారు. తనకు కరాటేలో బ్లాక్‌బెల్ట్ ఉన్నదని, చాలామందికి ఆత్మరక్షణ చిట్కాలను నేర్పించానని తెలిపారు.

## స్థిరంగా ఎస్సై, కానిస్టేబుల్ ఆరోగ్యం

కేర్‌లోని ఐసీయూలో చికిత్స

బులెటిన్ విడుదలచేసిన వైద్యులు

**శేరిలింగంపల్లి:** దిశ నిందితుల ఎన్‌కౌంటర్ ఘటనలో గాయపడిన ఎస్సై వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ అరవింద్‌గౌడ్ ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నదని గచ్చిబౌలి కేర్ దవాఖాన యాజమాన్యం తెలిపింది. దవాఖాన మెడికల్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ డాక్టర్ గోపీకృష్ణ శుక్రవారం మెడికల్ బులెటిన్‌ను విడుదలచేశారు. షాద్‌నగర్‌లో నిందితుల దాడిలో గాయపడిన వీరిద్దరినీ కేర్ దవాఖానకు తరలించగా.. ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. వెంకటేశ్వర్లుకు రాయి తగలడంతో తల ముందు భాగంలో, అరవింద్‌గౌడ్‌కు కర్ర తగలడంతో ఎడమచేయి, భుజాలకు గాయాలయ్యాయని, ప్రస్తుతం వారిద్దరి ఆరోగ్యం స్థిరంగానే ఉన్నదని వైద్యులు తెలిపారు.




epaper.ntnews.com

| సెన్సెక్స్ | నిఫ్టీ |
|---|---|
| 40,445 | 11,921 |
| ↓ 334 | ↓ 97 |

ముడి చమురు (బ్రెంట్) ↑ 64.17 డాలర్లు

## 16 నుంచి రోజంతా నెఫ్ట్ లావాదేవీలు

**ముంబై, డిసెంబర్ 6:** డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడంలో భాగంగా రిజర్వు బ్యాంక్ మరో కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 16 నుంచి రోజంతా నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్(నెఫ్ట్) లావాదేవీలు జరుపుకునే అవకాశం కల్పించింది. సెంట్రల్ బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో రోజంతా, ముఖ్యంగా సెలవు రోజుల్లో కూడా నెఫ్ట్ ద్వారా లావాదేవీలు జరుపుకోవచ్చును. ప్రస్తుతం సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు మాత్రమే పనిచేస్తున్నాయి. అలాగే మొదటి, మూడో శనివారాలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే పనిచేస్తున్నది. డిజిటల్ లావాదేవీలు జరిపే వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలనే ఉద్దేశంతో డిసెంబర్ 16 నుంచి 24X7 అందిస్తున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ నేపథ్యంలో నిధుల కొరత రానీయకుండా బ్యాంక్‌లు కీలక చర్యలు చేపట్టాలని, తద్వారా కస్టమర్లకు నిధుల కొరత నుంచి ఉపశమనం లభించనున్నదని పేర్కొంది. నెఫ్ట్ ద్వారా రూ.2 లక్షల వరకు పంపుకునే వీలుంటుంది.

# కుదేలైన స్టాక్ మార్కెట్లు

సెన్సెక్స్ 334 పాయింట్ల పతనం ● 12 వేల పాయింట్ల దిగువకు నిఫ్టీ

**ముంబై, డిసెంబర్ 6:** వరుసగా రెండోరోజు స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి ఐదు శాతానికి పరిమితంకానున్నదని రిజర్వు బ్యాంక్ అంచనా, వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతూ తీసుకున్న నిర్ణయం మొత్తంగా మార్కెట్లో సెంటిమెంట్‌ను తీవ్రంగా ప్రభావితం చేసింది. వీటికితోడు ద్రవ్యలోటు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ మరింత తగ్గడం పతనానికి ఆజ్యంపోసినట్లైంది. లాభాలతో ప్రారంభమైన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సమయం గడుస్తున్న కొద్ది నష్టాల్లోకి జారుకున్నది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలతో ఒక దశలో 400 పాయింట్లకు పైగా నష్టపోయిన సూచీ చివరకు 334.44 పాయింట్ల నష్టంతో 40,445.15 వద్ద ముగిసింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 12 వేల దిగువకు పడిపోయింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే 96.90 పాయింట్లు పతనం చెంది 11,921.50 వద్ద స్థిరపడింది. మొత్తంమీద ఈ వారంలో ఇరు సూచీలకు నష్టాలనే మిగిల్చాయి. సెన్సెక్స్ 348.66 పాయింట్లు, నిఫ్టీ 134.55 చొప్పున పతనం చెందాయి.



**భారీగా పతనమైన యెస్ బ్యాంక్**

యెస్ బ్యాంక్ షేరు పతనం కొనసాగుతున్నది. ఒక దశలో పది శాతానికి పైగా నష్టపోయిన షేరు చివరకు 9.82 శాతం క్షీణించింది. ఎస్బీఐ, ఇండస్ఇండ్ బ్యాంక్, టాటా మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీలు 4.89 శాతం వరకు మార్కెట్ వాటాను కోల్పోయాయి. అలాగే ఓఎన్జీసీ, హెచ్‌పీసీఎల్, ఐవోసీ, బీపీసీఎల్ పతనం చెందాయి. కాగా, కొటక్ బ్యాంక్, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు మాత్రం కోలుకున్నాయి. 30 షేర్ల ఇండెక్స్‌లో 23 ప్రతికూల వృద్ధిని నమోదు చేసుకోగా, కేవలం ఏడు మాత్రం లాభాల బాటపట్టాయి.

## ఆటో స్పేర్స్‌లో లక్ష ఉద్యోగాలు కట్

ఆరు నెలల్లో 10 శాతం తగ్గిన ఇండస్ట్రీ టర్నోవర్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** ఆర్థిక మాంద్యం సెగకు ఆటోమొబైల్ విడిభాగాల పరిశ్రమ విలవిలలాడుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో ఈ రంగంలో పనిచేస్తున్న లక్ష మంది తాత్కాలిక ఉద్యోగులు ఉపాధిని కోల్పోయినట్లు ఇండస్ట్రీ బాడీ ఏసీఎంఏ తెలిపింది. ఇదే సమయంలో ఇండస్ట్రీ మొత్తం టర్నోవర్ కూడా రూ.1.99 లక్షల కోట్ల నుంచి రూ.1.79 లక్షల కోట్లకు పడిపోయినట్లు ఆటోమోటివ్ కంపొనెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్(ఏసీఎంఏ) వెల్లడించింది. మందకొడి దెబ్బకు 2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు కూడా నిలిచిపోయాయని ఏసీఎంఏ ప్రెసిడెంట్ దీపక్ జైన్ ఈ సందర్భంగా తెలిపారు. కానీ ఎగుమతులు 2.7 శాతం పెరిగి రూ.51 వేల కోట్లకు చేరుకోగా, ఇదే సమయంలో దిగుమతులు 6.7 శాతం తగ్గి రూ.57,574 కోట్లుగా నమోదయ్యాయి. ఆటోమొబైల్ పరిశ్రమ దీర్ఘకాలిక మందగమన పరిస్థితులను ఎదుర్కొంటున్నదని, అన్ని సెగ్మెంట్లలో గతేడాదిగా విక్రయాల క్షీణత నమోదవుతున్నాయన్నారు. వాహన అమ్మకాలు తగ్గుముఖం పట్టడంతో ఉత్పత్తి సంస్థలు 15 శాతం నుంచి 20 శాతం వరకు తగ్గించుకున్నాయి. బీఎస్-6 ప్రమాణాలను ప్రవేశపెట్టడానికి సంస్థలు రూ.80-90 వేల కోట్ల వరకు పెట్టుబడులు పెట్టాయి.

# మూసేయడమే!

వొడాఫోన్ ఐడియా భవితవ్యంపై బిర్లా స్పష్టీకరణ ● సర్కారు సాయపడకపోతే సంస్థ భవిష్యత్తు ప్రశ్నార్థకమే

డిజిటల్ ఇండియాకు టెలికం రంగమే కీలకం ● టెలికం రంగానికి మరిన్ని ఉద్దీపనలు అవసరం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:**



దేశంలోని అతిపెద్ద టెలికం కంపెనీల్లో అగ్రగామిగా ఉన్న వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ భవితవ్యంపై ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార మంగళం బిర్లా ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వొడాఫోన్ ఐడియాకు ప్రభుత్వం ఊరట కల్పించకపోతే సంస్థను మూసేయక తప్పదని స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్-2019లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వానికి రూ.53,038 కోట్ల పాతబకాయిలు చెల్లించాల్సి ఉన్న వొడాఫోన్ ఐడియాకు ఉపశమనం లభించకపోతే సంస్థ భవితవ్యం ఏమిటన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. సర్కారు నుంచి తమకు ఎలాంటి చేయూత లభించకపోతే వొడాఫోన్ ఐడియా కథ ముగిసినట్టే భావిస్తానని చెప్పారు. వినియోగదారులకు ఉచితంగా వాయిస్‌కాల్స్‌తోపాటు అతితక్కువ ధరకు డాటాను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ జియో దేశీయ టెలికం మార్కెట్‌లో మొదలుపెట్టిన 'యుద్ధాన్ని' తట్టుకునేందుకు బిర్లా నేతృత్వంలోని ఐడియా సెల్యులార్ సంస్థ గతేడాది వొడాఫోన్ ఇండియా పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలో విలీనమై వొడాఫోన్ ఐడియా లిమిటెడ్‌గా ఏర్పడిన విషయం తెలిసిందే. దీంతో ఈ విలీన సంస్థ రుణభారం రూ.1.17 లక్షలకోట్లకు పెరిగింది. దీనికితోడు దేశంలోని టెలికం సంస్థల నుంచి పాతబకాయిలను వసూలు చేయాలన్న ప్రభుత్వ వాదనను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం వొడాఫోన్ ఐడియా లిమిటెడ్‌కు శరాఘాతమైంది. ఈ తీర్పుతో కంపెనీతోపాటు భారతీ ఎయిర్‌టెల్, ఇతర టెలికం సంస్థలు గత 14 ఏండ్లకు సంబంధించిన లైసెన్సు ఫీజు, స్పెక్ట్రమ్ వినిమయ చార్జీలు, వాటిపై వడ్డీ, జరిమానా కలిపి ప్రభుత్వానికి దాదాపు రూ.1.47 లక్షలకోట్ల పాతబకాయిలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీన్ని అధిగమించేందుకు వడ్డీని, జరిమానాను రద్దుచేయడం ద్వారా తమ బకాయిలను సగానికి తగ్గించాలని ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా ప్రభుత్వానికి విన్నవించుకోవడంతోపాటు ఇదే విషయమై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ కూడా దాఖలుచేశాయి. ఈ నేపథ్యంలో కేవలం టెలికం రంగానికే కాకుండా ఆరేండ్ల కనిష్ఠ వృద్ధిరేటుతో సతమతమవుతున్న దేశీయ పారిశ్రామిక రంగం మొత్తానికి ప్రభుత్వం ఉపశమనం కల్పిస్తుందని ఆశిస్తున్నట్టు కుమారమంగళం బిర్లా తెలిపారు. టెలికం రంగం ఎంతో కీలకమైనదన్న వాస్తవం ప్రభుత్వానికి బోధపడిందని, కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ ఇండియా కార్యక్రమం మొత్తం టెలికం రంగంపైనే ఆధారపడి ఉన్నదని ఆయన పేర్కొంటూ.. ప్రభుత్వం నుంచి తాము మరిన్ని ఉద్దీపనలను ఆశిస్తున్నట్టు చెప్పారు.

**5 శాతం పడిపోయిన షేరు ధర**

వొడాఫోన్ ఐడియా షేరు ధర భారీగా పడిపోయింది. ప్రభుత్వం సహాయం చేయకుంటే టెలికం వ్యాపారాన్ని మూసివేయాల్సి ఉంటుందని కంపెనీ చైర్మన్ కుమార మంగళం బిర్లా వ్యాఖ్యలు కంపెనీ షేరు పతనాన్ని శాసించింది. ఇంట్రాడేలో రూ.6.66 స్థాయికి జారుకున్న షేరు ధర మార్కెట్ ముగిసే సమయానికి 5.34 శాతం నష్టంతో రూ.6.92 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈలోనూ 5.48 శాతం తగ్గి రూ.6.90 వద్ద స్థిరపడింది. బీఎస్ఈలో ఐదు కోట్ల షేర్లు ట్రేడింగ్ జరుగగా, అదే ఎన్ఎస్ఈలో 51 కోట్ల షేర్లు చేతులు మారాయి.

## వృద్ధికి ఉద్దీపన ప్యాకేజీ కావాలి

**ఆరేండ్ల** కనిష్ఠ స్థాయికి పడిపోయిన వృద్ధికి మళ్లీ ఊతమివ్వాలంటే కేంద్రం కచ్చితంగా భారీ ఉద్దీపన ప్యాకేజీ ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని కుమార మంగళం బిర్లా వ్యాఖ్యానించారు. ఇదివరకే ప్రకటించిన కార్పొరేట్ ట్యాక్స్ తగ్గింపు కంటే పెద్దగా ఉండాలని సూచించారు. ఆర్థిక చర్యలు వ్యాపార రంగంపై సానుకూల ప్రభావం చూపుతున్నప్పటికీ..ఆర్థిక పాలసీలు కచ్చితంగా అవసరమవుతాయని, ముఖ్యంగా పడిపోయిన వృద్ధి తిరిగి కోలుకోవాలంటే ఇవి అవసరమని ఆయన అన్నారు. ఆర్థిక రంగం ఏ దిశలో ప్రయాణిస్తుందో తెలుసునని, కార్పొరేట్ సంస్థలు ఏ సమయంలోనైనా పుంజుకునే అవకాశం ఉన్నదని ఆయన చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను భారత్ 5 శాతం మాత్రమే వృద్ధిని నమోదు చేసుకోనున్నదని రిజర్వు బ్యాంక్ అంచనావేసిన మరుసటి రోజే బిర్లా ఈ వ్యాఖ్యలు చేయడం మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. పన్నులను తగ్గించడం ప్రతిసారి స్వాగతిస్తాం..మరింత తగ్గించాలని కోరుకుంటాం..ఇదే సమయంలో నగదు లభ్యత పెంచేందుకు చర్యలు తీసుకోవడంతోపాటు భారీ ఉద్దీపన ప్యాకేజీ ప్రకటిస్తేనే అన్ని రంగాలకు లబ్ధిచేకూరనున్నదన్నారు. తమ బకాయిల చెల్లింపులకు, వ్యాపార విస్తరణ కోసం ప్యాకేజీలు ప్రకటించాలని పలు కార్పొరేట్ సంస్థలు కోరుతున్నాయని, వీటి వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని, ఆదాయ పన్ను తగ్గించడం వల్ల వినియోగదారులు పెట్టే ఖర్చు పెరుగనుండటం ఇది ఆర్థిక వ్యవస్థకు లాభం చేకూరుతున్నదని పేర్కొన్నారు. ఇదే క్రమంలో జీఎస్టీని 15 శాతానికి తగ్గించడంతో ఇది అతిపెద్ద ఉద్దీపన ప్యాకేజిలాంటిదని వ్యాఖ్యానించారు. వీటితోపాటు మౌలిక రంగం కోసం కేంద్ర ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టాలని ఆదిత్య బిర్లా గ్రూపు చైర్మన్ సూచించారు.



## భగ్గుమననున్న ఇంధన ధరలు!

రోజుకు 5 లక్షల బ్యారెళ్ల కోత విధించిన ఒపెక్ దేశాలు

**వియన్నా, డిసెంబర్ 6:** చమురు ధరలు మళ్లీ భగ్గుమనబోతున్నాయి. చమురు ఉత్పత్తి చేసే దేశాల కూటమి ఒపెక్ దేశాలు రోజుకు 5 లక్షల బ్యారెల్ల క్రూడాయిల్ ఉత్పత్తిని తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. వచ్చే నెల 1 నుంచి ఈ నిర్ణయం అమలులోకి రానుండటంతో అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు భారీగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. శుక్రవారం వియన్నాలో రష్యాతోపాటు ఒపెక్ దేశాల కూటమి సమావేశమై ఈ కీలక నిర్ణయం తీసుకున్నది. దీంతో రోజువారి ఉత్పత్తి 17 లక్షల బ్యారెల్లకు పడిపోనున్నది. అక్టోబర్ 2018 తర్వాత ఇదే కనిష్ఠ స్థాయి. సమృద్ధిగా చమురు నిల్వలు ఉండటం, ప్రపంచ దేశాలు ఆర్థిక మాంద్యం గుప్పిట్లో ఉన్న నేపథ్యంలో ఒపెక్ దేశాలు చమురు ఉత్పత్తిని తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో ధరలపై ఒత్తిడి పెరుగనున్నది.

## 63 వేల మారుతి కార్ల రీకాల్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** మారుతి సుజుకీ 63,493 యూనిట్ల పెట్రోల్ స్మార్ట్ హైబ్రిడ్ కార్లను రీకాల్ చేస్తున్నట్లు ప్రకటించింది. సియాజ్, ఎర్టిగా, ఎక్స్ఎల్6 మోడళ్లలో మోటార్ జనరేటర్ యూనిట్‌ను సరిచేయడంలో భాగంగా వీటిని వెనక్కి పిలిపిస్తున్నట్లు కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. జనవరి 1 2019 నుంచి నవంబర్ 21, 2019 లోపు తయారైన ఈ కార్లలో జనరేటర్‌కు సంబంధించి సాంకేతిక సమస్యలు గుర్తించినట్లు, వీటిని పరిశీలించి ఉచితంగా మరమ్మత్తు చేసి ఇవ్వనున్నట్లు పేర్కొంది.



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం అసెంబ్లీ ఆవరణలోని ఆయన విగ్రహానికి నివాళి అర్పిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మండలి చీఫ్‌విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి తదితరులు

## భారతీయ పోషణ్ క్రిషి కోష్

బాలికల్లో పోషక లోపాన్ని అధిగమించేందుకు ఈ పథకం

లోక్‌సభలో ఎంపీ బీబీ పాటిల్ ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** కేంద్ర ప్రభుత్వం బాలికల్లో పోషక ఆహార లోపాన్ని అధిక మించడానికి భారతీయ పోషణ్ క్రిషి కోష్ పథకాన్ని అమలు చేస్తున్నట్టు కేంద్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి స్మృతి ఇరానీ తెలిపారు. శుక్రవారం లోక్‌సభలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానం ఇచ్చారు. కేంద్ర మహిళా శిశు సంక్షేమశాఖ బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ (బీఎంజీఎఫ్)తో కలిసి ఈ పథకాన్ని గత నెల 18వ తేదీన ప్రకటించినట్టు మంత్రి వివరించారు.

## నవాజ్‌జంగ్ స్ఫూర్తిని కొనసాగించాలి

ఇంజినీర్ల స్మారక దినోత్సవంలో వీ ప్రకాశ్‌రావు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ప్రముఖ ఇంజినీర్ నవాబ్ అలీ నవాజ్‌జంగ్ బహదూర్ 70వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జలసౌధలో తెలంగాణ ఇంజినీర్ల స్మారక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విశ్రాంత, సర్వీసు ఇంజినీర్లు నవాజ్‌జంగ్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ నీటి అభివృద్ధి సంస్థ చైర్మన్ వీ ప్రకాశ్‌రావు మాట్లాడుతూ.. ప్రస్తుత ఇంజినీర్లు నవాజ్‌జంగ్ స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. విశ్రాంత ఇంజినీర్ రాంరెడ్డి నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశ్రాంత ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడు చంద్రమౌళి, ప్రధానకార్యదర్శి ఎం శ్యాంప్రసాద్‌రెడ్డి, సీఎం ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్‌పాండే, తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం హైదరాబాద్ జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో నమస్తే తెలంగాణ ఎడిటర్ కట్టా శేఖర్‌రెడ్డి, రేణుక దంపతుల కుమార్తె స్నేహచంద్రకు, గుత్తుల విజయానంద్, లక్ష్మీవెంకటబాల దంపతుల కుమారుడు విద్యా రవితేజతో జరిగిన వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, భాస్కర్‌రావు, సైదిరెడ్డి, రాష్ట్ర రైతు సమన్వయసమితి చైర్మన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కే ప్రభాకర్‌రెడ్డి, వేముల వీరేశం, జీహెచ్‌ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్, వేమిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మన్‌గా పల్లా

- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం
- పల్లాను అభినందించిన సీఎం కేసీఆర్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణ రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మన్‌గా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. క్యాబినెట్ హోదాతో మూడేండ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి సీ పార్థసారథి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. సమితి తొలి చైర్మన్‌గా వ్యవహరించిన గుత్తా సుఖేందర్‌రెడ్డి.. శాసన మండలి చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఆయన రైతు సమన్వయ సమితి పదవికి రాజీనామాచేశారు. అప్పటి నుంచి ఖాళీగా ఉన్న ఈ పదవిలో పల్లాను నియమిస్తున్నట్టు కొద్దిరోజుల క్రితమే ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. రైతు సమన్వయ సమితి చైర్మన్‌గా నియమితులైన పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ముఖ్యమంత్రికే చంద్రశేఖర్‌రావు అభినందించారు. నియామక ఉత్తర్వులు వెలువడిన వెంటనే పల్లా ప్రగతిభవన్‌కు వెళ్లి సీఎం కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పల్లాకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్ రాష్ట్ర రైతాంగాన్ని సంఘటితశక్తిగా మార్చే సత్సంకల్పంతో ఏర్పాటుచేసిన రైతు సమన్వయ సమితి లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు.



శుక్రవారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న రైతు సమన్వయసమితి అధ్యక్షుడిగా నియమితులైన పల్లా రాజేశ్వర్‌రెడ్డి.

**సీఎం ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తా: పల్లా**

సీఎం కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా రైతు సమన్వయ సమితిని ఆదర్శంగా తీర్చిదిద్ది, రైతులను సంఘటితశక్తిగా మారుస్తామని రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మన్, డైరెక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సీఎంను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆలోచనలను క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లి, రైతు సమన్వయ సమితులను రైతుల జీవనవిధానంలో భాగంచేస్తామని పేర్కొన్నారు.

**విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో..**

పల్లా రాజేశ్వర్‌రెడ్డి 1965 జూలై 7న వరంగల్ జిల్లా వేలేరు మండలం సోడశపల్లిలో పల్లా రాఘవరెడ్డి, అనసూర్య దంపతులకు జన్మించారు. ఫిజిక్స్‌లో డాక్టరేట్ పట్టా పొందారు. 1986లో యూజీసీ ఫెలోషిప్‌కు ఉస్మానియావర్సిటీ పరిధిలో ఎంపికైన ఏకైక వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఇంజినీరింగ్ కాలేజీలను ఏర్పాటుచేసి, విజయవంతంగా నడిపించారు. విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐలో క్రియాశీలకంగా వ్యవహరించిన పల్లా.. 2014లో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2014 ఎన్నికల్లోఎమ్మెల్సీగా విజయం సాధించారు.



ఉభయసభల మహిళా, శిశుసంక్షేమశాఖ కమిటీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన రేఖానాయక్‌ను అభినందిస్తున్న రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్సీలు శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల లలిత, రఘోత్తంరెడ్డి, ఎమ్మెల్యేలు విఠల్ రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బాధ్యతల స్వీకరణ

విప్‌గా ఆరెకపూడి గాంధీ..

ఉభయసభల మహిళాశిశు సంక్షేమశాఖ కమిటీ చైర్‌పర్సన్‌గా రేఖానాయక్

**హైదరాబాద్/చందానగర్, నమస్తే తెలంగాణ:** ప్రభుత్వ విప్‌గా ఆరెకపూడి గాంధీ, ఉభయసభల మహిళా శిశు సంక్షేమశాఖ కమిటీ చైర్‌పర్సన్‌గా రేఖానాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎమ్మెల్యే గాంధీ అసెంబ్లీ ఆవరణలో తనకు కేటాయించిన చాంబర్‌లో సీట్లో కూర్చున్నారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మండలి చీఫ్‌విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ నవీన్‌రావు అభినందించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. తనపై నమ్మకముంచి విప్‌గా బాధ్యతలు అప్పగించినందుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఉభయసభల మహిళా శిశు సంక్షేమశాఖ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎమ్మెల్యే రేఖానాయక్ అసెంబ్లీ ఆవరణలో తనకు కేటాయించిన చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల లలిత, రఘోత్తంరెడ్డి, ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, ఆమెను అభినందించారు. అనంతరం రేఖానాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం కృషిచేస్తున్నదని చెప్పారు.



గురువారం అసెంబ్లీ ఆవరణలోని తన చాంబర్‌లో ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీని అభినందిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ తదితరులు

## గిరిజనాభివృద్ధిపై సమీక్ష

రాష్ట్ర అధికారులతో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యురాలి భేటీ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రెండు రోజుల పర్యటనకోసం రాష్ర్టానికి వచ్చిన జాతీయ గిరిజన కమిషన్ సభ్యురాలు మాయ చింతమన్ ఇన్వటే ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. శుక్రవారం దిల్‌కుషా అతిథి గృహంలో గిరిజనులు ఇచ్చిన పిటిషన్లపై అధికారులతో సమీక్షించారు. గిరిజనులకు మిషన్ భగీరథ, ఉపాధిహామీ పథకం, మహిళాసంఘాలకు లోన్లు తదితర పథకాలు ఎలా అమలవుతున్నాయో ఆరా తీశారు.

## డెంగీ నియంత్రణపై గవర్నర్ సమీక్ష

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో డెంగీ విస్తరించకుండా చేపట్టాల్సిన నియంత్రణ చర్యలపై శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. దోమల కారణంగా విస్తరించే డెంగీ, మలేరియా వ్యాధుల నియంత్రణకు ఢిల్లీలోని ఐసీఎంఆర్ సాయంతో ప్రయోగాత్మక చర్యలు చేపట్టాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని వైద్యశాలల్లో ఐసీఎంఆర్ మోడల్ యూనిట్‌ను ఏర్పాటుచేయాలన్నారు. రాష్ట్రంలో డెంగీ మరణాలు చోటుచేసుకుంటున్నాయని, శ్రీలంక తరహాలో ప్రయోగాత్మకంగా హైదరాబాద్‌లో పరిశీలన చర్యలు చేపట్టాలన్నారు. పరిస్థితిని అరికట్టేందుకు పరిశోధన, వ్యాక్సిన్ అభివృద్ధి, చికిత్సలో వినూత్న విధానాలు, వంటివి హైదరాబాద్‌లో చేపట్టి, తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపజేయాలని గవర్నర్ సూచించారు. సమావేశంలో ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ బలరామ్‌భార్గవ్, ఐపీఎం డైరెక్టర్ శంకర్, మలేరియా విభాగం అదనపు డైరెక్టర్ ఆర్ అమర్‌సింగ్, డిప్యూటీ డైరెక్టర్ నాగయ్య, గవర్నర్ కార్యదర్శి సురేంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం రాజ్‌భవన్‌లో ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ బలరామ్ భార్గవ్‌తో సమావేశమైన గవర్నర్ తమిళ సై సౌందర్‌రాజన్

**అధికారులతో మంత్రి ఈటల సమీక్ష**

గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ చేసిన సూచనలు, ఇతర అంశాలపై వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ ఉన్నతాధికారులతో సమీక్షించారు. బీఆర్కే భవన్‌లోని తన కార్యాలయంలో వైద్యారోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ శ్రీనివాసరావు, డీఎంఈ, టీవీవీపీ కమిషనర్ రమేశ్‌రెడ్డితో సమావేశమైన మంత్రి పలుఅంశాలపై చర్చించారు. గవర్నర్ గురువారం అధికారులతో చేపట్టిన చర్చల ఆధారంగా రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకంతోపాటు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఎలా ఉపయోగించాలన్న దానిపై సీఎం కేసీఆర్‌తో వివరంగా చర్చించడంపై సమీక్షించారు. గవర్నర్ చేసిన సూచనలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి వారి సూచనల ప్రకారం విధివిధానాలను నిర్ణయించాలని మంత్రి ఈటల పేర్కొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు భరోసా


మొదటిపేజీ తరువాయి...


గ్రేటర్ హైదరాబాద్ ఈడీ వీ వెంకటేశ్వర్లు వివరించారు. ఇబ్రహీంపట్నం డిపోకు చెందిన జంగయ్య భార్యకు ఎమ్మెల్యే ముతాగోపాల్ రూ.2 లక్షల చెక్కు అందజేసి ఆమె కుమారుడు కిరణ్‌కుమార్‌గౌడ్‌కు జూనియర్ అసిస్టెంట్‌గా నియామకపత్రం అందజేసినట్టు ఈడీ తెలిపారు. దిల్‌సుఖ్‌నగర్ డిపోకు చెందిన పీ లక్ష్మయ్య కుటుంబంలో ప్రశాంత్‌కు, ముషీరాబాద్ డిపోకు చెందిన ఎస్ రమేశ్ కుటుంబంలో లక్ష్మీప్రసన్నకు, ఫలక్‌నుమా డిపోకు చెందిన పీ బాష్య కుటుంబంలో శ్రీనివాసులుకు, హెచ్‌సీయూ డిపోకు చెందిన ఎస్కే ఖలీల్‌మియా కుటుంబంలో షేక్ నదీంకు, రాణిగంజ్-2 డిపోకు చెందిన బీ సురేందర్‌గౌడ్ కుటుంబంలో సంకీర్తన్‌కు ఆర్టీసీ కానిస్టేబుళ్లుగా, చెంగిచెర్ల డిపోకు చెందిన డీ కొమురయ్య కుటుంబంలో సాయికిరణ్‌కు, హైదరాబాద్-2 డిపోకు చెందిన పీ రంగారెడ్డి కుటుంబంలో శివశంకర్‌కు, మెహిదీపట్నం డిపోకు చెందిన పీ వెంకటరాజం కుటుంబంలో స్రవంతికి జూనియర్ అసిస్టెంట్లుగా, కూకట్‌పల్లి డిపోకు చెందిన ఎస్పీ కుమార్ కుటుంబంలో ప్రవీణ్‌ను కండక్టర్‌గా నియమించారు. గుండెపోటుతో మరణించిన కరీంనగర్- 2 డిపో డ్రైవర్ నంగునూరి బాబు కుమారుడు సాయికిరణ్‌కు, కరీంనగర్- 1 డిపో మెకానిక్ మహ్మద్ ఖరీం కుమారుడు మహ్మద్ అసదుద్దీన్‌కు జూనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగం ఇచ్చారు. వీరికి బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్, కరీంనగర్ ఆర్టీసీ రీజియన్ మేనేజర్ జీవన్‌ప్రసాద్ ఎక్స్‌గ్రేషియాతోపాటు ఉద్యోగ నియామకపత్రాలు అందించారు. మహబూబ్‌నగర్ డిపోకు చెందిన డ్రైవర్ కృష్ణయ్యగౌడ్ కుమారుడు బాలచందర్‌గౌడ్‌కు కండక్టర్‌గా ఉద్యోగ నియామక పత్రాన్ని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అందజేశారు. హన్మకొండ డిపోలో కండక్టర్ గుండెపోటుతో మృతిచెందగా, ఆయన కుమార్తె ప్రవళికకు జూనియర్ అసిస్టెంట్‌గా నియామకపత్రాన్ని చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అందజేశారు. మహబూబాబాద్‌లో డ్రైవర్ ఆవుల నరేశ్ కుమారుడు శ్రీకాంత్‌కు ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ జూనియర్ అసిస్టెంట్‌గా నియామకపత్రాన్ని అందజేశారు. వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేటలో ఆర్టీసీ ఉద్యోగి ఎండీ యాకూబ్‌పాషా కుటుంబానికి ఎక్స్‌గ్రేషియాతోపాటు అతని కుమారుడు ఎండీ ఫయాజ్‌కు జూనియర్ అసిస్టెంట్‌గా నియామకపత్రాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అందించారు. మెదక్ డిపో కండక్టర్ జాఫర్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియాతోపాటు అతని భార్య మాజార్‌ఉన్నిసాబేగంకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కండక్టర్‌గా ఉద్యోగ నియామకపత్రాన్ని అందజేశారు.



'తెలంగాణ పోలీసులు దిశకు న్యాయం చేశారు. ఆమె ఆత్మకు ఇక శాంతి చేకూరుతుంది'
– పీవీ సింధు



'గ్రేట్ వర్క్ హైదరాబాద్ పోలీస్..మీకు సెల్యూట్ చేస్తున్నా'
– సైనా నెహ్వాల్



'ఈ ఘటన ద్వారా భవిష్యత్తులో ఇలాంటివి జరుగకుండా ఆగుతాయా? ఒక ముఖ్యమైన ప్రశ్న.. సామాజిక స్థితిగతులతో సంబంధం లేకుండా ప్రతి రేపిస్టును ఇలాగే శిక్షిస్తారా?
– గుత్తా జ్వాల

## బీచ్ వాలీబాల్ ఫైనల్లో పాలమూరు

**జడ్చర్ల రూరల్:** జడ్చర్ల మండలం కోడ్గల్‌లో జరుగుతున్న ఎస్‌జీఎఫ్ 65వ రాష్ట్ర స్థాయి బీచ్ వాలీబాల్ పోటీల్లో ఆతిథ్య పాలమూరు ఫైనల్లోకి దూసుకెళ్లింది. శుక్రవారం ఉదయం జరిగిన అండర్–19 బాలుర విభాగం మొదటి సెమీస్‌లో నిజామాబాద్‌పై రంగారెడ్డి, రెండో సెమీస్‌లో హైదరాబాద్‌పై మహబూబ్‌నగర్ గెలిచాయి. అండర్–17 బాలుర విభాగంలో నిజామాబాద్, రంగారెడ్డి, అండర్–14లో మహబూబ్‌నగర్, నిజామాబాద్ తుది పోరులో నిలిచాయి. అండర్–19 బాలికల కేటగిరీలో రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఫైనల్ ఫైట్‌కు అర్హత సాధించాయి. శనివారం ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి.

## సత్తాచాటిన తెలంగాణ బాలికలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి:** హుస్సేన్‌సాగర్ వేదికగా జరుగుతున్న జాతీయ రోయిం గ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ బాలికలు సత్తాచాటారు. శుక్రవారం జరిగిన బాలికల కాక్స్‌లెస్ విభాగంలో పూర్ణిక, భవ్య, అవంతిక, కీర్తిరామ్ సెమీఫైనల్లోకి దూసుకెళ్లారు. హీట్–4 రేసులో తెలంగాణ బాలికల జట్టు 1:58:19 టైమింగ్‌తో రెండో స్థానంలో నిలిచింది. పురుషుల సింగిల్ స్కల్స్ విభాగంలో రాష్ర్టానికి చెందిన రాకేశ్ వర్మ 1:46:82తో రెండో స్థానంతో సెమీస్‌లోకి ప్రవేశించాడు. డబుల్ స్కల్స్‌లో తెలంగాణ ద్వయం భారతి, గీతాంజలి సెమీస్‌కు అర్హత సాధించారు. శనివారం సెమీస్, ఫైనల్స్ జరుగుతాయని నిర్వహకులు పేర్కొన్నారు.

## అజార్ స్టాండ్ ఆవిష్కరణ

రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అధ్యక్షుడు మహమ్మద్ అజారుద్దీన్ పేరిట స్టాండ్‌ను ప్రారంభించారు. శుక్రవారం మ్యాచ్ ఆరంభానికి ముందు జరిగిన కార్యక్రమంలో అజారుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్‌తో పాటు పలువురు ప్రముఖులు ఈ స్టాండ్‌ను ఓపెన్ చేశారు.




# ఉప్పల్‌లో విరాట్ ఉప్పెన

భారీ లక్ష్యాన్ని ఛేదించిన టీమ్‌ఇండియా.. విజృంభించిన కోహ్లీ, రాహుల్

హెట్‌మైర్, లూయిస్ మెరుపులు వృథా.. రేపే రెండో టీ20




కోహ్లీ (94★)

**1**

స్వదేశంలో జరిగిన మ్యాచ్‌ల్లో అత్యధిక సిక్సర్లు (27) నమోదైన పోరు ఇదే. ఉప్పల్‌లో మొదట విండీస్ 15 సిక్సర్లు బాదితే.. అనంతరం మనవాళ్లు 12 సిక్సర్లు కొట్టారు.

**1**

అంతర్జాతీయ టీ20ల్లో విరాట్ కోహ్లీ(94 నాటౌట్)కి ఇదే అత్యధిక స్కోరు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి:** పరుగుల వరద పారిన పొట్టి పోరులో భారత్‌దే పైచేయి అయింది. టీమ్‌ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ (50 బంతుల్లో 94 నాటౌట్; 6 ఫోర్లు, 6 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగిపోవడంతో.. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20లో టీమ్‌ఇండియా 6 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ఉప్పల్‌లో ఇదే తొలి అంతర్జాతీయ టీ20 మ్యాచ్ కాగా.. మ్యాచ్‌ను ప్రత్యక్షంగా తిలకించేందుకు వచ్చిన 30 వేల మందికి పైగా ప్రేక్షకులు పరుగుల జడివానలో తడిసి ముద్దయ్యారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 207 పరుగులు చేసింది. హెట్‌మైర్ (41 బంతుల్లో 56; అర్ధశతకం సాధించగా.. ఎవిన్ లూయిస్ (40), పొలార్డ్ (37), బ్రాండన్ కింగ్ (31) మెరుపులు మెరిపించారు. భారత బౌలర్లలో చాహల్ 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేదనలో భారత్ 18.4 ఓవర్లలో 4 వికెట్లకు 209 పరుగులు చేసింది. కెప్టెన్ విరాట్ కోహ్లీ తుదివరకు పోరాడితే.. లోకేశ్ రాహుల్ (40 బంతుల్లో 62; 5 ఫోర్లు, 4 సిక్సర్లు) అర్ధశతకంతో అలరించాడు. కోహ్లీకి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

**దంచికొట్టిన కరీబియన్లు**

అచ్చొచ్చిన ఫార్మాట్‌లో మొదట బ్యాటింగ్‌కు దిగిన విండీస్ దంచికొట్టింది. రెండో ఓవర్ వేసిన దీపక్.. సిమన్స్ (2)ను పెవిలియన్ పంపించి భారత శిబిరంలో ఆనందం నింపాడు. ఇక అక్కడి నుంచి కింగ్, లూయిస్ విధ్వంసం మొదలైంది. దీపక్ ఓవర్‌లో లూయిస్ 6,4 కొడితే.. కింగ్ మరో సిక్సర్ బాదాడు. ఆ వెంటనే భువీ బౌలింగ్‌లో లూయిస్ మరో సిక్స్, ఫోర్ అరుసుకున్నాడు. జోరు మీదున్న లూయిస్‌ను సుందర్ వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో పరుగుల వేగానికి కాస్త అడ్డుకట్ట పడ్డట్లైంది. ఫలితంగా పవర్ ప్లే ముగిసే సరికి వెస్టిండీస్ 66/2తో నిలిచింది. ఇక అక్కడి నుంచి బాదే బాధ్యతను హెట్‌మైర్ భుజానవేసుకున్నాడు. ముఖ్యంగా డీప్ మిడ్‌వికెట్ మీదుగా భారీ సిక్సర్లతో విరుచుకుపడిన హెట్‌మైర్ చూస్తుండగానే స్కోరును వంద దాటించాడు. ఈ క్రమంలో బర్త్‌డే బాయ్ జడేజా బ్రాండన్ కింగ్‌ను పెవిలియన్ పంపాడు. ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన కెప్టెన్ పొలార్డ్ వచ్చిరావడంతోనే విరుచుకుపడ్డాడు. దూబే ఓవర్‌లో 4,6 దంచాడు. మరుసటి ఓవర్‌లో జడేజాకు హెట్‌మైర్ ఇదే శిక్ష వేశాడు. దీపక్ ఓవర్‌లో మరో సిక్సర్ బాది హెట్‌మైర్ ఈ ఫార్మాట్‌లో తొలి అర్ధశతకం పూర్తిచేసుకున్నాడు. 17వ ఓవర్‌లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. చాహర్ వేసిన తొలి బంతికి హెట్‌మైర్ ఇచ్చిన క్యాచ్‌ను వాష్టింగ్ జారవిడిచాడు. రెండో బంతికి పొలార్డ్ కొట్టిన షాట్‌ను లాంగ్‌ఆన్‌లో రోహిత్ శర్మ సింగిల్ హ్యాండ్‌తో పట్టుకునేందుకు యత్నించి విఫలమయ్యాడు. మూడో బంతి నేరుగా చేతిలో పడ్డా రోహిత్ దాన్ని చేజార్చాడు. ఆ మరుసటి బంతి కూడా సిక్సర్‌గా వెళ్లడంతో ఈ ఓవర్‌లో మొత్తం 17 పరుగులు వచ్చాయి. అయితే చాహల్ మూడు బంతుల వ్యవధిలో.. హెట్‌మైర్, పొలార్డ్‌ను ఔట్ చేసి కాస్తలో కాస్త స్కోరు తగ్గించే ప్రయత్నం చేశాడు. చివర్లో హోల్డర్ (9 బంతుల్లో 24 నాటౌట్; 1 ఫోర్, 2 సిక్సర్లు), రామ్‌దిన్ (11 నాటౌట్) ధాటిగా ఆడటంలో విండీస్ స్కోరు 200 దాటింది.

**ఆటాడుకున్న రాహుల్, కోహ్లీ**

భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలో దిగిన టీమ్‌ఇండియా.. పద్ధతి ప్రకారం ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది. రెండో ఓవర్‌లో రాహుల్ మూడు ఫోర్లు బాది ఇన్నింగ్స్‌కు మంచి ఆరంభాన్నిచ్చాడు. అయితే మరో ఎండ్‌లో రోహిత్ శర్మ (8) ఆకట్టుకోలేకపోయాడు. పైర్ర్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు యత్నించి డీప్‌మిడ్‌వికెట్‌లో ఫీల్డర్‌కు దొరికిపోయాడు. ఇక అక్కడి నుంచి కోహ్లీ, రాహుల్ మోత మొదలైంది. కాట్రెల్, పైర్ర్ ఓవర్లలో రాహుల్ ఒక్కో సిక్సర్ బాదాడు. దీంతో పవర్ ప్లే ముగిసేసరికి టీమ్‌ఇండియా వికెట్ నష్టానికి 50 పరుగులు చేసింది. ఆ తర్వాత ఓవర్‌కో బౌండ్రీ చొప్పున కొట్టిన ఈ జోడీ రన్‌రేట్ పడిపోకుండా చూసింది. ఈ క్రమంలో రాహుల్ 37 బంతుల్లో హాఫ్‌సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇక భారీ షాట్లపై కన్నేసిన రాహుల్ పైర్ర్ బౌలింగ్‌లో స్లాగ్ స్వీప్ ద్వారా సిక్సర్ అరుసుకున్నాడు. ఆ మరుసటి బంతికి లాంగ్ ఆఫ్‌లో పొలార్డ్ చేతికి చిక్కాడు. దీంతో రెండో వికెట్‌కు నమోదైన 100 పరుగుల భాగస్వామ్యానికి తెర పడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన పంత్ (18; 2 సిక్సర్లు) తన ట్రేడ్‌మార్క్ సిక్సర్‌తో ఖాతాతెరిచాడు.

**ఆఖర్లో వీరబాదుడు..**

భారత్ విజయానికి చివరి ఆరు ఓవర్లలో 69 పరుగులు చేయాల్సి ఉండగా.. కోహ్లీ పూనకం వచ్చిన వాడిలా చెలరేగిపోయాడు. లాంగాన్ మీదుగా భారీ సిక్సర్ బాదిన కోహ్లీ.. కెస్రిక్‌ను అనుకరిస్తూ 'నోట్‌బుక్‌లో టిక్కు' కొట్టడం అభిమానులను ఉర్రూతలగించింది. ఐదో బంతికి పంత్ కూడా ఓ సిక్సర్ అందుకోగా.. చివరి బంతికి (నోబాల్‌తో కలిపి) ఐదు పరుగులు వచ్చాయి. దీంతో సమీకరణం 24 బంతుల్లో 31కి చేరింది. ఈ దశలో మరోసారి నిర్లక్ష్యపు షాట్‌తో పంత్ వికెట్ సమర్పించుకున్నాడు. పోలార్డ్ పట్టిన సూపర్ రిటర్న్ క్యాచ్‌కు అయ్యర్ (4) పెవిలియన్ చేరితే విలయమ్స్ ఓవర్‌లో 2 సిక్సర్లతో కోహ్లీ లాంచనాన్ని పూర్తిచేశాడు. ఈ క్రమంలో కోహ్లీ టీ20ల్లో అత్యధిక స్కోరు మెరుగు పర్చుకున్నాడు.

### స్కోరు బోర్డు

**వెస్టిండీస్:** సిమన్స్ (సి) రోహిత్ (బి) దీపక్ 2, లూయిస్ (ఎల్బీ) సుందర్ 40, కింగ్ (స్టంప్డ్) పంత్ (బి) జడేజా 31, హెట్‌మైర్ (సి) రోహిత్ (బి) చాహల్ 56, పొలార్డ్ (బి) చాహల్ 37, హోల్డర్ (నాటౌట్) 24, రామ్‌దిన్ (నాటౌట్) 11, **ఎక్స్‌ట్రాలు:** 6, **మొత్తం:** 20 ఓవర్లలో 207/5. **వికెట్లపతనం:** 1–13, 2–64, 3–101, 4–172, 5–173, **బౌలింగ్:** సుందర్ 3–0–34–1, దీపక్ 4–0–56–1, భువనేశ్వర్ 4–0–36–0, జడేజా 4–0–30–1, చాహల్ 4–036–2, శివం 1–0–13–0. **భారత్:** రోహిత్ (సి) హెట్‌మైర్ (బి) పైర్ర్ 8, రాహుల్ (సి) పొలార్డ్ (బి) పైర్ర్ 62, కోహ్లీ , పంత్ (సి) హోల్డర్ (బి) కాట్రెల్ 18, అయ్యర్ (సి అండ్ బి) పొలార్డ్ 4, దూబే (నాటౌట్) 0, **ఎక్స్‌ట్రాలు:** 23, **మొత్తం**: 18.4 ఓవర్లలో 209/4. **వికెట్ల పతనం:** 1–30, 2–130, 3–178, 4–193, **బౌలింగ్:** కాట్రెల్ 4–0–24–1, హోల్డర్ 4–0–46–0, పైర్ర్ 4–0–44–2, వాల్ష్ 2–0–19–0, కెస్రిక్ 3.4–0–60–0, పొలార్డ్ 1–0–10–1.















నమస్తే తెలంగాణ
జిందగీ
శనివారం 7 డిసెంబర్ 2019
WWW. NTNEWS.COM
/nt.zindagi

## పిల్లలకు ఆకలి పెరగడానికి చిట్కాలు



కరీంనగర్

**చాలామంది పిల్లలు ఆహారం తినడానికి ఆసక్తి చూపరు. దీంతో బలహీనంగా, బక్కపలుచగా ఉంటారు. తల్లులు ఎన్ని ప్రయత్నాలు చేసినా పిల్లలు ఆహారం మాత్రం తినరు. చిప్స్, చాక్లెట్స్, బిస్కెట్స్ మాత్రం వద్దన్నా తింటుంటారు. సహజంగా పిల్లల ఆకలిని పెంచడం ఎలాగంటే..**

- పిల్లలను చిరుతిండ్లకు దూరంగా ఉంచాలి. వీటికి బదులుగా ఫ్రెష్ ఫ్రూట్ జ్యూస్‌లను డైరెక్ట్‌గా కాకుండా వాటికి నీరు, పాలు, వెన్న కలిపి ఇవ్వడం వల్ల ఇష్టంగా తింటారు. ఫ్రూట్ జ్యూస్‌లను ఇష్టపడని పిల్లలకు ఆపిల్, బనానా, జామ, సపోటా పండ్లను చిన్న ముక్కలుగా కోసి ఇస్తే ఇష్టంగా తింటారు.
- చాలామంది తల్లిదండ్రులు పిల్లలకు పోషకాహారం అందించాలనుకుంటారు. కానీ ఆ పోషక పదార్థాలు మాత్రం తెలియవు. వాల్‌నట్స్, డ్రైఫ్రూట్స్, ఎగ్, వెన్న రాసిన చపాతీలు, బాదాం పప్పు, నువ్వులతో చేసిన ఆహార పదార్థాలు పిల్లలకు తినిపించడం వల్ల ఆకలి పెరుగుతుంది. ఆరోగ్యం బాగుంటుంది.
- పావుకిలో బియ్యం, ఇరవై గ్రాముల శొంఠి, రెండు గ్రాముల మిరియాలు తీసుకొని బాగా గ్రైండ్ చేయాలి. ఒక బాక్స్‌లో దీన్ని నిల్వ ఉంచుకోవాలి. దీన్ని ప్రతిరోజు ఒక స్పూన్ ఒక గ్లాస్ నీటిలో కలిపి ముద్దలుగా అయ్యేలా ఉడికించాలి. దీనికి కాస్త ఆవు నెయ్యి కలిపి ముద్దలుగా చేసుకోవాలి. ఇది రోజూ చెంచాడు చొప్పున తినిపిస్తే ఆకలి పెరుగుతుంది.
- ఆకలి మందగించిన పిల్లలకు అరటిపండును బాగా గుజ్జుగా చేసుకొని తినిపించవచ్చు. లేదా అందులో కాస్త పాలు, కొంచెం చక్కెర కలిపి తినిపించవచ్చు. ఇలా చేస్తే ఆకలి కూడా పెరుగుతుంది. పోషకాలు అందుతాయి.



**మనిషి బాధలోనూ.. సంతోషంలోనూ.. చావులోనూ..**
**బతుకులోనూ తోడుగా నిలిచే ఆరోగ్య వారధి నర్సు.**
**కానీ.. ఆఫ్టరాల్ నర్సులే కదా.. అనే చిన్నచూపు సమాజంలో ఉంది.**
**ప్రపంచ ఆరోగ్య సంస్థ నర్సుల సేవల్ని గుర్తిస్తూ 2020వ సంవత్సరాన్ని 'నర్స్ అండ్ మిడ్‌వైవ్స్ ఇయర్'గా ప్రకటించింది.**
**డబ్ల్యూహెచ్‌వో సూచనల ప్రకారం.. విశిష్ఠ సేవలందించిన నర్సులకు నేడు రవీంద్రభారతిలో నర్సెస్ సమ్మేళనం జరుగుతుంది.**
**ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (నోవా) ఈ కార్యక్రమానికి నేతృత్వం వహిస్తున్నది.**

## ఆఫ్టరాల్ నర్సులం కాదు..

# ఆరోగ్య వారధులం

**వ్యాధి సోకితే మనిషి జీవితం రోగగ్రస్థం మాత్రమే కాదు.. శాపగ్రస్థం కూడా. రోగి అంటేనే సమాజంలో అదో రకమైన చీదరింపు.. అంటరానితనం. మనమెవరమూ తాకని రోగులను తాకేది.. తనవాళ్లుగా చూసేది నర్సులు మాత్రమే. చూడటమే కాదు రోగి పరిస్థితి విషమించినా కూడా అండగా నిలబడేది.. సేవలు చేసేది.. కంటికి రెప్పలా కాపాడేది నర్సులే. చికిత్స చేసేది డాక్టరే అయినా.. చివరిదాకా రోగులను దగ్గరుండి చూసుకునే ఆరోగ్య నేస్తాలు వాళ్లు. మనోనిబ్బరంతో పనిచేస్తూ.. మందు ల్లేకుండా సగం రోగం నయమయ్యేట్లు చేస్తుంటారు.**




### నర్సుల గొంతుక.. నోవా

**నర్సింగ్** వృత్తిలో ఉన్నవారి జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేద్దామనే ఉద్దేశంతో 2017లో **నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్** (నోవా) ఏర్పాటైంది. నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం ఇప్పలపల్లికి చెందిన లక్ష్మణ్ రుదావత్ ఆలోచనే నోవా. నర్సింగ్ వృత్తిలో విశేష అనుభవం ఉన్న తన స్నేహితులు శ్రీను రాథోడ్‌తో కలిసి నోవాను స్థాపించారు. ప్రస్తుతం నోవా ప్రెసిడెంట్‌గా శ్రీను రాథోడ్ ఉండగా.. లక్ష్మణ్ జనరల్ సెక్రటరీగా.. .. రామ్ తిలక్.. వీరాచారి అడ్వయిజర్లుగా సేవలందిస్తున్నారు. వీరంతా మారుమూల ప్రాంతానికి చెందినవారు కావడం అక్కడ వైద్య సదుపాయం.. ఆరోగ్య రక్షణ గురించి తెలిసిన వారిగా ఇటు ప్రజలకు.. అటు నర్సులకు వారధిగా నిలుస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

రాష్ట్రస్థాయిలో నర్సులను ప్రోత్సహించడానికి ఎవరూ ముందుకురాని నేపథ్యంలో నోవా చొరవ తీసుకొని 2017లో రవీంద్రభారతి సాక్షిగా మొదటిసారి ప్రపంచ నర్సెస్ డే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్తమ సేవలు అందించిన నర్సులకు 'నోవా' అవార్డులు అందజేసి కొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. 2018లో నర్సింగ్ డే సందర్భంగా అన్ని జిల్లాల నుంచి వివిధ హాస్పిటల్స్‌లో పనిచేస్తున్న 35 మందిని సన్మానించి మరో రికార్డు సృష్టించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో తమ సేవలను కొనసాగిస్తూ ట్రైబల్ ఏరియాల్లో పనిచేస్తున్న నర్సుల సేవలను వెలుగులోకి తీసుకొస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2020 సంవత్సరాన్ని నర్సింగ్ అండ్ మిడ్‌వైవ్స్ ఇయర్‌గా ప్రకటించిన నేపథ్యంలో **డిసెంబర్ 7వ తేదీన** రవీంద్రభారతి వేదికగా నర్సుల సమ్మేళనం నిర్వహిస్తున్నారు.

**తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ, వెల్‌టెక్ ఫౌండేషన్** ఈ కార్యక్రమానికి సహకారం అందిస్తున్నాయి. నర్సుల సేవలను ఈ వేదికగా స్మరించుకోనున్నట్లు నోవా జనరల్ సెక్రటరీ లక్ష్మణ్ రుదావత్ చెప్పారు.

... దాయి శ్రీశైలం

### ఆదివాసీలకు అండగా..

1 నిర్మల్‌జిల్లా కడెం మారుమూల పల్లె. ఆదివాసీ ప్రజలు అధిక సంఖ్యలో ఉంటారు. వారికి ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన ఉండదు. అవగాహన కల్పించే ప్రయత్నం చేసినా పరిస్థితులు అనుకూలించవు. ఆరోగ్య సమస్యలు అన్నీ ఇన్నీ కావు. అలాంటి పరిస్థితుల్లో కడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏఎన్‌ఎమ్‌గా పనిచేస్తున్నారు కమల. గర్భిణులు ప్రసవ వేదన పడుతున్నప్పుడు వారికి ధైర్యం చెప్తూ హాస్పిటల్‌కు స్వయంగా తీసుకెళుతూ, ఇండ్లలో కాన్పులు వద్దంటూ మహిళల్లో చైతన్యం కల్పిస్తున్నారు.

2 నల్లమల అటవీ ప్రాంతంలోని మన్ననూరు. రహదారి వెంట కనిపించే ఊర్లు తప్పితే అంతా అడవే కనిపిస్తుంది. ఒక ఊరికి మరో ఊరికి సంబంధం కూడా ఉండదు. పని మీద ఉన్న శ్రద్ధ ఆరోగ్యం మీద చూపించరు అక్కడి ప్రజలు. అలాంటి ప్రజల ఆరోగ్య బాధ్యతను తీసుకొని వటవర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా విశిష్ఠసేవలు అందిస్తున్నారు శైలజ. ప్రజా ఆరోగ్యం కోసమే తన పూర్తి సమయం కేటాయించి ప్రజలతో మమేకమై వారికి అన్ని విధాల తోడుగా ఉంటూ వటవర్లపల్లి పీహెచ్‌సీని పూర్తి ఆరోగ్యకేంద్రంగా తీర్చిదిద్దారు.

3 భద్రాచలంలోని కూర్నపల్లి మారుమూల ప్రాంతం. ఇక్కడ గొత్తికోయలు ఎక్కువగా ఉంటారు. ఈ ఆరోగ్య ఉపకేంద్రంలో ఉన్న అన్ని గ్రామాలు కీకారణ్యంలో ఉన్నాయి. వర్షాలు కురిస్తే వాగులు పొంగి రాకపోకలు నిలిచిపోతాయి. అక్కడ విధులు నిర్వర్తిస్తూ ఒకరకంగా పెద్ద సాహసమే చేస్తున్నారు రాజేశ్వరి. దట్టమైన అడవుల మధ్యలో ఉన్న బత్తినపల్లి.. రామచంద్రాపురం, భట్టిగూడెం వంటి అటవీ గ్రామాలకు వైద్య సేవలు అందిస్తున్నారు. మలేరియా ప్రభావిత గ్రామాలున్న ఇక్కడ విధులు నిర్వర్తించడం ప్రాణాంతకమైనా వెనుతిరగకుండా పనిచేస్తున్నారు.

### సేవకు గుర్తింపు

1 రాణి.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాలలో జీఎన్‌ఎంగా సేవలందిస్తున్నారు. ఇప్పటివరకు 385 డెలివరీ కేసులను నిర్వహించిన రాణి నర్సింగ్ సేవల గురించి చెప్తూ.. 'సమాజానికి ఎంతో సేవ చేస్తున్నా.. మాకు సరైన గుర్తింపు, గౌరవం లేకుండా పోతున్నది. సొంత కుటుంబ సభ్యులకన్నా.. డాక్టర్ల కన్నా నర్సులే రోగులకు దగ్గరుండి అన్నీ చూసుకుంటారు. ఎన్నో సవాళ్లని ఎదుర్కొని నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అవార్డు పొందడం సంతోషంగా ఉంది' అంటున్నారు.

2 లింగం.. నల్లగొండ జిల్లా అక్కనపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో స్టాఫ్ నర్స్‌గా సేవలందిస్తున్నారు. '2020 సంవత్సరాన్ని నర్సింగ్ ఇయర్‌గా ప్రకటించిన సందర్భంగా మాట్లాడుతూ.. 'మానవతకు మారు పేరుగా నిలుస్తూ.. మనసు నిండా సేవా తత్పరతను నింపుకొనిమేము నర్సులుగా సేవలందిస్తున్నాం. గ్రామీణ ప్రాంత ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లెక్కడ ఉంటారు. అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే కదా? మేమే ప్రజారోగ్య సంరక్షకులం. ప్రభుత్వ పథకాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలో చెప్తున్న సమయంలో నోవా అవార్డు దక్కడం ఆనందంగా ఉంది' అన్నారు.

3 లావణ్య.. బాన్సువాడ ఏరియా హాస్పిటల్‌లో పనిచేస్తున్నారు. 'చికిత్స అందించే సమయంలోనో.. ఆపరేషన్ చేసే సమయంలోనో డాక్టర్లు వస్తుంటారు. కానీ మిగతా సమయంలో రోగిని కంటికి రెప్పలా చూసుకునేది.. ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేది మేమే అని అందరికీ తెలుసు. కానీ మా గురించి పెద్దగా పట్టించుకున్నవారు లేరు. అలాంటి సందర్భంలో మమ్మల్ని ఏదో విధంగా గౌరవించి, మా సేవల్ని గుర్తించి నోవా అవార్డు ఇచ్చినందుకు సంతోషంగా ఉంది. ఒక నర్సుగా గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు సేవ చేయడం గర్వంగా ఉంది' అన్నారు.

### మన నైటింగేల్స్

1 జయమ్మ 2016లో ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు అందుకున్నారు. ఒక్కోసారి తన సొంత ఖర్చులతో పేదవారిని ఆదుకున్నారామె. సాధారణంగా కుటుంబ నియంత్రణ కోసం ఏఎన్‌ఎంలకు ఉన్నతాధికారులు టార్గెట్లు ఇస్తారు. వంద కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయిస్తే అదే గగనం. కానీ జయమ్మ అలా కాదు. గ్రామాల్లో తిరిగి వారికి కుటుంబ నియంత్రణ పట్ల అవగాహన కల్పిస్తున్నది. అవార్డు అందుకునే నాటికి ఆమె 4,375 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించారు.

2 విజయలక్ష్మి 2018లో ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు అందుకొన్నారు. 2020 సంవత్సరాన్ని నర్సింగ్ ఇయర్‌గా ప్రకటించడం పట్ల ఆనందంతో ఉన్నారు. 'నేను కొండాపూర్‌లో పనిచేస్తున్నప్పుడు.. ఓ డెలివరీ కేస్ చూశాను. పాప పుట్టింది. ఎందుకో గానీ ఆ పాప ఏడవలేదు. అందరూ చూసి వెళ్తున్నారు కానీ పరిస్థితిని చక్కదిద్దడం లేదు. చేజేతులా పాప ప్రాణాలు పోతున్నాయనే విషయం జీర్ణించుకోలేకపోయాను. ట్రెయినింగ్‌లో తెలిసిన విషయాల ఆధారంగా పాపకు నోటిద్వారా శ్వాస అందించడం ప్రారంభించి పాప ప్రాణాలు కాపాడాను' అని వివరించారు.

3 అస్కా సలోమీ 2019 జూలైలో ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు అందుకున్నారు. 2020 సంవత్సరాన్ని నర్సింగ్ ఇయర్‌గా ప్రకటించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. 'రిటైర్ అయిన తర్వాత కూడా నా సేవల్ని ఏదో ఒక రకంగా ప్రజారోగ్యానికి అందించాలని అనుకున్నాను. ప్రతిభావంతులైన నర్స్‌లను సమాజానికి అందించాలనే ఉద్దేశంతో 1983లో గాంధీ హాస్పిటల్లో నర్సింగ్ ట్యూటర్‌గా చేరి.. 2004లో వైస్ ప్రిన్సిపాల్ స్థాయికి చేరుకున్నా. గాంధీ నర్సింగ్ స్కూల్లో ప్రిన్సిపాల్‌గా చేసి రిటైర్ అయ్యా' అని తన అనుభవాలు చెప్పారు.



**చిన్నతనంలోనే ఆమె తండ్రి చనిపోయాడు. అప్పటి నుంచి ఎన్నో కష్టాలు పడింది. జీవనోపాధి కోసం చదువు మానేయాల్సి వచ్చింది. ఆమెను స్నేహితులు, బంధువులు నిరుత్సాహపరిచారు. అయినా ఆత్మవిశ్వాసంతో అడుగు ముందుకేసింది. విజయం సాధించి ఆదర్శంగా నిలిచింది.**

## ప్రాచీన వంటకాలకు జీవం

లడఖ్‌లోని మారుమూల గ్రామానికి చెందిన నిల్జా వాంగ్మో చిన్నప్పటి నుంచి ఎన్నో బాధలు పడింది. తండ్రి చనిపోవడంతో ఇల్లు గడవక చదువు మానేయాల్సి వచ్చింది. లడఖ్ ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాల్ని చూసేందుకు వచ్చే టూరిస్ట్‌లకు గైడ్‌గా పని చేయడం ప్రారంభించింది. ఆ సమయంలో నిల్జాకు అక్కడికి వచ్చే పర్యాటకులకు ప్రాచీన లడఖ్ వంటకాలు అందించాలనుకున్నది. అందుకోసం ప్రత్యేకంగా రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయడానికి సిద్ధమయింది. ఇదే విషయాన్ని ఆమె బంధువులకు, స్నేహితులకు తెలిపింది. దీంతో వారు నిల్జాను నిరుత్సాహ పరిచారు. ఆ నిరుత్సాహాన్నే ఉత్సాహంగా భావించి ఆత్మవిశ్వాసంతో రెస్టారెంట్‌ను ప్రారంభించింది. అందులో ప్రాచీన లడఖ్ వంటకాలు అందించడం మొదలు పెట్టింది. 'లడఖ్‌లో ఎన్నో అందమైన ప్రదేశాలున్నాయి. అందరూ వాటిని గురించి మాత్రమే చెబుతుంటారు. కానీ లడఖ్‌లో లభించే సాంప్రదాయ వంటకాల గురించి ఎవరూ చెప్పడం లేదు. అటువంటి వంటకాలను నేటి తరాలకు పరిచయం చేయాలన్న ఉద్దేశంతో రెస్టారెంట్‌ను మొదలు పెట్టానని' నిల్జా చెబుతున్నది. చిన్నప్పటి నుంచి నాకు వంటలు చేయడమంటే ఎంతో ఇష్టం. ఆ ఇష్టాన్నే వృత్తిగా మలుచుకోవాలనుకున్నానని' ఆమె అంటున్నది. పబ, లాంబ్‌చుటగి వంటి లడఖ్ రుచులను సరికొత్తమేళవింపుతో తన రెస్టారెంట్‌కు వచ్చే వారికి అందించింది. నిల్జా వాంగ్మో రెస్టారెంట్ అందిస్తున్న వంటకాలకు వారంతా ఫిదా అయ్యారు. ఆమె రెస్టారెంట్‌కు వచ్చే వారి సంఖ్య పెరిగింది. దీంతో ఆమె మరికొన్ని చోట్ల రెస్టారెంట్లను ప్రారంభించింది. తన రెస్టారెంట్ల ద్వారా మహిళలకు జీవనోపాధి కల్పిస్తూ ప్రాచీన లడఖ్ వంటకాలకు పూర్వవైభవం తెస్తున్నది.

## రాత్రులు తలస్నానం చేస్తున్నారా?

**రోజులు మారాయి. తిండి తినడానికే కాదు. స్నానం చేయడానికి కూడా సమయం లేదు. ఉదయాన్నే ఆఫీసుకు వెళ్లే వాళ్లకి తలస్నానం చేయడానికి కూడా టైం ఉండదు. దీంతో రాత్రులు తలస్నానం చేసి పడుకుంటున్నారు. ఇలా చేయడం వల్ల సమస్యలు తలెత్తుతాయంటున్నారు ఆరోగ్యనిపుణులు.**



- రాత్రివేళల్లో తలస్నానం చేసి పడుకొని నిద్రిస్తున్నప్పుడు తలగడ, బెడ్‌కు వెంట్రుకలు అంటుకుంటాయి. మామూలు జుట్టుకంటే తడిజుట్టు ఎక్కువగా ఊడుతుంది.
- జుట్టు సరిగా ఆరకుండా పడుకున్న సమయంలో.. మీరు నిద్రపోయే విధానం వేర్వేరు ఆకృతిలో ఉంటుంది. అలా ఉంటే మీ జుట్టు మరింత చిక్కుబడే అవకాశం ఉంది.
- చాలామంది తలస్నానం చేసిన తర్వాత చిక్కు తీయరు. జుట్టు ఆరలేదని అలానే నిద్రపోతారు. దీంతో జుట్టు ఉదయానికల్లా ఉండచుట్టుకు పోతుంది.
- తేమతో అలాగే నిద్రపోవడం వల్ల చుండ్రు, జుట్టు రాలడం, ఇన్ఫెక్షన్ వంటి సమస్యలు వస్తాయి. తడి జుట్టు తేమ కారణంగా వేగంగా ఫంగల్ పెరుగుదలకు కారణమవుతుంది.
- రాత్రి సమయంలో తలస్నానం చేయడం వల్ల అలర్జీల వంటి సమస్యలు పెరగడమే కాక, తలనొప్పి, తల భారానికి కూడా కారణమవుతుంది. దీనివల్ల మైగ్రేన్, తలనొప్పి సమస్యలు కూడా తలెత్తుతాయి.

**పరిష్కారం:** రాత్రిపూట తలస్నానం చేశాక జుట్టు పూర్తిగా ఆరిన తర్వాత దువ్వుకొని జడ వేసుకోవాలి. ఆ తర్వాతే నిద్రించాలి. జుట్టు చిక్కుపడకుండా ఉండాలంటే మంచి కండీషనర్, హెయిర్ సీరంను వాడండి.

నమస్తే తెలంగాణ
# సంపద
[ కరీంనగర్ ]
శనివారం 7 డిసెంబర్ 2019

దేశంలోని ఏడు ప్రధాన నగరాలు.. గత ఆరేండ్లలో ఇండ్ల అమ్మకాలు.. రియల్ పరిస్థితులు.. వీటన్నింటినీ క్షుణ్ణంగా గమనిస్తే.. ఒక్క హైదరాబాద్‌లోనే అమ్మకాలు మెరుగ్గా ఉన్నాయి. ఇక్కడి మార్కెట్ పురోగతి చెందుతున్నది. ఇతర ఆరు నగరాలతో పోల్చితే.. సుమారు 36 శాతం వృద్ధితో భాగ్యనగరం ఇండ్ల అమ్మకాల్లో మొదటి స్థానంలో నిలిచిందని జోన్స్ లాంగ్ లసాల్ అభిప్రాయపడింది. మన మార్కెట్ పుంజుకుంటున్నప్పటికీ.. పెద్ద నోట్ల రద్దు కంటే ముందున్న పరిస్థితికి చేరుకోవడానికి మరికొంత సమయం పడుతుందని నిపుణులు డా.శమంతక దాస్, శ్రద్ధా అగర్వాల్‌లు అభిప్రాయపడ్డారు.

# హైదరాబాదే అదుర్స్

కేంద్రం నిర్మాణ రంగాన్ని విశేషంగా ప్రోత్సహిస్తున్నప్పటికీ.. ఇండ్ల అమ్మకాలు నేటికీ పెద్ద నోట్ల రద్దు కంటే ముందున్న స్థాయికి చేరుకోలేదు. కాకపోతే, ఇందుకు భిన్నమైన పరిస్థితులు హైదరాబాద్‌లో నెలకొనడం విశేషం. గత ఆరేండ్లలో భాగ్యనగరంలో అమ్మకాలు గరిష్ఠ స్థాయికి చేరుకోగా.. ఢిల్లీలో మాత్రం అత్యల్పంగా నమోదయ్యాయి. కేంద్ర తీసుకున్న విధానపరమైన నిర్ణయాల పుణ్యమా అంటూ రియల్ రంగం పెద్దగా అభివృద్ధికి నోచుకోలేదు. ముంబై, ఢిల్లీ, బెంగళూరు వంటి అత్యుత్తమ నగరాల్లో రియల్ కార్యకలాపాలు మందకోడిగా ఉన్నప్పటికీ.. హైదరాబాద్ మాత్రం అతివేగంగా అభివృద్ధి చెందుతున్నది. 2019లో ఇక్కడ 36 శాతం అమ్మకాలు జరగ్గా.. పుణెలో 34 శాతం నమోదైంది. ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. నివాస, వాణిజ్య విభాగాలు ఆకర్షిస్తున్న పెట్టుబడుల్లో హైదరాబాదే గణనీయంగా వృద్ధి చెందుతుండగా మరోవైపు ఢిల్లీ, కోల్‌కతాలో 13, 17 శాతాలతో చివరి స్థానాలకు పడిపోయింది. 2014 నుంచి గమనిస్తే.. చెన్నైలో అధిక శాతం అమ్మకాలు జరగ్గా.. పుణె రియల్ రంగంలో స్థిరత్వం నెలకొన్నది. కాకపోతే, పరిస్థితి ఎప్పుడూ ఒకేరకంగా ఉండదనే విషయం మర్చిపోవద్దు. మొత్తానికి, పెద్ద నోట్ల రద్దు ఈ రంగంలో పెను మార్పులను తీసుకురావడానికి దోహదం చేసింది.



- పెద్ద నోట్ల రద్దు మన నిర్మాణ రంగాన్ని కొంత కాలం పాటు తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. కాకపోతే, దాన్ని ప్రభావం ఎక్కువ కాలం నిలువలేకపోయింది. డీమానిటైజేషన్ వల్ల అధికంగా నష్టపోయింది కోల్‌కతా, హైదరాబాద్ నగరాలే కావడం గమనార్హం. అప్పటివరకూ 29 శాతం ఉన్న అమ్మకాలు ఒక్కసారిగా ఆరు శాతానికి పడిపోయాయి. ఆతర్వాత పుణె, హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లో మళ్లీ పుంజుకున్నాయి. కాకపోతే, పెద్ద నోట్ల రద్దు కంటే ముందున్న పరిస్థితికి భాగ్యనగర రియల్ రంగమింకా చేరుకోకపోవడం గమనార్హం. 2019 జనవరి నుంచి డిసెంబరు దాకా అమ్మకాలు మాత్రం గణనీయంగా పుంజుకున్నాయి. ముంబైలో ఇప్పటివరకూ మార్కెట్ కోలుకోకపోగా.. హైదరాబాద్‌లో మళ్లీ రియల్ రంగం పుంజుకుంటున్నది. రెరా, జీఎస్టీ వంటి సంస్కరణల నుంచి బయటిపడిన హైదరాబాద్ నిర్మాణ రంగం అనూహ్యంగా అభివృద్ధి చెందుతున్నది.

# లగ్జరీకి నయా చిరునామా

హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో లగ్జరీ విల్లాల ప్రాజెక్టులు ఆకర్షణగా నిలుస్తున్నాయి. పచ్చదనానికి పెద్దపీట వేస్తూ.. ఆధునిక సదుపాయాల్ని అభివృద్ధి చేయడంతో ప్రత్యేకతను చాటి చెబుతున్నాయి. ఒక్కో ప్రాజెక్టులో విల్లాల కనీస విస్తీర్ణం సుమారు రెండు వేల చదరపు అడుగులకు అటుఇటుగా ఉండటం విశేషం.



| ప్రాజెక్టు పేరు | సంస్థ | ఎక్కడ | విస్తీర్ణం(చ.అ.ల్లో) | ధర (కోట్లలో) |
|---|---|---|---|---|
| 1. ఆకృతి అర్వ్ వైవా | ఆకృతి కన్‌స్ట్రక్షన్స్ | గచ్చిబౌలి | 2836–4458 | 1.88–2.96 |
| 2. రాయల్ విలేజ్ | రుద్ర కన్‌స్ట్రక్షన్స్ | ప్రగతినగర్ | 2433–3270 | 1.92– 2.58 |
| 3. శాన్వియా హోమ్స్ | రాధే కన్‌స్ట్రక్షన్స్ | తెల్లాపూర్ | 3333– 3600 | 2.09– 2.26 |
| 4. శ్రీనిధి హిల్ పార్క్ | శ్రీనిధి ప్రాజెక్ట్స్ | బాచుపల్లి | 1980– 2814 | 1.48– 2.11 |
| 5. ట్రీటాప్స్ | ప్రజయ్ ఇంజినీర్స్ | శామీర్‌పేట్ | 2938–3730 | 1.58–2.01 |
| 6. శాంగ్రిలా విల్లాస్ | ఎల్‌వీఆర్ కన్‌స్ట్రక్షన్స్ | సుచిత్రా సర్కిల్ | 2700 | 1.75 |
| 7. ఈఐపీఎల్ లా పలోమా | ఈఐపీఎల్ గ్రూప్ | మోకిలా | 3890–3910 | 2.45–2.46 |
| 8. కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ | కీర్తి ఎస్టేట్స్ | అప్పా జంక్షన్ | 3400–4037 | 1.80–3.17 |
| 9. జీకేఆర్ఎస్ పలాషియో | జీకేఆర్ఎస్ ప్రాపర్టీస్ | బండ్లగూడ | 3083– 3100 | 2.07 |
| 10. కీర్తి వెస్ట్‌విండ్స్ | కీర్తి ఎస్టేట్స్ | మంచిరేవుల | 3894–6271 | 3.70– 5.95 |
| 11. ఆర్‌కే సీపీఆర్ బెల్లా విస్టా | సీపీఆర్ కన్‌స్ట్రక్షన్స్ | గచ్చిబౌలి | 3895–3925 | 3.15–3.25 |
| 12. విశాల్ సంజీవిని | విశాల్ ప్రాజెక్ట్స్ | తుక్కుగూడ | 3212– 4738 | 1.73– 2.83 |
| 13. త్రిపుర ల్యాండ్‌మార్క్ | త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ | బౌరంపేట్ | 2514 | 1.20 |
| 14. ఎలిగెన్షియా | బాలాజీ కన్‌స్ట్రక్షన్స్ | కొంపల్లి | 2831 | 1.84 |
| 15. ద హడ్డిల్ | రాంకీ ఎస్టేట్స్ | మహేశ్వరం | 2038 | 1.23 (రూ.లలో) |

★ కేవలం అవగాహన కోసమే. తుది రేటుకు సంస్థను సంప్రదించండి.

ఒక్కో లగ్జరీ విల్లాది ఒక్కో ప్రత్యేకత.. ఈ ప్రాజెక్టుల్లో కొన్ని ఆరంభ దశలో ఉంటే.. మరికొన్ని చివరి దశలో ఉన్నాయి. అధిక శాతం మోడ్రన్ విల్లాల నిర్మాణం పశ్చిమ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, బండ్లగూడ, అప్పా జంక్షన్, మంచిరేవుల, తెల్లాపూర్ వంటి ప్రాంతాల్లో జరుగుతుండటం విశేషం. శామీర్‌పేట్, బౌరంపేట్, కొంపల్లి, మహేశ్వరం వంటి ఏరియాల్లో కొన్ని సంస్థలు ఈ లగ్జరీ విల్లాల్ని నిర్మిస్తున్నాయి. దాదాపు అన్ని ప్రాజెక్టుల్లో స్విమ్మింగ్‌పూల్, జిమ్, క్లబ్‌హౌజ్ వంటి ఆధునిక సౌకర్యాల్ని డెవలపర్లు అభివృద్ధి చేస్తున్నారు. కొన్ని విల్లాల ధరలు దాదాపుగా రూ.1.20 కోట్లకు అటుఇటుగా దొరుకుతుండటం విశేషం. అధిక విస్తీర్ణం గల లగ్జరీ విల్లాలు కావాలంటే.. సుమారు రూ. 5.95 కోట్లకు లభిస్తున్నాయి. తెల్లాపూర్‌లో లగ్జరీ విల్లా కోసం ఎంతలేదన్నా రూ.2 కోట్ల దాకా పెట్టాల్సి ఉంటుంది. ఆధునిక గృహాల్లో నివసించాలని కోరుకునేవారికి ఇవి చక్కగా నప్పుతాయి.




## పక్కాగా భూయాజమాన్యం హక్కు



కేంద్ర ప్రభుత్వం ముసాయిదా మోడల్ ల్యాండ్ టైటిల్ యాక్టు–2019 సిద్ధం చేస్తోంది. భూ యాజమాన్యంపై రాష్ట్రాలు హామీ ఇచ్చేలా ఏకీకృత చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది. నిర్ణయాత్మక ల్యాండ్ టైటిల్స్ అన్ని రాష్ట్ర పరిధిలో ఉంటాయి. ఇది అమల్లోకి వచ్చాక ఎలాంటి వివాదాలైనా దానికి రాష్ట్రాలే బాధ్యత వహిస్తాయి. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సింగపూర్, యూకే దేశాలు ఈ విధమైన గ్యారెంటీడ్ టైటిల్ విధానాన్ని అభివృద్ధి చేసి అమలు చేస్తున్నాయి. నిర్ణయాత్మక ల్యాండ్ టైటిల్ అమలు చేసేందుకు ప్రభుత్వం ఆసక్తి చూపుతోంది. దీని ద్వారా రైతులకు సులువుగా రుణాలు మంజూరు చేయడం, భారీ సంఖ్యలో తలెత్తే వివాదాలు నివారించడం, రియల్ ఎస్టేట్ లావాదేవీలు పారదర్శకంగా నిర్వహించడం, మౌలిక వసతుల అభివృద్ధి భూ సేకరణ సులువుగా చేయవచ్చు. ఈ చట్టాన్ని మరింత ఉపయుక్తంగా తీర్చిదిద్దేందుకు అన్ని మంత్రిత్వ శాఖలతో కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి ఇటీవల సమావేశం నిర్వహించారు. భూ యాజమాన్యం రాష్ట్రం పరిధిలోని అంశం కాబట్టి, మోడల్ చట్టాన్ని ఆమోదించడానికి అన్ని రాష్ట్రాలు బోర్డులో భాగస్వాములు కావాలని సూచించారు. చట్టపరమైన ముసాయిదా రూపకల్పనపై నీతి అయోగ్ సమావేశం నిర్వహించింది. త్వరలోనే తుది ముసాయిదాను రూపొందించి, రాష్ట్రాల్లో అమలు చేసేందుకు అందించనున్నారు. భారతదేశంలో భూయాజమాన్య హక్కుని సేల్ డీడ్లు, కొనుగోలుదారులు, అమ్మకపుదారుల మధ్య జరిగిన ఆస్తుల లావాదేవీలు, ఆస్తి పన్ను, సర్వే డాక్యుమెంట్లు వంటి రికార్డుల ఆధారంగా నిర్ణయిస్తారు. భూ రికార్డుల్ని కంప్యూటరైజేషన్ చేయడం నిర్ణయాత్మక ల్యాండ్ టైటిల్‌కు ఎంతో దోహదం చేస్తుంది. డిజిటల్ ఇండియాలో భాగంగా 90 శాతం ల్యాండ్ రికార్డులను డిజిటలైజేషన్ చేసింది. దేశవ్యాప్తంగా మొత్తం 6,55,959 గ్రామాల్లో 5,91,221 గ్రామాల్లోని ల్యాండ్ రికార్డులను కంప్యూటరైజ్ చేసింది.

## నగరంలో.. జర్మనీ ఉత్పత్తులు



ప్రపంచవ్యాప్తంగా పేరెన్నిక గల రెహావు పాలీమర్స్(రెహావు) జర్మన్ క్వాలిటీ రెహావు రౌకంటెక్స్ పరికరాలను హైదరాబాద్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. కిచెన్ క్యాబినెట్లు, కబోర్డులు, టేబుల్ ఎడ్జులు, కౌంటర్‌టాప్‌లు వంటి అన్ని రకాల ఫర్నిచర్‌ను అందిస్తుంది. రెహావు సంస్థ వ్యాపార విస్తరణ ప్రణాళికలో భాగంగా ఇటీవల హైదరాబాద్‌కు చెందిన 140కి పైగా వ్యాపార భాగస్వామ్యులతో సమావేశాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా సంస్థ దక్షిణాసియా ఛైర్మన్ అజయ్ ఖురానా మాట్లాడుతూ... ఉత్పత్తి లభ్యత, అద్భుతమైన వినియోగదారుల అనుభవాలతో సంస్థను బలోపేతం చేసేందుకు వ్యూహాత్మక ప్రణాళికను ప్రారంభించిందన్నారు. తాము ఇప్పటికే అనేక వర్గాల్లో అద్భుతమైన ప్రగతిని సాధించామని, ప్రస్తుతం తమ వస్తువులకు విస్తృతమైన డిమాండ్ ఉందన్నారు. వినియోగదారుల అభిరుచికి తగ్గట్టుగా వస్తువులను అందిస్తున్నామని చెప్పారు. తమ సంస్థ నుంచి కలర్ అండ్ డెకర్స్, మిర్రర్ గ్లాస్, మ్యాజిక్ త్రీడీ, వీ–గ్రోవ్, వుడ్ వెనీర్, రిటైల్ కలెక్షన్, వీ–ట్విన్, సూపర్ హై గ్లాస్ వంటి తొమ్మిది రకాల వస్తువులు అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. ఆరు ఖండాల్లోని యాభై నాలుగు దేశాల్లో తమ సేవలు అందిస్తున్నామని, సుమారు ఇరవై వేల మంది ఉద్యోగులు తమ సంస్థలో పని చేస్తున్నారని తెలిపారు.



మున్నాకాశి, తనికెళ్లభరణి, ఓలేటి, లిజీగోపాల్

## మ్యూజిషియన్‌తో దయ్యం

'తెలుగులో మ్యూజికల్ హారర్ కథాంశాలతో ఇప్పటివరకు ఎవరూ సినిమా చేయలేదు. ఇదే మొదటి చిత్రం. ఓ సంగీతకారుడికి, ఆత్మకు ఉన్న సంబంధమేమిటన్నది ఉత్కంఠను పంచుతుంది' అని అన్నారు మున్నాకాశి. ఆయన కథానాయకుడిగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'హేజా'. 'ఏ మ్యూజికల్ హారర్' ఉపశీర్షిక. కె.వి.ఎస్.ఎన్ మూర్తి నిర్మించారు. తనికెళ్లభరణి, ముమైత్‌ఖాన్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ నెల 12న విడుదలకానుంది. ఇటీవల హైదరాబాద్‌లో ఈ చిత్ర ప్రీరిలీజ్ వేడుక జరిగింది. తనికెళ్లభరణి మాట్లాడుతూ 'విజయాన్ని అందుకోవాలనే లక్ష్యంతో రూపొందించిన సినిమా ఇది. వైవిధ్యమైన ప్రయత్నంగా నిలుస్తుంది' అని అన్నారు. మున్నాకాశి మాట్లాడుతూ 'హేజా అంటే బ్యూటిఫుల్ అని అర్థం. సాంకేతికంగా అత్యున్నతంగా సినిమా ఉంటుంది. ముమైత్‌ఖాన్ దయ్యం పాత్రలో కనిపిస్తుంది. తనికెళ్లభరణి పాత్ర ప్రధానాకర్షణగా నిలుస్తుంది. చక్కటి సందేశం ఈ సినిమాలో ఉంటుంది. తెలుగు ప్రేక్షకులకు నవ్యమైన అనుభూతిని పంచుతుంది' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లిజీగోపాల్, వి.ఎన్.ఓలేటి తదితరులు పాల్గొన్నారు.



రోహిత్, వినాయక్

## వితల్‌వాడి ప్రేమకథ

రోహిత్, సుధారావత్ జంటగా నటిస్తున్న చిత్రం 'వితల్‌వాడి'. జి.నరేష్‌రెడ్డి నిర్మాత. నాగేందర్ దర్శకుడు. ఈ చిత్ర ట్రైలర్‌ను దర్శకుడు వి.వి.వినాయక్ విడుదలచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'ట్రైలర్ బాగుంది. హీరో రోహిత్ మంచి నటనను కనబరిచాడు. చిత్ర యూనిట్‌కు మంచి పేరుతో పాటు డబ్బులు రావాలి' అని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ 'వితల్‌వాడి అనే ప్రాంతంలో జరిగే కథ ఇది. తన ప్రేమను గెలిపించుకోవడానికి ఓ యువకుడు ఎలాంటి పోరాటం సాగించాడన్నది ఆకట్టుకుంటుంది. యాక్షన్, రొమాన్స్ అంశాల సమాహారంగా రూపొందించాం. యువతరాన్ని ఆకట్టుకుంటుంది' అని తెలిపారు. అమిత్, అప్పాజీ, చమ్మక్‌చంద్ర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం:రోషన్ కోటి, ఛాయాగ్రహణం: సతీష్ అడపా.

## పోస్టర్ రహస్యం

విజయ్‌ధరన్, రాశిసింగ్, అక్షితసోనావానే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'పోస్టర్'. టి.శేఖర్‌రెడ్డి, ఏ గంగారెడ్డి, ఐ.జి.రెడ్డి, మహిపాల్‌రెడ్డి నిర్మాతలు. టి.ఎం.ఆర్ దర్శకుడు. ఫస్ట్‌లుక్‌ను దర్శకుడు అనిల్‌రావిపూడి విడుదలచేశారు. దర్శకుడు మాట్లాడుతూ 'రియలిస్టిక్ కథతో తెరకెక్కుతున్న చిత్రమిది. ఓ పోస్టర్ వెనకున్న రహస్యమేమిటన్నది ఉత్కంఠను పంచుతుంది. త్వరలో టీజర్‌ను విడుదలచేస్తాం' అని తెలిపారు. శివాజీరాజా, మధుమణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: శాండీ అద్దంకి.



అక్షిత

నమస్తే తెలంగాణ
# చిత్రం

దిశ హత్యోదంతం యావత్‌దేశాన్ని కదిలించింది. జస్టిస్ ఫర్ దిశ అంటూ ఆసేతుహిమాచలం న్యాయం కోసం నినదించింది. అంతిమంగా ప్రజలు కోరుకున్న న్యాయం దక్కింది. అత్యంత హేయమైన నేరానికి పాల్పడ్డ మానవ మృగాల్ని పోలీసులు ఎన్‌కౌంటర్‌లో మట్టుబెట్టారు. ఈ సంఘటనపై ప్రజల నుంచి హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. సినీ ప్రముఖులు పోలీసుల చర్యపై ప్రశంసలు కురిపించారు. దిశ కుటుంబానికి సత్వర న్యాయం జరిగిందని, ఆమె ఆత్మకు శాంతిచేకూరిందని ట్విట్టర్ వేదికగా సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ పోలీసులకు అభినందనలు తెలిపారు.

# దిశకు న్యాయం జరిగింది



''ఎన్‌కౌంటర్ వార్తను టీవీల్లో చూడగానే సత్వర న్యాయం, సహజ న్యాయం అని భావించాను. కామాంధులకు ఇది కనువిప్పు కలిగించాలి. దిశ ఆత్మకు శాంతి చేకూరినట్లైంది. ఆమె తల్లిదండ్రుల ఆవేదనకు ఊరట లభించినట్లయింది. ఆడపిల్లల్ని ఆట వస్తువుగా భావిస్తూ వారిపై అకృత్యాలకు పాల్పడే మానవ మృగాలకు ఇదొక గుణపాఠం కావాలి'' – **చిరంజీవి**



''దిశకు కోరుకున్న న్యాయం జరిగింది. ఆమె ఆత్మశాంతించింది'' – **ఎన్టీఆర్**



''మానవ హక్కులు మనుషులకు..మృగాలకు కాదు. ప్రజల కోసం చట్టాలు చేయబడ్డాయి. అత్యంత హేయమైన నేరం చేసిన నీచులకు సరైన శిక్ష పడింది. భవిష్యత్తులో ఎవరైనా ఇలాంటి అకృత్యానికి పాల్పడాలంటే పరిణామాలు ఇంత తీవ్రంగా ఉంటాయని భయపడాలి. దిశకు న్యాయం జరిగింది '' – **నిఖిల్**



''తెలంగాణను నేను ప్రేమిస్తా. కొన్నిసార్లు భయమే అన్నింటికి పరిష్కారం చూపిస్తుంది. అది మాత్రమే పరిష్కారంగా ఉంటుంది '' – **సమంత**



''తెలంగాణ పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి చేతులెత్తి మొక్కుతున్నాను. మీరే నిజమైన హీరోలు. నేనెప్పటికీ ఓ విషయాన్ని నమ్ముతా..మనకి కష్టమొచ్చినా, కన్నీళ్లొచ్చినా పోలీసోడే వస్తాడు. నువ్వే దిక్కని రక్షించాలని దేవుడికి మొక్కినా ఆ దేవుడు కూడా పంపించేది పోలీసోడినే'' – **పూరి జగన్నాథ్.**



''రేప్ వంటి దారుణమైన నేరాలు చేసి ఎంత దూరం వెళతారు? ఎన్‌కౌంటర్‌తో దిశకు న్యాయం జరిగింది '' – **రకుల్‌ప్రీత్‌సింగ్**



''ఆ భగవంతుడే పోలీసుల రూపంలో ఈరోజు నిందితులకు సరైన శిక్ష విధించాడు. మరోసారి ఎవరూ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడకుండా...అసలు అలాంటి ఆలోచన రాకుండా పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి, పోలీస్ విభాగానికి నా అభినందనలు తెలియజేస్తున్నా. దిశ ఆత్మకు ఇప్పుడు శాంతి చేకూరింది'' – **బాలకృష్ణ**



''తీవ్రమైన శిక్షలకు నేను వ్యతిరేకంగా ఉండేదాన్ని. కానీ కాలక్రమంగా నా అభిప్రాయం మార్చుకున్నా. రేపిస్టులకు కఠిన శిక్షలు విధించాలి. మహిళలకు న్యాయం చేసే విషయంలో దేశానికి ఉదాహరణగా నిలుస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌గారికి కృతజ్ఞతలు '' – **లక్ష్మి మంచు**



''మా ట్రైలర్స్, టీజర్స్ లైక్ చేయకపోయినా ఫర్వాలేదు..ప్లీజ్ ఈ ఎన్‌కౌంటర్ న్యూస్ మాత్రం ట్రెండింగ్ చేయండి. ఇలా జరిగింది అని చాటింపు వేయండి ప్లీజ్'' – **హరీష్‌శంకర్**



''దిశకు న్యాయం జరిగింది. తెలంగాణ పోలీసులకు నా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా '' – **విశాల్**



''తెలంగాణ పోలీసులకు హ్యాట్సాఫ్. చెడు ఆలోచనలతో ఉండే దుర్మార్గులకు ఇదొక హెచ్చరికలా పని చేయాలి. దిశ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా'' – **నితిన్**



''ఉదయాన్నే ఓ మంచి వార్తతో మేల్కొన్నాను. దిశకు న్యాయం జరిగింది '' – **అక్కినేని నాగార్జున**



''ఊరికి ఒక్కడే రౌడీ ఉండాలి వాడు పోలీసోడు అయ్యుండాలి '' – **నాని**



'' దిశకు న్యాయం జరిగింది. ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు. సజ్జనార్‌కు హ్యాట్సాఫ్'' –**రాజశేఖర్**



''హైదరాబాద్ పోలీస్ తీసుకున్న చర్యకు వారికి హ్యాట్సాఫ్ చెబుతున్నా. దేశంలో ప్రతి ఆడపిల్ల భద్రంగా ఫీలయ్యే రోజు కోసం ఎదురుచూస్తున్నా '' – **ఏ.ఆర్.మురుగదాస్**



'' దిశ కుటుంబం పడుతున్న వేదన ఎవరూ తీర్చలేనిది. అయితే నిందితుల ఎన్‌కౌంటర్‌తో దిశ కుటుంబానికి కాస్త స్వాంతన దొరికింది. న్యాయం గెలిచింది. దిశ ఆత్మకు శాంతి కలిగింది' – **నందమూరి కల్యాణ్‌రామ్**



''ఆ బుల్లెట్లు దాచుకోవాలని ఉంది. ఆ తుపాలకులకు దండం పెట్టాలని ఉంది. ఆ పోలీసుల కాళ్లు మొక్కాలని ఉంది. నలుగురు చచ్చారనే వార్తలో ఇంత కిక్కు ఉందా. ఈ రోజే నీ ఆత్మ దేవుడిని చేరింది చెల్లెమ్మా'' – **మంచు మనోజ్**



''తెలంగాణ పోలీసులకు నా కృతజ్ఞతలు'' – **రిషికపూర్ (బాలీవుడ్ సీనియర్ హీరో)**



''ఇలాంటి కేసుల్లో తీర్పు ఎలా ఉండాలో ఈ సంఘటన ఓ ఉదాహరణలా నిలుస్తుంది. దిశకు న్యాయం జరిగింది '' – **అక్కినేని అఖిల్**




బాబ్రీ మసీదు కూల్చివేతను నిరసిస్తూ పలు సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త బంద్ పిలుపు మేరకు హైదరాబాద్‌లోని పాతబస్తీ ప్రాంతంలో శుక్రవారం దుకాణ సముదాయాలను వ్యాపారులు స్వచ్ఛందంగా మూసివేశారు. ప్రార్థనల నేపథ్యంలో పాతబస్తీలో భారీగా పోలీసు బలగాలు బందోబస్తు చేపట్టాయి.

## మావోయిస్టు కొరియర్ అరెస్టు

రూ. 2,50,000 నగదు స్వాధీనం

**వెంకటాపురం(నూగూరు):** ములుగు జిల్లా వెంకటాపురం (నూగూరు) మండల పరిధిలోని పెట్రోల్ బంక్ సమీపంలో మావోయిస్టు కొరియర్‌ను శుక్రవారం పోలీసులు అరెస్టుచేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఓఎస్డీ సురేశ్‌కుమార్ వివరాలు వెల్లడించారు. వెంకటాపురం సీఐ కాగితోజు శివప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సై తిరుపతితో కలిసి స్థానిక పెట్రోల్ బంక్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా చేతిలో కవర్‌తో ఓ వ్యక్తి పోలీసులను చూసి పరారవుతుండడంతో వెంబడించి అదుపులోకి తీసుకొని విచారించారు. అతడిని హన్మకొండకు చెందిన బొంత ఉప్పలయ్యగా గుర్తించారు. కొంతకాలంగా నిషేధిత మావోయిస్టు పార్టీ కొరియర్‌గా పనిచేస్తున్న అతడి నుంచి రూ.2.5 లక్షల నగదు, మావోయిస్టుల హెచ్చరికల లేఖలు, విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారు. సమావేశంలో సీఐ శివప్రసాద్, ఎస్సై తిరుపతి, సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ గీతమ్మ ఉన్నారు.

## వాతలు వచ్చేలా కొట్టిన ఉపాధ్యాయుడు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండలో ఘటన



**చంద్రుగొండ:** విద్యార్థిపై ఉపాధ్యాయుడు చేయిచేసుకున్న ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండలో శుక్రవారం వెలుగుచూసింది. తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. తిప్పనపల్లికి చెందిన నూనవత్ సాయి చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. విద్యార్థి తండ్రి నూనవత్ కిషన్ తన ఫేస్‌బుక్‌లో కుమారుడు సాయి ఫొటో పెట్టుకున్నాడు. కాగా అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బాలాజీ ఫేస్‌బుక్‌లో సాయి ఫొటోను చూసి.. సామాజిక మాధ్యమంలో ఫొటో ఎందుకు పెట్టుకున్నావంటూ కర్రతో వాతలు వచ్చేలా కొట్టాడు. ఇంటికెళ్లిన విద్యార్థి.. తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో వారు పాఠశాలకు వచ్చి ప్రధానోపాధ్యాయుడు గంగాప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని బాలాజీని ప్రధానోపాధ్యాయుడు హెచ్చరించారు.



# కాళేశ్వరంతో వ్యవసాయ స్థిరీకరణ

- మారుతున్న తెలంగాణ గ్రామీణ ముఖచిత్రం
- రాష్ట్రంలో ఏటా పెరుగుతున్న సాగు విస్తీర్ణం
- రైతుల చేతికే నేరుగా 'రుణమాఫీ'
- త్వరలో యాసంగి రైతుబంధు
- జాతీయ వేరుశనగ పరిశోధన కేంద్రం ఉమ్మడి పాలమూరులో ఏర్పాటుకు కృషి
- పకడ్బందీగా వ్యవసాయోత్పత్తుల కొనుగోళ్లు
- నమస్తే తెలంగాణ ఇంటర్వ్యూలో వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి






**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికావడంతో వ్యవసాయ స్థిరీకరణ జరిగి గ్రామాల ముఖచిత్రం పూర్తిగా మారుతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖల మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ముందుచూపుతో రూపొందించిన కార్యక్రమాలు తెలంగాణ ప్రజల ఆర్థికశక్తిని, గ్రామాల రూపురేఖలను మార్చివేస్తున్నాయని, ప్రపంచదేశాలకు ఆదర్శంగా మారాయని చెప్పారు. సమగ్ర రైతు సర్వే ద్వారా రైతుల పరిస్థితులను అధ్యయనంచేసిన సీఎం.. ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, పంటలకు గిట్టుబాటు ధర, రాయితీపై ఎరువులు, విత్తనాలు, యంత్రాల పంపిణీకి శ్రీకారం చుట్టి అద్భుత ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం, భవిష్యత్తు పరిస్థితిపై ఆయన నమస్తే తెలంగాణకు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. వివిధ అంశాలపై మంత్రి స్పందన.. ఆయన మాటల్లోనే..

**ఏటేటా ఆయకట్టు పెరుగుతున్నది**

రాష్ట్రంలో పంటలు చాలా అద్భుతంగా ఉన్నాయి. ఏటా ఆయకట్టు పెరుగుతున్నది. ఈ ఏడాది సీజన్ కొంచెం ఆలస్యంగా ప్రారంభమైనా.. అధిక వర్షపాతం నమోదైంది. అన్ని రిజర్వాయర్లలో నీళ్లు చేరుకోవడంతోపాటు.. సీఎం కేసీఆర్ మానసపుత్రిక, తెలంగాణ ప్రాణాధారమైన కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను కండ్ల చూడటం తెలంగాణ చరిత్రలో నూతన అధ్యాయం. వరి, పత్తి, మక్కలు, ఇతర పంటలు విస్తారంగా సాగయ్యాయి. పత్తికి ఈసారి బాగా అనుకూలించింది. మార్కెట్‌కు పెద్దఎత్తున ధాన్యం వస్తున్నది. మార్కెటింగ్, పౌరసరఫరాల వ్యూహం, సీఎం ఆలోచన, ఆదేశాలమేరకు విజయవంతంగా కొనుగోళ్లు చేపడుతున్నాం. మక్కలకు మద్దతు ధర కంటే ఎక్కువ పలుకుతున్నది.

**రుణమాఫీ డబ్బులు నేరుగా రైతులకే ..**

బ్యాంకులో పాత రుణ బకాయి కట్టి.. కొత్త పంట రుణాలు తీసుకునేందుకు రైతులంతా రెన్యువల్ చేసుకోవాలి. గత డిసెంబర్‌నాటికి రైతుకున్న అప్పు ప్రకారం రుణమాఫీ కింద రైతుల చేతికే నేరుగా సొమ్ము అందజేయాలని యోచిస్తున్నాం. రుణమాఫీ అమల్లో బ్యాంకుల ప్రమేయం లేకుండా చూడాలని సీఎం కేసీఆర్ ఆలోచిస్తున్నారు. త్వరలోనే దీనిపై స్పష్టత రానుంది.

**కూరగాయల కొరత తీర్చేందుకు**

### పకడ్బందీగా వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు

రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులను ఎలాంటి జాప్యం, సమస్యలు లేకుండా కొనుగోలుచేస్తున్నాం. కొనుగోళ్లకు నిధుల కొరత లేదు. ప్రతిగింజను కొనుగోలుచేయాలని సీఎం కేసీఆర్ పౌరసరఫరాలు, మార్కెటింగ్‌శాఖను ఆదేశించారు. ఏటా పెరుగుతున్న సాగువిస్తీర్ణం, గణనీయమైన దిగుబడికి అనుగుణంగా పంటలను మద్దతుధరకు కొనేందుకు ప్రత్యేక విధా నం రూపొందిస్తున్నాం. ఇందుకు వచ్చే బడ్జెట్‌లో 'మార్కెట్ స్థిరీకరణ నిధి' ఏర్పాటుచేసేందుకు సీఎం ఆలోచిస్తున్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఇప్పటికే పత్తిని మద్దతుధరకు కొనుగోలుచేస్తున్నది. పత్తి పండించే కౌలురైతులు పత్తిని తెచ్చే ముందు వారి గ్రామంలోని వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈవో) నుంచి ధ్రువీకరణపత్రం తెస్తే చా లు. అలా తేలేని రైతులకు సంబంధించి వారి గ్రామ ఏఈవోతో ఫోన్‌లో మాట్లాడి ధ్రువీకరించుకుని పత్తి కొనాలని సీసీఐకి సూచించాం. మక్కల కొనుగోళ్లను మార్క్‌ఫెడ్ చేపడుతున్నది. ఇతర పంటలకు సకాలంలో మద్దతు ధర చెల్లించేందుకు మార్క్‌ఫెడ్‌కు ఇటీవలే రూ.1537 కోట్ల రుణం తీసుకోవడానికి అనుమతిచ్చాం. రైతు పంట అమ్మిన 72 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు జమచేస్తున్నాం.

### కాళేశ్వరం ప్రాజెక్టుతో మారిన గ్రామీణ ముఖచిత్రం

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ గ్రామీణ ముఖచిత్రం మారింది. దేశంలో వ్యవసాయరంగంలో అగ్ర రాష్ట్రంగా, సుస్థిరమైన, బలమైన రాష్ట్రంగా.. సంపన్నులైన రైతులుగా ఎదిగే అస్కారం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ ముఖచిత్రం కనిపిస్తున్నది. భవిష్యత్తులో నాలుగు పంటలు పండితే తెలంగాణ రైతు అప్పుడుచేయడు.. సాయం కోసం ఎదురుచూడడు. తనకాళ్లపై తాను నిలబడి పంటలు సమృద్ధిగా పండిస్తాడు. ఈ ప్రాజెక్టుల అన్ని వర్గాలవారు.. అన్ని వృత్తులవారు చేతినిండా పనితో సంతోషంగా బతుకుతున్నారు. వ్యవసాయ స్థిరీకరణతో గ్రామ ఆర్థిక ముఖచిత్రం మారుతుందని సీఎం కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. గ్రామాల ఆర్థిక ముఖచిత్రం మారడంతో పట్టణాల విస్తీర్ణం పెరిగి.. వ్యాపారాలు విస్తరిస్తున్నాయి. సీఎం కేసీఆర్ కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడంతో ఈ పరిస్థితులన్నీ కలిసి వచ్చి అభివృద్ధి పెరిగింది. నీళ్లొచ్చి పంటలు పండి.. వ్యవసాయం స్థిరీకరణ జరిగేలోపు కొత్త జిల్లాకేంద్రాల ఏర్పాటు పూర్తయింది. ఫలితంగా కొత్త జిల్లా కేంద్రాలు కొత్త ఆర్థిక కేంద్రాలుగా వర్ధిల్లాలనేది సీఎం ఆలోచన సాక్షాత్కరిస్తున్నది.

**క్రాప్‌కాలనీలు**

రాష్ట్ర ప్రజల అవసరాల మేరకు ఎక్కడ ఏ పంట పండించాలో ప్రభుత్వానికి ప్రత్యేక ప్రణాళిక ఉన్నది. దీని ప్రకారం కూరగాయలు, ఇతర ఆహారపంటల సాగువిస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. క్రాప్‌కాలనీ ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పూల కొరత తీర్చడానికి నగరాలు, పట్టణాల చుట్టుపక్కల ఈ పంటలే సాగుచేస్తే ఆదాయం పెరుగుతుందని రైతులకు అవగాహన కల్పిస్తాం. రాష్ట్రంలో ఉల్లిగడ్డల కొరత తీర్చడంపై దృష్టి సారించి, కేంద్రం నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. ప్రస్తుతం రెండు రైతుబజార్లలో కిలో ఉల్లి రూ.40కి అమ్ముతున్నారు. మరికొన్ని ఉల్లిగడ్డలు పంపాలని కేంద్రాన్ని కోరాం. త్వరలోనే ఉల్లి కొరత తీరనున్నది. రాష్ట్రంలో సుగంధద్రవ్యాల సాగుకు అనుకూల నేలలున్నాయి. ఔత్సాహిక రైతులు ముందుకొస్తే ప్రోత్సహిస్తాం. ఉద్యానపంటల విషయంలోనూ రైతులను, ప్రత్యేకించి యువతను పెద్దఎత్తున ప్రోత్సహించాల్సి ఉన్నది. ఎక్కువ రాయితీలిచ్చి వారిని వ్యవసాయరంగంలోకి ఆహ్వానించాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, పాలీహౌస్, పెండాల్స్, గ్రీన్‌హౌస్ వంటి సౌకర్యాలు కల్పించి.. కొత్తతరాన్ని వ్యవసాయంవైపు మళ్లిస్తే అద్భుత ఫలితాలను సాధిస్తారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు వదిలి, వ్యవసాయంవైపు ఇప్పుడిప్పుడే అడుగులేస్తున్న యువరైతులను ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉన్నాం.

**పామాయిల్ సాగును ప్రోత్సహిస్తాం..**

తెలంగాణలో ఖమ్మం జిల్లాకాకుండా సగం జిల్లాలు పామాయిల్ సాగుకు అనుకూలమని శాస్త్రీయసర్వే వెల్లడించింది. దీనిపై కేంద్ర వ్యవసాయమంత్రికి లేఖ ఇచ్చాను. ఖమ్మంజిల్లాలో ప్రస్తుతం ఉన్న పామాయిల్ సాగు విస్తీర్ణమే కాకుండా మరో 50 వేల ఎకరాల్లో సాగుచేస్తే ఆర్థికంగా సాయంచేయడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నది. ప్రస్తుత ధరల్లో ఎకరానికి రూ.70 వేల వరకు ఆదాయం లభించే అవకాశం ఉన్నది. ఈ పంట సాగుకు అనుకూలమైన మండలాలను త్వరలో ప్రకటిస్తాం. పామాయిల్‌సాగుతోపాటు వేరుశనగ, కుసుమ, ఆముదం, నువ్వుల వంటి నూనెగింజల పంటలను చేపట్టాలని రైతులను ప్రోత్సహిస్తాం.

**బిందుసేద్యానికి చేయూత**

రాష్ట్రంలో వ్యవసాయ యాంత్రీకరణను పెద్ద ఎత్తున తీసుకురావాలని మంత్రివర్గ ఉపసంఘంలో సీఎం చర్చించారు. వచ్చే బడ్జెట్‌లో దీనికి ఎక్కువ నిధులివ్వాలని ప్రతిపాదించాం. రాష్ట్రంలో బిందుసేద్యం మంచి ఫలితాలనిస్తున్నది. దీన్ని రైతులకు మరింత అందుబాటులోకి తీసుకురావాలని ఆలోచిస్తున్నాం. బిందు సేద్యం పథకానికి నిధులకోసం నాబార్డు నుంచి రూ.1500 కోట్లు రుణం తీసుకుంటున్నాం. సీఎం కేసీఆర్ అనుమతించగానే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న సుమారు 2వేల మంది రైతులకు మంజూరు చేస్తాం.

### త్వరలో యాసంగి 'రైతుబంధు' సొమ్ము

యాసంగి సీజన్ రైతుబంధు సొమ్మును త్వరలో రైతుల బ్యాంకుఖాతాల్లో జమ చేస్తాం. గతేడాదికన్నా రైతులసంఖ్య పెరిగింది. అందరికీ ఇస్తాం. రైతుబంధు అమలు తర్వాత రైతుల్లో వ్యవసాయంపై భరోసా పెరిగిందన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. కుటుంబ పెద్ద అకాలమరణం చెందితే ఆ రైతు కుటుంబం వీధిన పడకూడదని ఎంతో పెద్దమనస్సుతో ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ రైతుబీమా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇది రైతుల కుటుంబాలకు అండగా ఉంటున్నది.

**పాలమూరులో జాతీయ వేరుశనగ పరిశోధన కేంద్రం ఏర్పాటు లక్ష్యం**

ఉమ్మడి పాలమూరులో జాతీయ వేరుశనగ పరిశోధన కేంద్రం ఏర్పాటు.. నాకున్న బలమైన ఆకాంక్ష. ప్రపంచవ్యాప్తంగా పాలమూరు వేరుశనగకు మంచి డిమాండ్ ఉన్నది. అంతర్జాతీయ ఎగుమతులకు అనుకూలంగా దేశంలోనే అతితక్కువ అఫ్లాటాక్సిన్ ఫంగస్ తెలంగాణ వేరుశనగలో నమోదవుతున్నది. పరిశోధన కేంద్రం ఏర్పాటైతే కేంద్రంనుంచి అధిక నిధు లు తెచ్చుకోవచ్చు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం.. అంతర్జాతీయ పరిశోధనలతో అధిక దిగుబడినిచ్చే వంగడాలు రూపొందించుకోవచ్చు. రైతుల ఆదాయాలను పెంచుకోవచ్చు.

**జర్మనీ దేశానిది అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం**

విత్తనోత్పత్తి , శుద్ధి, నాణ్యతపై తెలంగాణతో కలిసి జర్మనీ ప్రాజెక్టును చేపడుతున్నది. విత్తనోత్పత్తి, శుద్ధి, నాణ్యతలో ప్రపంచంలోనే అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం జర్మనీ సొంతం. తెలంగాణ విత్తనం ప్రపంచదేశాలకు సరఫరా అవుతున్నది. ఆ పరిజ్ఞానాన్ని రాష్ట్రంలో విత్తనోత్పత్తికి వినియోగించాలని నిర్ణయించాం. నెదర్లాండ్స్ రైతులు అక్కడి కఠిన వాతావరణ పరిస్థితులను అధిగమించి ఆహారధాన్యాలు, పూలు, పండ్ల సాగులో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. వారి నుంచి అధునాతన పరిజ్ఞానం తీసుకుని ఇక్కడి రైతులకు అందించేందుకు ప్రణాళిక సిద్ధంచేస్తున్నాం. రాష్ట్రంలో పాలు, పండ్లు, పూలు, కూరగాయల దిగుబడి బాగా పెరగాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

## లోక్‌సభలో ఉన్నావ్ కలకలం

- సీతను కాల్చివేశారంటూ అధీర్ వ్యాఖ్య
- మతం రంగు పులుమొద్దన్న స్మృతిఇరానీ
- చొక్కాచేతులు మడుస్తూ కాంగ్రెస్ ఎంపీ ఆగ్రహప్రదర్శన
- కాంగ్రెస్ సభ్యుల క్షమాపణకు బీజేపీ డిమాండ్


రంజన్ చౌదరి


స్మృతి ఇరానీ

**న్యూఢిల్లీ:** ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో లైంగిక దాడి బాధితురాలిపై కిరోసిన్ పోసి సజీవ దహనం చేయడానికి నిందితులు తెగబడిన ఘటనపై శుక్రవారం లోక్‌సభలో వాడీవేడీ చర్చ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పట్ల ఇద్దరు కాంగ్రెస్ పార్టీ సభ్యులు దూకుడుగా వ్యవహరించారని, క్షమాపణ చెప్పాలని అధికార బీజేపీ సభ్యులు డిమాండ్ చేయడంతో ఎటువంటి చర్చ లేకుండా సభ సోమవారానికి వాయిదా పడింది. జీరో అవర్‌లో ఉన్నావ్ ఘటనపై కాంగ్రెస్ పక్ష నేత అధీర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ యూపీ సర్కార్‌ను, కేంద్ర సర్కార్‌ను తూర్పారబట్టారు. 'మీరు ఒకవైపు రామాలయం నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు సీతను తగులబెట్టారు. ఉత్తర్‌ప్రదేశ్ అధర్మ్ ప్రదేశ్‌గా మారుతున్నది' అంటూ ధ్వజమెత్తారు. ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ మాట్లాడుతూ.. ఉన్నావ్ ఘటనకు మతం, రాజకీయ రంగు పులుమొద్దంటూ అధీర్‌రంజన్‌ను దృష్టిలో పెట్టుకొని వ్యాఖ్యానించారు. 'ఉన్నావ్ ఘటన అమానవీయం, మృగప్రాయమైన నేరం. కుట్రదారులకు మరణదండన విధించాలి. కానీ దాన్ని రాజకీయం చేయొద్దు' అని పేర్కొన్నారు. తృణమూల్ ఎంపీ సౌగతారాయ్‌పైనా మంత్రి విమర్శలు సంధించారు. ఉన్నావ్ ఘటనను ఆయన ఖండించారుగానీ.. ఇటీవల పశ్చిమబెంగాల్‌లోని మాల్డాలో జరిగిన లైంగికదాడి ఘటనను ఎందుకు ప్రస్తావించలేదని నిలదీశారు.

**వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన**

స్మృతిఇరానీ మాట్లాడుతున్న దశలో కాంగ్రెస్ సభ్యులు టీఎన్ ప్రతాపన్, డీన్ కురియకోస్ తమ సీట్ల నుంచి లేచి వెల్ మధ్యలోకి వెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఒక దశలో ప్రతాపన్ తన చొక్కా చేతులు మడుస్తూ కనిపించారు. ఇతర కాంగ్రెస్ సభ్యులు వారిని వెనుకకు తీసుకొచ్చారు. స్మృతిఇరానీ పట్ల కాంగ్రెస్ ఎంపీలు అనుచితంగా వ్యవహరించారంటూ బీజేపీ ఎంపీలు ఎదురుదాడికి దిగారు. కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్ మాట్లాడుతూ.. ఆ ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు. ఈ దశలో కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ స్పందిస్తూ మంత్రి ఇరానీ రాజకీయ వ్యాఖ్యలు చేయడంతోనే గందరగోళం చెలరేగిందన్నారు. దీనిపై స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకుంటూ రాజకీయ వ్యాఖ్యలు చేయడం, వెల్‌లోకి వచ్చి ఇతరులను బెదిరించడం సరికాదన్నారు. మధ్యాహ్న భోజనం తర్వాత సభ తిరిగి సమావేశమైన వెంటనే ప్రతాపన్, కురియకోస్ క్షమాపణ చెప్పాల్సిందేనని బీజేపీ సభ్యులు పట్టుబట్టారు. కానీ ప్రతాపన్, డీన్ కురియాకోస్ సభలోకి రాలేదు. ఈ దశలో బీజేడీ, ఆప్ సభ్యులు బీజేపీకి మద్దతుగా నిలిచారు. ప్యానెల్ స్పీకర్ మీనాక్షి లేఖి సభను సోమవారానికి వాయిదా వేశారు. పార్లమెంట్ బయట స్మృతి ఇరానీ మీడియాతో మాట్లాడుతూ, ఇద్దరు కాంగ్రెస్ సభ్యుల తీరుతో తాను దిగ్భ్రాంతికి గురయ్యానన్నారు. తాను బీజేపీకి చెందిన మహిళా ఎంపీని కావటం నేరమా అని ప్రశ్నించారు.

## అయోధ్య తీర్పుపై నాలుగు రివ్యూ పిటిషన్లు

- ముస్లిం పర్సనల్ లా బోర్డు తరుపున దాఖలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామజన్మభూమి, బాబ్రీ మసీదు స్థల వివాదంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం నవంబర్ 9న ఇచ్చిన తీర్పుపై శుక్రవారం నాలుగు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. వివాదాస్పద 2.77 ఎకరాల భూమిని రామాలయ నిర్మాణం కోసం 'రామ్‌లల్లా'కు అప్పగించాలని, దీని కోసం ట్రస్ట్‌ను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. అలాగే అయోధ్యలో బాబ్రీ మసీదు నిర్మాణం కోసం సున్నీ వక్ఫ్‌బోర్డుకు ఐదు ఎకరాల భూమిని కేంద్రం లేదా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేటాయించాలని, ఈ రెండూ కూడా మూడు నెలల్లో జరుగాలని తీర్పులో పేర్కొంది. ఈ తీర్పుపై సమీక్షకు వెళ్లబోమని కక్షిదారుల్లో ఒకరైన సున్నీ వక్ఫ్ బోర్డు స్పష్టం చేసింది.ఇండియన్ ముస్లిం పర్సనల్ లా బోర్డు రివ్యూ పిటిషన్లు వేయాలని నవంబర్ 17న నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మౌలానా ముఫ్తీ హస్బుల్లా, మొహద్ ఉమర్, మౌలానా మహఫుజూర్ రెహమాన్, మిస్బాహుద్దీన్ బోర్డు తరుపున తమ న్యాయవాది ఎంఆర్ శంషాద్ ద్వారా శుక్రవారం వేర్వేరుగా నాలుగు రివ్యూ పిటిషన్లు దాఖలు చేశారు. అయోధ్యపై తీర్పులో మైనార్టీలకు జరిగిన తీవ్రమైన అన్యాయంపై సర్వోన్నత న్యాయస్థానం సమీక్ష జరుపాలని మౌలానా ముఫ్తీ హస్బుల్లా అందులో కోరారు. 'హిందువులకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం తగదు. ఆ స్థలం ఎప్పుడూ పూర్తిగా వారి ఆధీనంలో లేదు. 1949 డిసెంబర్ 16 వరకు మసీదులోకి ముస్లింలు వెళ్లి ప్రార్థనలు జరిపారు. తర్వాత విగ్రహాల ఏర్పాటు వివాదం అనంతరం ఆంక్షల నేపథ్యంలో దూరంగా ఉన్నారు. మరోవైపు హిందువులు నేరపూరితంగా దూరాక్రమణకు పాల్పడి చట్ట విరుద్ధంగా అక్కడ పూజలు నిర్వహించారు' అని పిటిషన్‌లో పేర్కొన్నారు. మసీదులో అక్రమంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని దేవుడిగా పరిగణించి అనుకూలంగా తీర్పు ఇవ్వడం సరికాదని, సున్నీ వక్ఫ్ బోర్డు కోరకపోయినా కోర్టు తప్పుగా 5 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని పేర్కొన్నారు. జమాయిత్ ఉలేమా ఏ హింద్ యూపీ అధ్యక్షుడైన సిద్దిఖీ వారసుడు మౌలానా సయ్యద్ అషద్ రషీడీ డిసెంబర్ 2న తొలి రివ్యూ పిటిషన్ వేశారు. దీంతో రివ్యూ పిటిషన్లసంఖ్య ఐదుకు చేరింది.

## మేడారానికి నాలుగు వేల బస్సులు

- జనవరి 1 నుంచి బస్సులు ప్రారంభం
- ఆర్టీసీ ఈడీ వినోద్‌కుమార్


ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో అమ్మవార్లను దర్శించుకుంటున్న అధికారులు

**ములుగు జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** మేడారం సమ్మక్క- సారలమ్మ జాతరకు రాష్ట్రంలోని 51 డిపోలకు చెందిన 4 వేల బస్సులను నడిపిస్తామని టీఎస్ ఆర్టీసీ ఈడీ వినోద్‌కుమార్ ఆర్‌ఎం శ్రీధర్ వెల్లడించారు. 2020 ఫిబవరి 5 వ తేదీనుంచి జాతర జరుగనుండగా జనవరి 1 నుంచి నిరంతరాయంగా బస్సులు నడిపించనున్నట్టు తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో ఆర్టీసీ బస్సుల క్యూలైన్ల పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు సమ్మక్క- సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని మాట్లాడుతూ.. 2018 జాతర సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 3500 బస్సులను నడిపించినట్టు వెల్లడించారు. గత జాతరలో 17 లక్షల మంది భక్తులను వివిధ ప్రాంతాలకు చేరవేశామని.. ఇప్పుడు 22 లక్షల మందిని చేరవేయడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు తెలిపారు. జాతరకు 12,500 మంది సిబ్బందిని విధులకు వినియోగించనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నుంచి ఏసీ బస్సులను సైతం నడిపిస్తామని, వాటి కోసం ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. జాతర నిర్వహణకు ప్రభుత్వం కేటాయించిన రూ. 2కోట్ల 48 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను ఈడీ, ఆర్‌ఎం ప్రారంభించారు.

## 12న జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు శిక్షణ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలోని 404 ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలపై శిక్షణ ఇవ్వాలని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి నిర్ణయించారు. ఈ నెల 12న విశ్వేశ్వరయ్య భవనంలో శిక్షణ ఇస్తామని బోర్డు అధికారులు తెలిపారు. విద్యార్థులకు పరీక్షలపై ఉండే భయాన్ని తొలగించడం, ఆత్మహత్యల నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై నిపుణుల ద్వారా శిక్షణ ఇప్పించనున్నారు. కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్యదర్శి బీ జనార్దన్‌రెడ్డి, పలువురు మానసిక వైద్యులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు శిక్షణ ఇవ్వనున్నట్టు బోర్డు అధికారులు తెలిపారు.

# ప్రగతిపథంలో మోడల్ స్కూళ్లు

- విజయాల నమోదుతో ప్రవేశాలకు పోటీ
- ఆంగ్ల మాధ్యమం.. నాణ్యమైన విద్య
- ముందుకువస్తున్న గ్రామీణ విద్యార్థులు
- ఇంటర్‌తో కలిపి 1,32,116 అడ్మిషన్లు
- అభివృద్ధిపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి




**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూళ్లు ప్రగతిపథంలో కొనసాగుతున్నాయి. విద్యపరంగా వెనకబడిన మండలాల్లో ఏర్పాటుచేసిన ఈ స్కూళ్లు మంచి విజయాలను నమోదు చేస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలతో పోల్చితే ఇవి మెరుగైన ఫలితాలను నమోదుచేస్తున్నాయి. పూర్తిగా ప్రభుత్వ నిధులతో ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్య అందుబాటులోకి తేవడంతో ప్రవేశాలకు పోటీ నెలకొన్నది. గ్రామీణ విద్యార్థులు పెద్దసంఖ్యలో ముందుకు వస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో విద్యాప్రగతికి 100 మోడల్ స్కూళ్లలో బాలికలకు ప్రత్యేక హాస్టళ్లను కూడా ఏర్పాటుచేశారు. విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో 2018-19 విద్యాసంవత్సరంలో పదో తరగతిలో 210 మంది విద్యార్థులు 10/10 గ్రేడ్ పాయింట్ ఏవరేజ్‌తో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసిన మొత్తం 194 మోడల్ స్కూళ్లలో 2019-20 విద్యా సంవత్సరంలో మొత్తం 1,32,116 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. ఇందులో 6-10 వరకు 95,122 మంది, ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు కలిపి 36,994 ప్రవేశాలు నమోదయ్యాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో మోడల్ స్కూల్ సొసైటీ మంచి ఫలితాలు సాధించింది. ఇందు లో 66.36 శాతం ఉత్తీర్ణత నమోదయింది.

**ప్రయోగాలకు వేదిక**

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సంబంధించిన ప్రయోగాలకు మోడల్ స్కూళ్లు వేదిక అవుతున్నాయి.ఈ స్కూళ్లలో ఎంసెట్‌తోపాటు జాతీయస్థాయిలో నిర్వహించే జేఈఈ మెయిన్, నీట్ వంటి ప్రవేశపరీక్షల్లో ర్యాంకులు సాధించడానికి ప్రోత్సహిస్తున్నారు. ఇందుకోసం ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపికచేసి, వారికి తరగతులతోపాటు ప్రవేశపరీక్షలకు ఆయా అంశాల నిపుణులను ఏర్పాటుచేసి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ మంచిఫలితాలను ఇస్తున్నది. గత విద్యాసంవత్సరం ఎనిమిది మంది విద్యార్థులు జేఈఈలో సీటు సాధించగా, మరో ఐదుగురు ఎంబీబీఎస్ కళాశాలల్లో సీట్లు పొందారు. అదే క్రమంలో వీటిలోనే ఆన్‌లైన్ ద్వారా అటెండెన్స్ సేకరణ విధానాన్ని ప్రవేశ పెట్టారు. ప్రయోగంలో భాగంగా రోజు ఏయే స్కూళ్లలో హాజరు శాతం ఏ విధంగా నమోదైందో మోడల్ స్కూల్ సొసైటీ ప్రధాన కార్యాలయం నుంచి డ్యాష్ బోర్డు ద్వారా తెలుసుకుంటున్నారు. ఇందులో టీచర్లతో పాటు విద్యార్థుల అటెండెన్స్ కూడా రోజు వారీగా తెలుస్తుంది.

**ఇష్టాలపై సైకో మెట్రిక్ పరీక్ష**

పదో తరగతి చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో ఎలాంటి ఉద్యోగాలు, వృత్తిని ఇష్టపడుతున్నారని తెలుసుకునేందుకు మొత్తం 194 మోడల్ స్కూళ్లలో 18 వేల మంది విద్యార్థులకు సైకోమెట్రిక్ పరీక్షలు నిర్వహించారు. ఈ సర్వేతో వివిధ రంగాల్లో స్థిరపడటానికి విద్యార్థులకు ఉన్న సామర్థ్యాలు తెలుసుకోవడంపై విద్యాశాఖ దృష్టి సారించింది. ఆడపిల్లల్లో 20 శాతం వ్యవసాయ అనుబంధ రంగాలను ఇష్టపడ్డారు. 17 శాతం వైద్య రంగం వైపు, 12 శాతం పోలీసువ్యవస్థను ఇష్టపడ్డారు. బాలురు మాత్రం 27 శాతం మంది పోలీసు ఉద్యోగాలు ఇష్టపడుతుంటే.. ఇంజినీరింగ్ వైపు కేవలం 11 శాతం మాత్రమే ఆసక్తి చూపారు.

### ఒత్తిడిని తగ్గించేందుకు కౌన్సెలింగ్

ఇష్టపడిన రంగాల్లో స్థిరపడటానికి విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవడంతోపాటు, స్కూళ్లలో కౌన్సెలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. పిల్లల భవిష్యత్తు ఏమిటీ.. వారికున్న సామర్థ్యాలు ఏమిటి.. తదితర అంశాలపై తల్లిదండ్రులకు కూడా కౌన్సెలింగ్ ఇచ్చే కార్యక్రమం ప్రారంభించారు. దీంతో విద్యార్థులకు పరీక్షలపై ఉండే భయాన్ని, ఒత్తిడిని తగ్గించడానికి అవకాశం ఏర్పడింది.

– సత్యనారాయణరెడ్డి,
డైరెక్టర్, మోడల్ స్కూల్ సొసైటీ

## సబ్సిడీ ఉల్లి కోసం విశాఖలో లొల్లి

- క్యూలైన్లలో తోపులాట.. స్పృహతప్పిన పలువురు
- సపర్యలుచేసి ఇంటికి పంపించిన పోలీసులు

**విశాఖపట్నం:** సబ్సిడీపై ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉల్లిగడ్డ కోసం ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో తోపులాట చోటుచేసుకున్నది. విశాఖలోని ఎంవీపీ రైతు బజార్‌లో శుక్రవారం తెల్లవారుజాము నుంచే ఉల్లిగడ్డ కోసం వినియోగదారులు బారులు తీరారు. అధికారులు తగినంత ఉల్లిగడ్డ సరఫరాచేయకపోవడంతో వినియోగదారులు వాగ్వాదానికి దిగారు. దీంతో పోలీసులు రంగప్రవేశంచేసి క్యూలైన్లను నియంత్రించేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో తోపులాట చోటుచేసుకోగా.. పలువురు స్పృహతప్పి పడిపోయారు. పోలీసులు వారికి సపర్యలుచేసి ఇంటికి పంపించారు. ముఖ్యంగా మహిళలను నియంత్రించడంలో మహిళా పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. అధికారులు కేవలం 2,100 కిలోల ఉల్లిగడ్డ మాత్రమే సరఫరాచేశారు. దీంతో చాలా మంది ఉల్లిగడ్డ దొరక్క నిరాశతో వెనుదిరిగారు.

నమస్తే తెలంగాణ
చిత్రం
[ కరీంనగర్ ]
శనివారం 7 డిసెంబర్ 2019


బోయపాటి శ్రీను, బాలకృష్ణ, మిర్యాల రవీందర్‌రెడ్డి

# బాలకృష్ణ-బోయపాటి సినిమా షురూ

బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిస్తున్న తాజా చిత్రం శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ద్వారక క్రియేషన్స్ పతాకంపై మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు బి.గోపాల్ క్లాప్‌నివ్వగా, అంబికాకృష్ణ కెమెరా స్విఛాన్ చేశారు. 'నువ్వొక మాటంటే అది శబ్దం..అదే మాట నేనంటే అది శాసనం చెక్ ఇన్ ద పబ్లిక్' అంటూ బాలకృష్ణ చెప్పిన శక్తివంతమైన డైలాగ్‌తో తొలిషాట్‌ను చిత్రీకరించారు. బాలకృష్ణ చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో 'సింహ' 'లెజెండ్' చిత్రాలు అద్భుతమైన విజయాలు సాధించాయి. జనం ఏదయితే కోరుకుంటున్నారో అది ఇవ్వాల్సిన బాధ్యత మా ఇద్దరిపై ఉంది. ఈ సినిమా కథలో నవ్యత, ఆధ్యాత్మిక అంశాలున్నాయి. అద్భుతమైన కథ కుదిరింది. పరిశ్రమకు మిర్యాల రవీందర్‌రెడ్డి వంటి నిర్మాతల అవసరం ఉంది' అన్నారు. 'ద్వారక క్రియేషన్స్‌లో నా రెండో సినిమా ఇది. బాలయ్యబాబుతో హ్యాట్రిక్ ఫిల్మ్. 'సింహ' నా కెరీర్‌కు మలుపునిచ్చింది. మా ఇద్దరి కలయిలో వచ్చిన గత రెండు సినిమాలకు మించి ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాలని భావిస్తున్నా' అని దర్శకుడు బోయపాటి శ్రీను తెలిపారు. మిర్యాల రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ 'బాలకృష్ణగారితో సినిమా చేయడాన్ని గౌరవంగా భావిస్తా. ఆయన అభిమానులు అందరూ ఇష్టపడేలా ఈ సినిమాను నిర్మిస్తానని ప్రామిస్ చేస్తున్నా' అన్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: రాంప్రసాద్, ఆర్ట్: ఎ.ఎస్.ప్రకాష్, ఎడిటింగ్: కోటగిరి వెంకటేశ్వరరావు, తమ్మిరాజు, సంభాషణలు: ఎం.రత్నం, సంగీతం: తమన్, దర్శకత్వం: బోయపాటి శ్రీను.


'నమస్తే తెలంగాణ' దినపత్రిక సంపాదకులు కట్టా శేఖర్‌రెడ్డి కుమార్తె స్నేహచంద్ర వివాహం విద్యారవితేజతో శుక్రవారం హైదరాబాద్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు పలువురు రాజకీయ, సినీరంగ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ప్రముఖ యువ కథానాయకుడు విజయ్ దేవరకొండ విచ్చేసి నూతన దంపతులకు శుభాకాంక్షలందజేశారు. చిత్రంలో రాష్ట్ర మంత్రి జి.జగదీష్‌రెడ్డి కూడా ఉన్నారు.

# శ్రీవిష్ణు కొత్త చిత్రం


వివేక్, విశ్వప్రసాద్, శ్రీవిష్ణు, కీర్తిచౌదరి, హాసిత్

శ్రీవిష్ణు కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ద్వారా హాసిత్ గోలి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. దర్శకుడు మాట్లాడుతూ 'వినోదాత్మక కథ ఇది. ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుంది' అని తెలిపారు. నిర్మాతలు మాట్లాడుతూ 'రెగ్యులర్ షూటింగ్ జనవరిలో ప్రారంభిస్తాం. ఓ వినూత్నమైన కథతో చిత్రాన్ని తెరకెక్కించబోతున్నాం. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడిస్తాం' అన్నారు. ఈ చిత్రానికి సహనిర్మాతలు: వివేక్ కూచిభొట్ల, కీర్తి చౌదరి.

# రామానాయుడి కల ఇది!

**'దగ్గుబాటి, అక్కినేని కుటుంబాలకు మంచి సినిమా ఇస్తున్నామనే నమ్మకముంది. బాక్సాఫీస్ రిజల్ట్, రికార్డులను పక్కనపెడితే గొప్ప అనుభూతిని పంచే సినిమా ఇది' అని అన్నారు దర్శకుడు బాబీ. పవర్, జైలవకుశలతో కమర్షియల్ చిత్రాల దర్శకుడిగా పేరుతెచ్చుకున్నారాయన. బాబీ దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం 'వెంకీమామ'. వెంకటేష్, నాగచైతన్య కథానాయకులు. ఈ నెల 13న విడుదల కానుంది. శుక్రవారం హైదరాబాద్‌లో బాబీ పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి..**

'జైలవకుశ' తర్వాత కొత్త కథల్ని తయారుచేసుకునే ప్రయత్నాల్లో ఉండగా కోన వెంకట్ నా దగ్గరకు వచ్చి వెంకటేష్, నాగచైతన్య కలయికలో సురేష్‌ప్రొడక్షన్స్ సినిమా చేసే ప్రయత్నాల్లో ఉన్నారని, వాళ్ల ఐడియా విని నచ్చితే సినిమా చేయమని సలహా ఇచ్చారు. మామాఅల్లుళ్ల కథను వినోదాత్మకంగా చూపించాలనే ఆలోచన తప్ప వారి పాయింట్‌లో మిగతా అంశాలేవి నచ్చలేదు. అదే మాటను సురేష్‌బాబుతో చెప్పాను. నా శైలిలో కథను డెవలప్ చేయమని ఆయన నాకు పూర్తిస్వేచ్ఛనిచ్చారు. పల్లెటూరి మామ, మిలట్రీ మేనల్లుడు అనే పాయింట్ నుంచి స్ఫూర్తి పొంది కథను రాసుకున్నాను. నేను చెప్పిన పాయింట్ విని చాలా రోజులుగా ఇలాంటి కథ కోసమే ఎదురుచూస్తున్నానని సురేష్‌బాబు అన్నారు. బిగ్‌బ్యానర్‌లో పెద్ద హీరో సినిమా చేసే అవకాశాన్ని వదులుకొని చిత్రం తెరకెక్కించాను.

**మిలట్రీనాయుడు..**

రెండున్నర గంటల పాటు ప్రేక్షకుల్ని మనస్ఫూర్తిగా నవ్వించే సినిమా ఇది. ప్రేమ కథ, మాస్, భావోద్వేగాల కలబోతగా ఉంటుంది.


కేఎస్ రవీంద్ర

మిలట్రీనాయుడుగా పిలవబడే వెంకటరత్నం అనే పల్లెటూరి వ్యక్తిగా వెంకటేష్ పాత్ర వినూత్నంగా ఉంటుంది. రైతు, సైనికుడు ఇద్దరూ మాత్రమే గొప్పవాళ్లు అన్నది అతడి సిద్ధాంతం. మేనమామ దగ్గర పెరిగిన అల్లుడిగా నాగచైతన్య కనిపిస్తారు. చైతూ ఆర్మీలో పనిచేయడానికి కారణమేమిటి? మిలట్రీనాయుడు ఎందుకు ఆర్మీకి వెళ్లలేకపోయాడన్నది ఆసక్తిని పంచుతుంది. మామ వెంకటేష్ పాత్ర బాగుండాలని నాగచైతన్య, చైతూకు మంచి సినిమా కావాలని వెంకటేష్ ఎప్పుడూ ఆలోచించేవారు. ఇద్దరూ ఒకేలా ఆలోచించడంతో దర్శకుడిగా నా పని సులభమైంది. రెండు పాత్రలు సమానంగా ఉంటాయి. థియేటర్‌లో సినిమా చూస్తున్న ప్రతి ఒక్కరికి తమ మామయ్య, అల్లుళ్లు గుర్తుకురావాలనే ఛాలెంజ్‌తో ఈ సినిమా చేశాం. వెంకటేష్, నాగచైతన్యలతో సినిమా చేయాలన్నది తన తండ్రి రామానాయుడి కల అని సురేష్‌బాబు ఓ సందర్భంలో నాతో చెప్పారు. ఆ కల నా ద్వారా నెరవేరునుందనే బాధ్యతతో ఈ సినిమాను తెరకెక్కించాను.

**దసరా అనుకున్నాం..**

పోరాటఘట్టాలు, వినోదం కంటే జెన్యూన్ ఎమోషన్‌ను ఈ సినిమాలో చూపించే ప్రయత్నం చేశాం. దర్శకుడిగా నన్ను మరో స్థాయికి తీసుకెళ్లే సినిమా ఇదని సినిమా చూసి వెంకటేష్ ప్రశంసించారు. నాగచైతన్య సంతోషంగా కౌగిలించుకున్నారు. వెంకటేష్ జోడీగా గ్లామర్‌తో పాటు మెచ్యూర్డ్‌గా కనిపించే టీచర్ పాత్ర కోసం చాలా మంది హీరోయిన్లను అనుకున్నాం. పాయల్‌రాజ్‌పుత్ పేరును తమన్ సూచించాడు. రాశీఖన్నాను చివరి నిమిషంలో ఎంపికచేశాం. నిర్మాతగా సురేష్‌బాబు పూర్తి సంతృప్తిగా ఫీలయ్యారు. ఆయన కెరీర్‌లో ఒక్క ఫ్రేమ్ మార్చని, రీషూట్స్ చేయని మొదటి సినిమా ఇదే. ఆయనకున్న చదువు, అనుభవం నుంచి నేను చాలా నేర్చుకున్నాను. దసరాకు రావాల్సిన సినిమా ఇది. అనుకోకుండా చివరి పాట చిత్రీకరణలో వెంకటేష్ కాలికి గాయం కావడంతో ఆలస్యమైంది. రచయితగా మొదలైన నా ప్రయాణం దర్శకుడిగా సంతృప్తిగా సాగుతున్నది. తదుపరి సినిమాకు సంబంధించి రెండు కథలు సిద్ధంచేసుకున్నాను. వ్యక్తిగతంగా నేను కమర్షియల్ సినిమాలు చేయడానికే ప్రాధాన్యతనిస్తాను.













